ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 258, పేజీలు : 12 వెల : 6.50

నిఠారీ వరుస హత్యల కేసు: ఆ ఇద్దరూ నిర్దోషులే 5లో

హమాస్ అగ్రనేత సిన్‌వార్ పైనే ఇజ్రాయెల్ గురి

## ఆ 'గుండె చప్పుడు ఆపలేం'



### 26 వారాల గర్భిణి అబార్షన్‌కు నిరాకరించిన సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** తన 26వారాల గర్భాన్ని తొలగించేందుకు అనుమతించాలని కోరుతూ ఓ మహిళ చేసిన విజ్ఞప్తిని భారత సర్వోన్న త న్యాయస్థానం తిరస్కరించింది. ఈకేసులో తల్లికి ఎటువంటి ముప్పు లేదని, గర్భస్థ శిశువుకు కూడా ఎటువంటి అసాధారణ పరిస్థితి లేదని ఎయిమ్స్ వైద్యులు ఇచ్చిన నివేదిక ఆధారంగా గర్భవిచ్ఛిత్తికి అంగీకరించడంలేదని పేర్కొంటూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. 'గర్భిణికి ఇప్పటికే 26 వారాల,5 రోజులు పూర్తయ్యాయి. ప్రస్తుతం తల్లికి ఎటువంటి ముప్పులేదు. గర్భస్థ శిశువు అసాధారణతకు సంబంధించి కేసుకూడాకాదు. ఈ క్రమంలో విచ్ఛిత్తికి అనుమతిస్తే.. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ యాక్టు (ఎమ్‌టిపి ఆక్ట్)లోని సెక్షన్ 5 ఉల్లంఘనే అవుతుంది' అని సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌పేర్కొన్నారు. 'ఆ గుండె చప్పుడ్ను ఆపేందుకు కోర్టు సుముఖంగా లేదన్నారు. ప్రస్తుతానికి ఆమహిళ ఎయిమ్స్‌లో చికిత్స తీసుకుంటున్నారని.. ఆ ఖర్చుని ప్రభుత్వమే భరిస్తుందనిచెప్పారు. చిన్నారి పుట్టిన తర్వాత స్వయంగా పెంచుకోవడమూ లేదా దత్తత ఇచ్చే అంశంపై తల్లిదండ్రులు తర్వాత నిర్ణయం తీసుకోవచ్చన్నారు. తనకు ఇప్పటికే ఇద్దరు పిల్లలు ఉన్నారని, ప్రసవానంతర కుంగుబాటుతో ఇబ్బంది పడుతున్నానని ..తాను మూడోబిడ్డను కనిపెంచే పరిస్థితుల్లో లేనందున గర్భవిచ్ఛిత్తికి అనుమతివ్వాలంటూ ఓమహిళ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై ఎయిమ్స్ వైద్యుల నివేదికఆధారంగా అక్టోబర్ 9న ఆమహిళ 26వారాల గర్భాన్ని వైద్య పరంగా విచ్ఛిత్తి చేయడానికి సుప్రీంకోర్టు అనుమతించింది. దీనిని సవాల్‌చేస్తూ కేంద్రం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. దీనిపై ద్విసభ్యధర్మాసనం భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేయడంతో ఈ కేసు ప్రధానన్యాయమూర్తి ధర్మాసనం ముందుకు చేరింది. దీనిపై తాజాగా విచారణజరిపిన విస్తృతధర్మాసనం ఆతల్లి విజ్ఞప్తిని నిరాకరించింది.

# డిసెంబర్ నుంచి విశాఖకు మకాం

### ● దానిని కలల నగరంగా అభివృద్ధి చేస్తా ● ఐటి హిల్స్‌లో ఇన్ఫోసిస్, పరవాడలో సెజ్ ఫార్మా ప్రారంభం: సిఎం జగన్



సోమవారం విశాఖ ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విశాఖపట్నం, అక్టోబరు 16, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ ప్రముఖ ఐటీ హాబ్‌గా మారబోతోందని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్, బెంగుళూరు తరహాలో విశాఖ నగరం ఐటి హాబ్‌గా మారనున్నదన్నారు. ఇక్కడ ఎనిమిది యూనివర్శిటీలు, నాలుగు మెడికల్ కాలేజీలు, 14 ఇంజనీరింగ్, 12 డిగ్రీ కళాశాలలు, వీటితోపాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్శిటీ వంటి ప్రతిష్టా త్మకమైన సంస్థలు ఉన్నాయని, ప్రతీ ఏడాది 15వేల మంది ఇంజనీర్లను విశాఖ అందిస్తోందన్నారు. సోమవారం విశాఖ, అనకాపల్లి జిల్లాలో సిఎం పర్యటించారు. ముందుగా రుషికొండ ప్రాంతంలో ఐటీ సెజ్‌లో ఇన్ఫోసిస్ డవలప్‌మెంట్ సెంటర్‌ను, బీచ్ క్లీనింగ్ యంత్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరానికి విశేషమైన సామర్ధ్యం ఉందని, హైదరాబాద్,చైన్నై, బెంగుళూరు మాదిరిగా విశాఖలో అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇవాళ 1000 మందితో ప్రారంభమైన ఇన్ఫోసిస్ రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

విశాఖ కలలను సాకారం చేసేలక్ష్యంగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం సహకారంతో , ఇన్ఫోసిస్‌తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేశారు. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం రాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో అతి పెద్ద నగరమని, పొడవైన సముద్రతీర ప్రాంతం, అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు వంటి సౌకర్యాలు ఉన్నాయన్నారు. అయినా, ఐటీ, ఐటీసేవలకు సంబంధించిన విశాఖలో ఏర్పాటు కాలేదన్నారు. వాస్తవానికి ఐటీ కంపెనీలు ఏర్పాటుకు కావాల్సిన సామర్థ్యం విశాఖకు ఉన్నప్పటికీ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రస్తుతం ప్రముఖసంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయన్నాయన్నారు. టయర్ వన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్థ్యం ఈ నగరానికి ఉన్నాయన్నారు.

కంపెనీలు ఫోన్ కాల్ చేస్తే, వారికి కావాల్సిన సదుపాయాలన్ని కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే కంపెనీలు కూడా అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆయన ప్రకటించారు. ఇన్ఫోసిస్‌కు అన్ని విధాలుగా సహకరిస్తానన్నారు. విశాఖకు రావడం ఖాయమని, డిసెంబర్‌లోగా రావడానికి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. డిసెంబర్‌నుంచి తాను విశాఖలోనే ఉంటానని ఆయన వెల్లడించారు. తనతోపాటు సిఎంఓ కార్యాలయం అధికార్లు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారన్నారు. ఈ విషయంపై అధికార్లు కార్యాలయాలలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లులో ఉన్నారన్నారు.

పరిపాలనా విభాగమంతా ఇక్కడకి వస్తుందన్నారు. విశాఖకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, కలల నగరంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇండియన్ అయిల్ కార్పోరేషన్, హెచ్‌పిసిఎల్ ఉన్నాయని, 20 వేల మంది నేవల్ అధికార్లు కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి సెక్టార్ సంస్థలు, రెండు బలమైన పోర్టులు ఉన్నాయన్నారు. మరోపోర్టు శ్రీకాకుళంలో ఏర్పాటు చేస్తామన్నారు. మరో రెండేళ్లలో అత్యంత అందమైన అంతర్జాతీయ ≫2

# కోట్ల నోట్ల గుట్టు రట్టు

### తెలంగాణలో ఒక్కరోజునే రూ. 15.75 కోట్లు జప్తు



**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల వేళ పోలీసుల దాడుల్లో భారీగా నగదు పట్టుబడడం కొనసాగుతూనే వుంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల పోలీసుల తనిఖీలో 15 కోట్ల 75లక్షల 80వేల రూపాయల నగదు జప్తు అయ్యింది. ఇందులో హైదరాబాద్‌లో రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు, కరీంనగర్‌లో రెండు కోట్ల 36 లక్షల రూపాయల నగదు వుంది. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అ ప్పగించారు. నగరంలోని కవాడిగూడ ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఓ కారులో ఎలాంటి పత్రాలు లేకుండా తరలిస్తున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రా ధాకిషన్ రావు సోమవారం మీడియాకు వె ల్లడించారు. ఎన్‌టిపిసి టవర్స్ వద్ద ఆదివారం రాత్రి ఎనిమిది గంటల సమయంలో కియా కారు (నంబర్ టిఎస్09ఎఫ్‌క్యు 8507) అనుమానాస్పదంగా వెళుతుండగా అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న టాస్క్‌ఫోర్స్, గాంధీనగర్ పోలీసులు ఆ కారును బలవంతంగా ఆపి తనిఖీ చేయగా అందులో ఎలాంటి పత్రాలు లేకుం డా వున్న వున్న రెండు కోట్ల తొమ్మిది లక్షల రూపాయల నగదును జప్తు చేశారు. ఈ నగదు ఎక్కడి నుంచి తరలిస్తున్నదనే విషయాన్ని కారులో వున్న దినేష్ కుమార్ పటేల్, సచిన్ కుమార్, జితేందర్ పటేల్, శివరాజ్ నవీన్ భాయి, మీట్ రాకేష్ పటేల్, ఠాగూర్ నాగ్జి చతుర్జీ అలియాస్ నాగ్జి వెల్లడించలేకపోయారు. దీంతో ఈ నగదు హవాలాదిగా పోలీసులు తేల్చారు. పట్టుబడ్డ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించారు. ఈ దాడుల్లో గాంధీనగర్ పోలీసులతో పాటు ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొన్నారు.

**కరీంనగర్ టౌన్‌లో రూ.2.36 కోట్ల నగదు పట్టివేత**

మరోవైపు కరీంనగర్ పట్టణంలోని సర్క్యూట్ రెస్ట్ హౌస్ వద్ద సోమవారం ఉదయం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో రెండు కోట్ల 36 లక్షల 48 వేల 494 రూపాయల నగదు లభ్యమయ్యింది. ఈ సందర్భంగా కారులో వున్న వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నగదుకు సంబంధించి ఎలాంటి లెక్కలు లేకపోవడంతో ఇది హవాలాదిగా పోలీసులు నిర్ధారించి ఈ డబ్బులను ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు కరీంనగర్ కమిషనర్ సుబ్బారాయుడు తెలిపారు.

**మహబూబ్‌నగర్‌లో రెండు చోట్ల, 64.23 లక్షలు, మేడ్చల్‌లో రూ4.95 లక్షల స్వాధీనం**

మరోవైపు సోమవారం నాడు మహబూబ్‌నగర్‌లో రెండు వేరు వేరు చోట్ల పోలీసుల తనిఖీలో 64.23 లక్షల రూపాయల నగదును పోలీసులు జప్తు చేశారు. మొదటి ఘటనలో పట్టణంలోని క్లాక్ టవర్ చౌరస్తా వద్ద పోలీసులు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఉదయ్‌కుమార్, రవికుమార్ అనే వ్యక్తులు ఎలాంటి పత్రాలు లేకుండా 28.73 లక్షల రూపాయలు తరలిస్తుండగా దానిని జప్తు చేశారు. ఇంకో ఘటనలో కర్నాటకలోని రాయచూర్ నుంచి మహబూబ్ నగర్‌కు నలుగురు వ్యక్తులు కారులో వస్తుండగా పోలీసులు తనిఖీ చేయగా అక్రమంగాతరలిస్తున్న 35.50 లక్షలరూపాయలు పట్టుబ ≫2

## ఐఆర్ఆర్ కేసు చంద్రబాబు ముందస్తు బెయిలుపై విచారణ రేపటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు వ్యవహారంలో టిడిపి అదినేత చంద్రబాబు పిటిషన్‌పై విచారణనే, నిర్ణయాన్ని ఈ నెల18 బుధవారానికి వాయిదా వేసింది. సోమవారం అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ జరిగింది. విచారణను హైకోర్టు బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఉన్నత న్యాయస్థానం వెల్లడించింది. రాజధాని మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఎలైన్‌మెంట్ నిర్ణయం వ్యవహారంలో అక్రమాలక చోటు చేసుకున్నాయని అందిన ఫిర్యాదు ఆధారంగా ఎపి సిఐడి తనపై నమోదు చేసిన కేసులో బెయిల్ మంజూరుచేయాలని చంద్రబాబు పిటిషన్ వేసారు. ఈ కేసులో బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వెయడానికి ముందు సిఐడి 500ల పేజీల కౌంటర్‌ను దాఖలుచేసింది. ఈ కేసులో చంద్రబాబుతోసహా మరో నలుగురు నిందితులపై స్పష్టమైన ఆధారాలున్నట్లు స్పష్టం చేసింది. చంద్రబాబు న్యాయవాదులు ఇది ఆధారాలు లేని కేసు అని వాధించారు. ఆధారాలున్నప్పుడు కచ్చితంగా విచారించాలి కదా అని న్యాయస్దానం వ్యాఖ్యానించింది. నేపథ్యంలో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది. ఇదే కేసులో నిందితురాలిగా ఉన్న మాజీ మంత్రి భార్య భార్య,కుటుంబ సభ్యుల పిటిషన్‌పై వాయిద వేసారు. మంత్రి నారాయణ పిటిషన్‌ను నవంబరు1కి వాయిదా వేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.



కుప్పకూలిన భవనాల శిధిలాలను తొలగిస్తున్న దృశ్యం

# కుప్పకూలుతున్న గాజా

### శిథిలాల కింద వందల మృతదేహాలు

**జెరూసలెం, అక్టోబరు 16:** ఇజ్రాయెల్, హమాస్‌ల మధ్య జరుగుతోన్న పోరు పదో రోజుకు చేరుకున్నప్పటికీ, దీనికి బ్రేక్ పడే సూచనలు కనిపించడం లేదు. ముఖ్యంగా ఇజ్రాయెల్ సైన్యం చేస్తోన్న భీకర దాడులతో గాజా కుప్పకూలుతోంది. ఇప్పటికే వందల సంఖ్యలో భవనాలు నేలమట్టం కాగా వేల సంఖ్యలో ఇళ్లు దెబ్బతిన్నాయి. ఈ దుర్ఘటనలో వందల మందిప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆ శిథిలాల కిందే వెయ్యికిపైగా పాలస్తీనియన్ల మృతదేహాలు చిక్కుకుపోయి ఉన్నట్లు గాజా అధికారులు అంచనా వేస్తున్నారు. గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ జరుపుతోన్న దాడుల్లో ఇప్పటివరకు 2750 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 9700 మంది గాయాలపాలైనట్లు తెలిపింది. మరోవైపు దాడులతో కుప్పకూలుతోన్న భవనాల నుంచి కొందరిని కాపాడామని పాలస్తీనా పౌరరక్షణ బృందం ప్రకటించింది. అదే సమయంలో శిథిలాల కింద వెయ్యి మందికి పైగా ప్రజలు చిక్కుకుపోయినట్లు తెలిపింది. వరుస దాడులతో శిథిలాల్లో చిక్కుకున్న వారిని బయటకు తీయడం ఇబ్బందిగా మారిందని పేర్కొంది. మృత దేహాలను కూడా అలాగే వదిలేస్తే అవి కుళ్లిపోయే ప్రమాదం ఉందని హమాస్ అంతర్గత వ్యవహారాల శాఖ పేర్కొంది. వీటివల్ల మానవతా, పర్యావరణ ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్‌పై మెరుపు దాడి చేసిన హమాస్ మిలిటెంట్లు దాదాపు 200 మందిని బందీలుగా చేసుకున్నారు. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించినప్పటికీ అందులోవిదేశీయులు ఎంతమంది ఉన్నా ≫2

# ఇక దసరా ప్రత్యేక రైళ్లు

### పండుగ రద్దీ నేపథ్యంలో పలు అదనపు సర్వీసులు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 16 ప్రభాతవార్త :** దసరా పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వే శాఖ తాజాగా మరికొన్ని ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**నర్సాపూర్-వికారాబాద్-నర్సాపూర్ ప్రత్యేక రైళ్లు :**

నర్సా పూర్ నుంచి వికారాబాద్ వెళ్లే నెంబర్07453 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 18న, బుధవారం సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 6:30 గంటలకు వికారాబాద్ చేరుకుటుంది. తిరుగుప్రయాణంలో వికారాబాద్ నుంచి నర్సా పూర్‌కు బయల్దేరే నెంబర్ 07454 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19, గురువారం సాయంత్రం 5:15 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 5:10 గంటలకు నర్సా పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మద్యంలో పాలకొల్లు, భీమవరం జంక్షన్, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాల గూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో నిలుస్తాయి.

**సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లు :**

సికింద్రాబాద్ నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07489 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 21న, వనివారం రాత్రి 10:05 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి సికింద్రాబాద్‌కు బయల్దేరే నెంబర్ 07490 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈనెల 22న, ఆదివారం సాయంత్రం 4:35 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 4:50 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో కాచిగూడ, ఉందానగర్, షాద్ నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల, రాయచూరు, మంత్రాలయంరోడ్, ఆధోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.


**గోరఖ్‌పూర్-మహబూబ్ నగర్-గోరఖ్‌పూర్‌ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**

గోరఖ్‌పూర్ నుంచి మహబూబ్ నగర్ వెళ్లే నెంబర్ 05303 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 21 నుంచి నవంబర్ 25 వరకు ప్రతి శనివారాల్లో ఉదయం 8:30 గంటలకు బయల్దేరి మరుసటి రోజు సాయంత్రం 7:30 గంటలకు మహబూబ్ నగర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మహబూబ్ నగర్ నుంచి గోరఖ్‌పూర్ వెళ్లే నెంబర్ 05304 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 23 నుంచి నవంబర్ 27 వరకు ప్రతి సోమవారాల్లో సాయంత్రం 6:00 గంటలకు బయల్దేరి, బుధవారం ఉదయం 9:00 గంటలకు గోరఖ్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో ఖలీలాబాద్, బస్తీ, గోండా, అశీషాబాద్, కాన్పూర్, సెంట్రల్, ఒరాయ్, ఝాన్సీ, బోపాల్, ఇటార్సీ, నాగ్‌పూర్, బల్హార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్; బెల్లంపల్లి, రామగుండం ఖాజీపేట, మల్కాజిగిరి, కాచిగూడ, షాద్ నగర్, జడ్చర్లలో నిలుస్తాయి.

## ప్రతి పార్లమెంటు నియోజకవర్గంలో నైపుణ్యాభివృద్ధి కళాశాలలు

### మహిళా సాధికారత, గ్రామీణ యువతకు ఉద్యోగాల కల్పనకు అవకాశం

### మానవ వనరులను సద్వినియోగం చేస్తాం: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు16, పభాతవార్త ప్రతినిధి:** గ్రామీణ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనలో ప్రాధాన్యత కల్పించే దిశలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. గ్రామాల్లో యువత పనులు లేకుండా ఉండేందుకు వీలుగా వ్యవసాయం,ఆ రంగ ఆధారిత అనుబంధ పరిశ్రమలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రణాళికయుతంగా సిఎం జగన్మోహన రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా గ్రామీణ యువతకు వ్యవసాయ ఆధారిత రంగాల్లో పనిచేసేందుకు వీలుగా విద్యా కోర్సులను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దాంతో పాటుగా గ్రామీణ యువతకు ఐటిరంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేదిశలో చర్యలు చేపట్టింది. గ్రామాలన్నింటికి పూర్తి స్ధాయిలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటు, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు,వర్క్ ఫ్రం హోమ్ నిర్వహణకు అవసరమైన సాంకేతికతను ఏర్పాటు చేస్తోంది.

ఇందుకు సంబంధించి రాష్ట్రంలో ఉపాధి, ఉద్యోగ రంగాల్లో అవసరతలకు అనుగుణంగా మానవ వనరులను సద్వినియోగంపై సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పార్లమెంటు నియోజకవర్గంలో ఒక నైపుణ్యాభివృద్ధి, కళాశాల ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయదలిచిన 30కి పైగా కళాశాలల నిర్మాణం సత్వరం జరగాలి. అనుకున్న సమయానికి ఇవి అందుబాటులోకి రావాలన్నారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికను రూపకల్పనను పూర్తి చేయాలన్నారు. కళాశాల విద్యను పూర్తి చేసుకునివచ్చే ప్రతి విద్యార్థికి ఆ వెనువెంటనే ఉద్యోగమో, ఉపాధిఅవకాశమో కల్పించాలన్నది ప్రభుత్వ కీలక ఉద్దేశమన్నారు. ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కళాశాలల నిర్మాణం కోసం స్థలాల గుర్తింపు ప్రక్రియను సత్వరం పూర్తిచేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. భవనాలనిర్మాణంఅత్యంత నాణ్యంగా ఉండాలన్నారు. ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలన్నారు. నైపుణ్యాభివృద్ధి కళాశాలల ఏర్పాటు, వాటిని నిర్మాణానికి అవసరమైన స్థలసేకరణ తదితర అంశాల ప్రగతిపై సిఎం జగన్ సంబంధింత అధికార యంత్రాంగం నుంచి సమాచారాన్ని తెలుసుకున్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసే పరిశ్రమల్లో 75శాతం ఉద్యోగాలకు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లో ≫2

## సిఐడి విచారణలో లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్ 2లో



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న దేవస్థానం ఇఒ, చైర్మన్‌లు

## ఇంద్రకీలాద్రికి భక్తుల 'క్యూ'లు

### వారి సౌకర్యాలకు పూర్తి ఏర్పాట్లు : ఇఒ

**ఇంద్రకీలాద్రి, అక్టోబరు 16, ప్రభాతవార్త :** ఈ ఏడాది బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి దసరా ఉత్సవాల్లో రెండవరోజు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొదటి రోజున దుర్గమ్మను 95 వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్జిత సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు తదితరాల ద్వారా రు.41లక్షల 60వేల 675ల ఆదాయం లభించిందన్నారు.

అలాగే సోమవారం శ్రీ గాయత్రి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. సోమవారం సాయంత్రం 5గంటల వరకు రు.500లు, రు.1400 టికెట్ల ద్వారా రు.7లక్షలు, రు.300 టికెట్లు, రు.950 టికెట్ల ద్వారా ≫2



సోమవారం విశాఖలో ప్రారంభమైన ఇన్ఫోసిస్ సిబ్బందితో సిఎం జగన్, మంత్రులు

# విశాఖకు మకాం

≫ విమానాశ్రయం అందుబాటులోకి రాబోతుం దన్నారు. ఇన్ఫోసిస్ రాకతో విశాఖ మరింతవేగంగా అభివృద్ధి చెందుతున్నారు. ఇన్ఫోసిస్ ప్రతినిధులు నిలంజన్ రాయ్, నీలాద్రిప్రసాద్ మిశ్రా, ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులను, మంత్రి వర్గ సహచరులను ఆయన అభినందించారు.

ఇది ఇలా ఉండగా, అచ్యుతాపురంలో లారస్ యూనిట్-2ను సిఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 460 కోట్ల రూపాయలతో నెలకొల్పుతున్నారన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటు చేయడం వల్ల 1200 మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. మరో రెండు యూనిట్లుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ రెండు యూనిట్లుకు 650 కోట్లతో నిర్మించనున్నారన్నారు. ఈ రెండు యూనిట్లు వల్ల 1200 మందికి ఉపాధి లభిస్తుందన్నారు.

అనంతరం పరవాడ ఫార్మా సెజ్‌లో ఫార్మా యూనిట్‌ను సిఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తితిదే మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లిఖార్జున, జీవిఎంసీ కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## మరో 28 మందికి బీ-ఫారాలు అందజేసిన

# తెలంగాణ సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, అక్టోబరు 16:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా మరికొంతమంది బీ-ఫారాలు అందుకున్నారు. సోమవారంనాడు 28 మందికి బీ-పారాలు ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు మొత్తం బీ-ఫారాలు అందుకున్న వవారి సంఖ్య 97కు చేరింది. సోమవారంనాడు సిఎం చేతుల మీదుగా బీ-ఫారాలు తీసుకున్నవారిలో మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, కొప్పుల ఈశ్వర్, నేతలు,సిట్టింగ్ ఎమ్మెల్యేలు సంజయ్ కల్వకుంట్ల, ఎన్.సంజయ్ కుమార్, కోరుకంటి చందర్, పుట్టమధు, చింత ప్రభాకర్, మంత్రి చామకూర మల్లారెడ్డి, డిప్యూటీ స్పీకర్ టి.పద్మారావు, కెపి వివేకానంద్, మాధవరం కృష్ణారావు, మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, కొప్పుల మహేశ్‌రెడ్డి, మెతుకు ఆనంద్, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, దానం నాగేందర్, మాగంటి గోపినాథ్, లాస్య నందిత, శానంపూడి సైదిరెడ్డి, డిఎస్ రెడ్యానాయక్, బానోత్ శంకర్ నాయక్, చల్లా ధర్మారెడ్డి, ఆరూరి రమేశ్, గండ్ర వెంకట రమణారెడ్డి బీ-ఫారాలు తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం మొత్తం 28 మంది అభ్యర్థులు తీసుకున్నారు. దీంతో నేటి వరకు మొత్తం 97 మంది బిఆర్ఎస్ అభ్యర్థులకు అందాయి. ఇంకా 18 మంది అభ్యర్థులకు బీ-ఫారాలు ఇవ్వాల్సి ఉంది.

### SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:16/10/23

```
DAY - SINGAM SERIES  Dr No:209
1st Prize Rs.100000/- 198950
2nd Prize Rs.7000/- 03005
3rd Prize Rs.3500/-
04929 16625 25985 27437 30172
56421 65500 86907 88451 99937
4th Prize Rs.200/-
0695 1664 1939 2302 2460 5436 5471
6662 6772 9641
5th Prize Rs.100/-
0682 1533 2664 2689 2842 2916 5777
7910 8391 8701
6th Prize Rs.50/-
0089 1753 3520 4580 5730 7249 8475
0195 2000 3629 4588 5811 7449 8796
0196 2027 3704 4650 5837 7462 8995
0349 2060 3733 4719 5867 7680 9211
0493 2213 3875 4857 6015 7795 9384
0623 2284 3903 4871 6017 7842 9499
0626 2766 3965 4901 6140 8006 9509
0653 2834 4033 5111 6212 8031 9612
0699 2845 4209 5141 6358 8063 9706
1046 2924 4404 5212 6589 8071 9887
1337 3186 4476 5277 6685 8246
1364 3226 4517 5304 6771 8284
1399 3336 4530 5450 6933 8288
1610 3364 4558 5517 7048 8425
1729 3410 4576 5720 7186 8469
```

```
DAY - KUIL SERIES  Dr No:209
1st Prize Rs.100000/- 223638
2nd Prize Rs.7000/- 81805
3rd Prize Rs.3500/-
10618 12664 45913 71836 78722
81590 83478 85839 87098 91691
4th Prize Rs.200/-
1901 2271 3295 4811 4978 5055 6563
8484 8967 9439
5th Prize Rs.100/-
0002 1654 2016 2378 2738 7580 7748
8627 9353 9886
6th Prize Rs.50/-
0039 1958 2855 4486 5661 7613 8946
0057 1961 2932 4488 6114 7728 8998
0288 1973 3025 4496 6164 7821 9026
0379 2046 3059 4553 6307 7904 9076
0575 2060 3190 4586 6332 8144 9360
0951 2163 3782 4674 6484 8263 9405
1018 2182 3847 4830 6534 8338 9574
1316 2211 3849 4900 6598 8340 9643
1356 2269 3913 4902 6615 8359 9660
1358 2307 3927 5044 6716 8492 9831
1520 2414 4039 5165 6726 8493
1563 2490 4068 5346 6774 8635
1682 2583 4284 5405 7081 8756
1858 2742 4293 5427 7199 8769
1886 2853 4425 5507 7245 8829
```

### ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:16/10/23

```
DAY - ROSA SERIES  Dr No:209
1st Prize Rs.100000/- 113579
2nd Prize Rs.7000/- 76714
3rd Prize Rs.3500/-
17156 31304 48753 50179 54378
61591 67752 70705 89050 92418
4th Prize Rs.200/-
2246 2328 2459 3011 3278 3664 5965
6356 8068 9739
5th Prize Rs.100/-
0198 1088 2262 3621 4227 6637 7111
8113 8123 8244
6th Prize Rs.50/-
0073 1722 2672 4035 5675 7341 8751
0096 1745 2727 4098 5811 7399 8794
0161 1760 2757 4107 5830 7586 9172
0243 1804 3115 4131 5928 7919 9262
0265 1866 3124 4395 5999 8007 9333
0323 1945 3172 4558 6067 8019 9377
0372 2074 3184 4698 6353 8112 9465
1212 2094 3335 5008 6398 8155 9511
1218 2096 3351 5047 6573 8176 9595
1247 2231 3570 5113 6582 8206 9887
1369 2263 3623 5316 6624 8425
1449 2291 3653 5369 6757 8457
1497 2339 3838 5453 6911 8692
1587 2432 3865 5512 6986 8724
1654 2592 3999 5637 7022 8736
```

```
DAY - DEAR SERIES  Dr No:209
1st Prize Rs.100000/- 625160
2nd Prize Rs.7000/- 91735
3rd Prize Rs.3500/-
13308 35549 45162 45327 56085
59825 63434 66005 81019 87573
4th Prize Rs.200/-
1245 1904 3811 3816 4555 4599 4825
4904 5320 8646
5th Prize Rs.100/-
1130 1295 2039 3178 3215 5621 8378
9254 9305 9576
6th Prize Rs.50/-
0008 1705 2963 4298 5667 6767 8985
0210 1726 3054 4354 5772 6801 9022
0244 1738 3067 4476 5814 6946 9074
0248 1826 3221 4481 5928 7173 9112
0306 1915 3236 4658 6206 7422 9194
0406 1917 3246 4771 6220 7568 9408
0429 1988 3273 4780 6255 7674 9617
0792 2167 3362 4934 6337 7905 9803
0891 2316 3648 5025 6356 8062 9939
1075 2423 3719 5088 6402 8118 9972
1141 2442 3740 5386 6416 8184
1172 2624 4064 5437 6507 8231
1214 2690 4081 5532 6520 8396
1347 2704 4177 5607 6662 8418
1622 2870 4281 5619 6697 8911
```

### THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:16/10/23

```
DAY - THANGAM SERIES  Dr No:209
1st Prize Rs.100000/- 923424
2nd Prize Rs.7000/- 38168
3rd Prize Rs.3500/-
17239 34032 43612 45131 52780
56275 57621 77015 84087 92888
4th Prize Rs.200/-
0937 1833 2339 6149 7027 7041 7878
8814 9252 9673
5th Prize Rs.100/-
0099 0358 1408 1494 3332 5251 5805
7934 9208 9592
6th Prize Rs.50/-
0041 1072 2204 3506 4650 5879 8383
0133 1249 2223 3521 4803 5919 8489
0248 1294 2363 3640 4854 5974 8552
0261 1295 2505 3693 4909 6185 8736
0269 1374 2576 3720 4924 6501 9072
0295 1645 2733 3779 4947 6642 9086
0324 1665 2755 3875 5130 6664 9302
0400 1757 2797 3894 5201 6709 9501
0498 1768 2855 3926 5348 6985 9861
0554 1774 2923 4171 5358 6989 9990
0598 1913 2930 4420 5474 7058
0763 1971 3139 4450 5569 7327
0794 2061 3140 4463 5631 7424
0844 2077 3242 4475 5656 7667
0858 2082 3445 4502 5703 8240
```

```
DAY - VAIRAM SERIES  Dr No:68
1st Prize Rs.50000/- 494680
2nd Prize Rs.7000/- 13096
3rd Prize Rs.3500/-
13000 19397 21948 24865 33852
36623 49745 77775 78510 87767
4th Prize Rs.200/-
0105 0203 4228 4421 5598 6953 7937
8514 8614 9615
5th Prize Rs.100/-
0799 1207 1680 2764 3103 4679 6881
7442 7696 9043
6th Prize Rs.50/-
0037 1724 2819 4787 5871 7666 9330
0099 1735 2985 4791 6051 7865 9362
0662 1818 3049 4812 6210 8042 9505
0922 2032 3104 4951 6242 8063 9523
1118 2178 3295 4955 6322 8080 9524
1197 2265 3299 5018 6342 8141 9714
1212 2302 3318 5284 6484 8216 9830
1322 2370 3338 5337 6546 8356 9901
1391 2431 3475 5350 6550 8460 9947
1426 2526 3563 5369 6570 8591 9951
1461 2656 3650 5381 7339 8798
1518 2702 3985 5501 7498 9019
1591 2738 4132 5601 7511 9051
1632 2783 4454 5640 7530 9134
1652 2788 4767 5839 7633 9227
```

### NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:16/10/23

```
DAY - NALLANERAM SERIES  Dr No:209
1st Prize Rs.50000/- 961122
2nd Prize Rs.7000/- 09229
3rd Prize Rs.3500/-
02555 07545 23897 29894 31763
42357 66189 68479 78405 87574
4th Prize Rs.200/-
0044 1287 1344 2072 3442 6455 6637
7689 7719 7814
5th Prize Rs.100/-
0025 2740 3685 5043 6279 6489 6932
7067 7281 9722
6th Prize Rs.50/-
0031 2430 3211 4633 5994 6891 8980
0308 2462 3226 4868 6004 6963 9289
0389 2466 3335 4945 6046 7031 9406
0635 2477 3492 4964 6059 7189 9427
0977 2485 3686 4998 6065 7291 9461
1307 2523 3742 5147 6147 7957 9729
1479 2524 3828 5154 6203 8030 9744
1686 2543 3862 5197 6234 8154 9758
1727 2576 3910 5243 6275 8202 9787
1952 2682 3982 5364 6337 8328 9861
2023 2714 4086 5375 6370 8427
2165 2855 4190 5472 6502 8442
2241 2861 4320 5581 6614 8462
2301 2895 4351 5820 6722 8616
2397 3116 4376 5961 6889 8903
```

```
DAY - MANI SERIES  Dr No:68
1st Prize Rs.50000/- 494555
2nd Prize Rs.7000/- 98345
3rd Prize Rs.3500/-
08411 20895 29794 53748 57948
65527 85395 87787 92182 98348
4th Prize Rs.200/-
0558 2291 2374 3065 4908 6026 6643
7027 9950 9963
5th Prize Rs.100/-
0592 1037 3898 4788 4867 5304 5679
7004 7637 7829
6th Prize Rs.50/-
0001 1009 2420 4321 5869 7112 8938
0050 1050 2432 4698 5966 7166 9198
0110 1147 2466 4701 6210 7212 9213
0165 1205 2596 4711 6411 7259 9271
0207 1244 2795 4789 6577 7271 9389
0336 1363 2866 4951 6708 7456 9686
0408 1417 2894 5118 6767 7461 9733
0448 1456 2954 5238 6803 7780 9744
0470 1615 3252 5417 6808 7878 9862
0520 1731 3268 5447 6871 8090 9905
0629 1855 3286 5474 6881 8161
0737 1959 3322 5495 6890 8602
0825 1967 3339 5744 7023 8838
0898 2040 3672 5761 7059 8852
0901 2123 3964 5789 7080 8927
```

### KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:16/10/23

```
DAY - KUMARAN SERIES  Dr No:209
1st Prize Rs.50000/- 629938
2nd Prize Rs.7000/- 22767
3rd Prize Rs.3500/-
16481 23411 25558 26964 29026
32031 73067 82071 88508 98614
4th Prize Rs.200/-
0440 0573 2419 2798 4292 6274 7522
7820 9007 9715
5th Prize Rs.100/-
0189 0370 0511 0567 1206 2019 4743
5449 5742 8893
6th Prize Rs.50/-
0129 1235 3196 5472 6768 7918 9339
0149 1306 3256 5737 6778 8005 9401
0157 1376 3617 5746 6862 8089 9578
0190 1627 3720 5824 6885 8097 9609
0500 1640 3743 5833 6925 8161 9641
0521 2008 3945 5873 7012 8230 9655
0561 2024 4196 5901 7048 8416 9816
0595 2157 4267 5918 7113 8503 9910
0602 2235 4290 5981 7137 8574 9946
0730 2244 4509 5982 7172 8610 9949
0733 2350 4846 5990 7472 8778
0767 3001 4901 6445 7473 8786
0880 3026 4999 6515 7840 8821
0970 3043 5446 6546 7858 8954
1082 3128 5448 6734 7903 9316
```

```
DAY - VISHNU SERIES  Dr No:209
1st Prize Rs.50000/- 156746
2nd Prize Rs.7000/- 45444
3rd Prize Rs.3500/-
12565 17169 23976 28391 42293
43936 51843 58060 79354 96211
4th Prize Rs.200/-
0451 0844 1329 3500 5612 6083 6192
6337 6787 8562
5th Prize Rs.100/-
0627 0740 2363 3975 5298 6476 6856
7248 8854 9628
6th Prize Rs.50/-
0156 1479 3117 4349 5433 6536 8174
0354 2040 3171 4350 5501 6756 8420
0460 2108 3239 4371 5532 6758 8496
0564 2117 3286 4381 5617 6808 8618
0646 2166 3326 4624 5677 6894 8991
0824 2169 3339 4706 5690 6995 9228
0862 2399 3597 4727 5755 7266 9323
0918 2497 3681 4751 5911 7408 9358
0968 2582 3743 5001 5931 7479 9735
1054 2620 3826 5080 5971 7493 9909
1265 2644 3918 5143 5983 7531
1273 2654 3999 5213 6051 7569
1364 2869 4045 5227 6278 7593
1393 2873 4204 5286 6358 7737
1419 3097 4313 5379 6464 7810
```

### SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:16/10/23

```
DAY - SWARNALAXMI SERIES  Dr No:209
1st Prize Rs.50000/- 527207
2nd Prize Rs.7000/- 49748
3rd Prize Rs.3500/-
16265 27942 49188 51188 51742
62535 73209 84709 84931 95627
4th Prize Rs.200/-
1590 2806 4995 5768 6415 7134 7741
8616 9409 9869
5th Prize Rs.100/-
0574 0936 1674 1771 5550 5907 6464
7281 7569 8610
6th Prize Rs.50/-
0041 1850 3044 4192 5943 7988 9019
0143 1926 3173 4217 6116 8013 9020
0191 1952 3208 4261 6202 8173 9230
0395 2232 3313 4332 6239 8274 9334
0496 2335 3616 4639 6314 8307 9472
0577 2359 3660 4708 6569 8348 9601
0579 2460 3673 4768 6578 8354 9655
0619 2539 3813 4909 6745 8388 9853
0678 2650 3837 5022 6825 8560 9863
0727 2673 3889 5081 6958 8643 9922
1027 2694 3945 5169 7008 8676
1038 2846 3998 5188 7249 8751
1198 2939 4067 5379 7266 8752
1736 2952 4071 5608 7388 8910
1741 3031 4085 5619 7550 8947
```

```
DAY - LION SERIES  Dr No:68
1st Prize Rs.50000/- 237895
2nd Prize Rs.7000/- 61880
3rd Prize Rs.3500/-
15222 15587 26633 48686 59595
61473 72440 72696 83455 94109
4th Prize Rs.200/-
0224 1054 4189 4919 5083 6489 7382
7425 8336 8683
5th Prize Rs.100/-
0549 0607 1788 1956 2561 5730 5815
6271 6775 8401
6th Prize Rs.50/-
0107 1966 3875 5461 7418 8653 9480
0324 2009 4112 5642 7537 8667 9555
0564 2114 4320 5647 7557 8715 9619
0624 2138 4325 5790 7570 8784 9627
0762 2352 4406 5831 7584 8923 9751
0873 2731 4429 5865 7591 8940 9815
0912 2876 4448 5989 7600 8955 9831
1083 3117 4527 6187 7659 9026 9887
1089 3279 4916 6214 7733 9034 9997
1117 3321 4948 6234 7897 9037 9998
1146 3323 5127 6248 7977 9090
1423 3449 5181 6394 8010 9117
1452 3452 5319 6594 8131 9143
1521 3460 5430 7120 8331 9193
1831 3678 5454 7390 8457 9214
```

# కుప్పకూలుతున్న గాజా

≫ రనే విషయాన్ని పేర్కొనలేదు. ఈ క్రమంలో గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న భీకర దాడులను ఆపేస్తే బందీలను విడుదల చేసేందుకు హమాస్ మిలిటెంట్లు సిద్ధంగా ఉన్నారని ఇరాన్ విదేశాంగశాఖ వెల్లడించింది. ఈ విషయాన్ని హమాస్ మిలిటెంట్లు మాత్రం ధృవీకరించలేదు.

**పౌరుల తరలింపు**

లెబనాన్ సరిహద్దు సమీపంలోని పౌరులను సురక్షితంగా తరలించేందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వం సిద్ధమైంది. ఒకవైపు హమాస్ మిలిటెంట్లతో పోరాడుతోన్న ఇజ్రాయెల్ సైన్యాలకు.. లెబనాన్‌లోని హిబ్బుల్లా సంస్థ నుంచీ ముప్పు పొంచి ఉంది. హిజ్బుల్లా బలగాలు ఇప్పటికే ఇజ్రాయెల్‌పై పులుమార్లు రాకెట్ దాడులకు పాల్పడ్డాయి. ఈ నేపథ్యంలోనే .. లెబనాన్ సరిహద్దు నుంచి తమ పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఇజ్రాయెల్ సిద్ధమైంది. ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దుకు రెండు కిలోమీటర్ల దూరం పరిధిలోని నివాసితులను ఖాళీ చేయిచేందుకు ఓ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు రెండు కిలోమీటర్ల దూరం పరిధిలోని నివాసితులను తరలించనున్నట్లు ఓ ప్రకటన విడుదల చేసింది. ఉత్తర ఇజ్రాయెల్‌లో లెబనాన్ సరిహద్దు నుంచి తరలించనున్న పౌరులకు ప్రభుత్వ వసతి గృహాల్లో ఆశ్రయం కల్పిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. రక్షణశాఖ మంత్రి యోవ్ గాలంట్ ఈ ప్లాన్‌ను ఆమోదించినట్లు వెల్లడించింది. స్థానిక అధికార యంత్రాంగం, అతర్గత వ్యవహారాల మంత్రిత్వ శాఖ, నేషనల్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంటన ఆథారిటీ ఆధ్వర్యంలో తరలింపు ప్రక్రియ కొనసాగుతుందని చెప్పింది. ఇదిలా ఉండగా.. హమాస్ దాడుల అనంతరం లెబనాన్ నుంచి కూడా హిబ్జుబ్లా ఆధ్వర్యంలో ఇజ్రాయెల్ భూభాగంపై దాడులు జరిగాయి. ఇటీవల జరిపిన ఓ క్షిపిణి దాడిలో ఒకరు మృతి చెందారు. ఇజ్రాయెల్ సైతం లెబనాన్‌లోని హిబ్బుల్లా మిలిటరీ స్థావరాపై దాడులు చేపడుతోంది. హమాస్, ఇతర పాలసీనతనా మిలిటెంట్ల చేతుల్లో 199 మంది బందీలుగా ఉన్నారని ఇజ్రాయెల్ సైన్యానికి చెందిన రేర్‌అడ్మిరల్ డానియెల్ హగారీ తెలిపారు. అయితే, బందీలుగా ఉన్నవారిలో విదేశీయులూ ఉన్నారా? అనే విషయాన్ని స్పష్టంగా చెప్పలేదు. దాదాపు 10 రోజుల క్రితం ఇజ్రాయెల్‌పై మెరుపు దాడులకు పాల్పడిన హమాస్ మిలిటెంట్లు వందమందికి పైగా ఇజ్రాయెల్ దిగ్బంధం చేసింది. మరోవైపు బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాని ఐరాస చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు.

# కోట్ల నోట్ల గుట్టు రట్టు

≫ డింది. ఈ నగదును ఆదాయపు పన్ను శాఖకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక చింతకుంట లాల్‌కోట వద్ద ఈ ఘటన వెలుగు చూసిం ది. మేడ్చల్ పరిధిలోని దుండిగల్ వద్ద గాగిల్లాపూర్ వద్ద కారులో తరలిస్తున్న నాలుగు లక్షల 95 వేల రూపాయలను పోలీసులు జప్తు చేశారు.

**వనస్థలిపురంలో రూ.29.40 లక్షల జప్తు**

ఇదిలావుండగా విజయవాడ జాతీయ రహదారిపై వనస్థలిపురం పరిధిలో రాచకొండ ఎస్‌ఓటి పోలీసులు వాహ నాలను తనిఖీ చేస్తుండగా ఒక కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 29.40 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. దీంతో పాటు మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో వాహనాల తనిఖీలో పోలీసులు 32 లక్షల రూపాయలను పోలీసులు జప్తు చేశారు. గచ్చిబౌలిలో నిర్వహించిన తనిఖీలో పది లక్షల రూపాయలు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 17 లక్షల రూపాయలు పట్టుబడ్డాయి. ఇల్లందు సుదిమల వద్ద ఓ వ్యాపారి నుంచి ఈ నగదును పోలీసులు జప్తు చేశారు.

# ఇంద్రకీలాద్రికి భక్తుల 'క్యూ'లు

≫ రు.2,85,00, అలాగే వంద రూపాయల టికెట్లు ద్వారా రు.2లక్షల ఆదాయం, పరోక్ష ప్రత్యేక కుంకుమార్చన ద్వారా రు.33వేలు, వెరసి రు.20,20,223ల ఆదాయం లభించిందన్నారు.

**అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లు: చైర్మన్ కర్నాటి రాంబాబు**

ఈ ఏడాది దసరా ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులకు వచ్చే అవకాశముందని ముందుగా తాము ఊహించి ఆ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఈరెండు రోజుల్లో జరిగిన ఏర్పాట్లు సమీక్షించుకుని ఎక్కడన్నా లోపాలుంటే వాటిని సరిదిద్దేలా అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. అలాగే తొలిరోజు ఆదివారం కావడంతో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చిన భక్తులందరికీ దర్శన ఏర్పాట్లు చేశామన్నారు.

# ఐక్యరాజ్యసమితి భారత శాశ్వత ప్రతినిధిగా అరిందమ్ బాగ్చి

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** భారత విదేశాంగ శాఖ ప్రతినిధి అరిందమ్ బాగ్చి జెనీవాలోని ఐక్యరాజ్యసమితి, ఇతర అంతర్జాతీయ సంస్థలకు భారతదేశపు కొత్త శాశ్వత ప్రతినిధిగా కేంద్రం నియమించింది. ఇండియన్ ఫారిన్ సర్వీస్ 1995 బ్యాచ్‌కు చెందిన అరిందమ్ బాగ్చిని భారతదేశం తరఫున యూఎస్ తదుపరి రాయబారి, శాశ్వత ప్రతినిధిగా నియమించినట్లు కేంద్ర విదేశాంగ శాఖ సోమవారంనాడు ఒక ప్రకటనలో తెలిపింది. అరిందమ్‌బాగ్చి త్వరలోనే ఈ బాధ్యతలను చేపట్టనున్నారు. అరిందమ్ బాగ్చి 2021లో భారతవిదేశాంగ శాఖ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఆ సమయంలో కోవిడ్ మహమ్మారి, వాస్తవ నియంత్రణ రేఖ వద్ద చైనాతో తలెత్తిన ప్రతిష్టంభన వంటి పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో జి20సదస్సుకు భారత్ ఆతిథ్యంఇవ్వడం, భాగస్వామ్యదేశాల్లో భారత్‌పాత్ర మరింత ప్రాధాన్యం సంతరించుకోవడంతో ఆయనను యూఎన్ శాశ్వత ప్రతినిధిగా నియమించాలని కేంద్రం నిర్ణయించింది

# నైపుణ్యాభివృద్ధి కళాశాలలు

≫ చట్టం తీసుకుని వచ్చామన్నారు. సృజనాత్మక రంగంలో రాష్ట్రీయ, జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో రాణించడానికి అవకాశం పెరుగుతుందన్నారు.సింగపూర్ పాలిటెక్నిక్,జీఐజెడ్,వాన్ హల్ లారెన్‌స్టెన్ యూనివర్శిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్,డిపార్టుమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ భాగస్వామ్యాన్ని తీసుకున్నట్లు వివరించారు.మరో 23 ప్రఖ్యాత సంస్థల భాగస్వామ్యం వారితో ఎంఓయూలకు సిద్ధమయ్యామన్నారు.మరో 35 సంస్థలతో చర్చలు నడుస్తున్నాయని అధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సవివరంగా తెలిపారు.ల్యాబ్ ఏర్పాట్లు, పాఠ్యప్రణాళికలో వీరి సహకారం తీసుకుంటున్నామన్నారు. ఎంఓయూలకు సిద్ధమైన వాటిలో డెల్, హెచ్‌పీ,టిసిఎస్,ఐబీఎం,బియోకాన్,టాటా తదితర కంపెనీలు ఉన్నాయన్నారు.వ్యవసాయంలో ఉపయోగించే యంత్రాల వినియోగం,వాటి మరమ్మత్తులపైన శిక్షణ ఇవ్వాలని సిఎం వైఎస్ జగన్ అధికారులను ఆదేశించారు. సమాచార శాఖ,సీఎంవో అధికార వర్గాలుఈ విషయమై కీలక సమాచారాన్ని అందిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మన యువతను తీర్చిదిద్దాలని సిఎం జగన్ ప్రయత్నిస్తున్నారు.పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటికే సిఎం జగన్మోహనరెడ్డి ప్రకటించిన క్రమంలో నూతన పారి శ్రామిక విధానాన్ని అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగానే ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత,పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలో ఉంచు కుని రూపొందించామన్నారు.ప్రస్తుతం వున్న పరిశ్రమలు మరింత మెరుగ్గా నడిచే విధంగా చేయడంతో పాటు, విదేశీ పెట్టుబడుల ఆకర్షణ దిశగా కేంద్రీకరించి కార్యచరణ ప్రణాళికను అమలు చేయనున్నట్లు అధికారులకు సీఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.గతంలో వారందించిన సమగ్ర నివేదికలకు అనుగుణంగా కార్యచరణ ఉండాలని తెలిపారు.మౌలిక సదుపాయాలు,నైపుణాభివృద్ధి రంగాల్లో కీలక చర్యల ద్వారా పారిశ్రామిక ప్రగతికి తోడ్పాటును అందించే విధంగా చర్యలు చేపడతామని తెలిపారు,పరిశ్రమల స్థాపనలో ఉన్న కాలాన్ని తగ్గించడం,అందు కోసం మౌలిక సదుపాయాలను వృద్ధి చేయడం.,వెనుకబడిన వర్గాల సామాజికాభివృద్ధికి ప్రత్యేక చర యలను చేపట్టే విధంగా పలు అంశాలు పారిశ్రామిక పాలసీలో అంతర్భాగంగా ఉన్నట్లు అధికారులు సీఎం జగన్‌కు చెప్పారు.ఉత్తమ మానవ వనరులను,పరిశ్రమలకు అందించడంలోను, పారిశ్రామికాభివృద్ధి దిశలో ఈ కాలేజీలు కీలక పాత్ర వహిస్తాయన్నారు. స్కిల్‌డెవలప్‌మెంటు కళాశాల్లో కోర్సులు, పాఠ్యప్రణాళిక తయారీ విషయంలో ఒక నిర్దిష్ట కార్యచరణ ఉండాలన్నారు.ఎ.వివిధ రకాల కోర్సులకు సంబంధించిన పాఠ్యప్రణాళికను సిద్ధం చేసినట్లు చెప్పారు.ఫినిషింగ్ స్కిల్ కోర్సులు, ప్రత్యామ్నయ ఉపాధి కోరు ్సలు ఉన్నాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.మొత్తంగా 162 కోర్సులకిపైగా అమలులోకి తీసుకుని రావడం ద్వారా కాలేజీల్లో నైపుణ్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందులో 127 కోర్సుల్లో ఫినిషింగ్ స్కిల్స్,35 ప్రత్యామ్నాయ ఉపాధికోర్సులు ఉన్నట్లు తెలిపారు. పరిశ్రమల అవసరాలపై సర్వే చేసి దాని ప్రకారం కోర్సులను నిర్ణయించామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి అధికారులు తెలిపారు..మన రాష్ట్రంలో అపార మానవ వనరులున్నాయన్నారు. వివిధరంగాల్లో ఈ వనరులను వినియోగించుకునే దిశలో నిర్మాణతకంగా కార్యచరణ చేపట్టామన్నారు. స్థానికంగా మానవ వనరుల వినియోగాన్ని అధికంగా వినియోగించడం వలన రాష్ట్రం సాంకేతిక రంగంలో అంతర్జాతీయంగా రాణిస్తుందని సిఎం జగనో ్మహనరెడ్డి అభిప్రాయ పడుతున్నారు.అందుకు అనుగుణంగానే ఆయన అధికారులకు కీలకాదేశాలను జారీ చేస్తూ స్కిల్,కమ్యూనికేషన్ టెక్నిక్స్‌కు సంబంధించి చదువు పూర్తి చేసుకుని బయటకు వచ్చిన ప్రత్యేకంగా శిక్షణ తీసుకునే పనిలేకుండా,డిగ్రీలో లక్ష్య పాఠ్యాంశాలకు అనుగుణంగా విద్యార్ధి అవసరమైన విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి వీలు చిక్కుతుందన్నారు.ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశలో అన్ని అవకాశాలను అందిపుచ్చుకుంటుందన్నారు.ఇందులో భాగంగానే ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగ సమస్యను తీర్చడంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. ముఖ్యంగా మహిళా సాధికారిత, గ్రామీణ యువతకు స్థానికంగా ఉద్యోగాలందించే మరింత చొరవ చూపడానికి తగ్గ కార్యాచరణలో ఐఎస్‌బీ భాగస్వామ్యంతో ఎమ్ఎన్‌సీ కంపెనీలను ఏపీకి తీసుకువచ్చి నిరుద్యోగసమస్యను తీర్చడంపై ప్రత్యేకశ్రద్ధ వహిస్తామన్నారు. పాఠ్య ప్రణాళిక తయారీలో నాలుగు అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం తీసుకున్నామని తెలిపారు.



ముంబై-గోవా హైవే మార్గంలో కుప్పకూలిన ఫ్లైఓవర్

# మహారాష్ట్రలో తప్పిన ప్రమాదం

## కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్

**ముంబై, అక్టోబరు 16:** మహారాష్ట్రలో నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ కుప్పకూలింది. ముంబయి, గోవా హైవే మార్గంలోని రత్నగిరి జిల్లాలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని సమాచారం. నిర్మాణంలో ఉన్న ఈ ఫ్లైఓవర్‌కు పగుళ్ల రావడంతోనే ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ముంబయి, గోవా జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మహా రాష్ట్ర రత్నగిరి జిల్లాలోని చిప్లణ్ నగరంలో ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్నారు. ఈ క్రమంలో బ్రిడ్జికి ఓ చోట పగుళ్ల వచ్చినట్లు సోమవారం ఉదయం గుర్తించారు. దాంతో చుట్టుపక్కల ప్రాంతాన్ని బారికేడ్లతో మూసివేసిన అధికారులు అటువైపు ఎవరూ వెళ్లకుండా పోలీసు సిబ్బందిని మోహరించారు.

ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం బ్రిడ్జి ఒక్కసారిగా కుప్పకూలింది. దాంతో చుట్టుపక్కల రోడ్లపై ఉన్న ప్రజలు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంతో ఎవరికీ గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. బ్రిడ్జి కుప్పకూలుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

# సిఐడి విచారణలో లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్

**విజయవాడ.అక్టోబరు16, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ స్కామ్ కేసులో నారా లోకేష్ సన్నిహితుడు తాడేపల్లిలో సిటక్ష్(సిఐడి) కార్యాలయానికి బుధవారం హాజరయ్యారు.ఈ కేసులో రాజేష్‌పై పలు ఆరోపణలు వచ్చాయి,ఆయన ఒక రకంగా అజ్ఞాతంలోకి వెళ్లారు.ఈ క్రమంలో తనను అరెస్ట్ చేస్తారనే ఆందోళనతో ముందస్తు బెయిల్ కోరుతూ ఆయన ఇటీవల హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. నిధుల మళ్లింపులో తన ప్రమేయం ఉన్నట్లు సిఐడి ఎడిజి మీడియా వద్ద వ్యాఖ్యానించారని కిలారు తన ముందస్తు బెయిల్ పిటిషన్‌లో కోరారు. ఈ సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. కిలారు రాజేష్‌ను నిందితునిగా చేర్చలేదని స్పష్టం చేసారు. ఆయన అనుమానాలు ఉన్నాయన్నారు. అందుకు ఆధారాలు లభించి,ఆయనను నిందితుని చేర్చాల్సిన పరిస్తితి ఉంటే 41 సీఆర్పీసీ పరిధిలో నోటీసు ఇస్తామన్నారు. సిఐడి వాదనలు విన్న తరువాత ఈ కేసులో అరెస్ట్ లేనప్పుడు ముందస్తు బెయిల్ ఏమిటీ అని ప్రశ్నించింది.ఈ పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని కేసు మూసివేసింది.కిలారు రాజేష్ ప్రస్తుతం సీఐడీ విచారణలో ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 17-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
తదియ రా.1.26, విశాఖ రా.8.31
వ.రా.12.36-2.14,
దు.ఉ.8.21-9.08, 2)
రా.10.39-11.29, చిత్ర కార్తె
శుభసమయం ఉ.6.30-7.18
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** పనులలో జాప్యం జరిగినా చివరకి పూర్తి చేస్తారు. దూరప్రయాణాలు లాభిస్తాయి.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

**మిథునం :** ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

**కర్కాటకం :** భూవివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. ప్రముఖులతో పరిచయాలు.

**సింహం :** ఆర్థిక ఇబ్బందులు ఎదురైన అధిగమిస్తారు. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి.

**తుల :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుతుంది. సంఘ సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు :** వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు ఎదురైన సన్నిహితుల సాయం అందుకుంటారు.

**మకరం :** రుణవత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. ఉద్యోగాలలో స్థానమార్పులు వుంటాయి.

**కుంభం :** సంతానసనాకు నూతన ప్రయత్నాలలో విజయం సాధిస్తారు. సోదరుల నుండి ధనలాభం.

**మీనం :** ఉద్యోగాలలో ఆటుపోట్లు ఎదురైన అధిగమిస్తారు. వ్యాపారంలో స్వల్ప లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు తప్పించుకోవడం కుదరదు

## కుప్పం నుంచి బాబు పోటీ చేస్తారనే నమ్మకం లేదు

## సిఎం జగన్ పాలనలో సుఖశాంతులతో ప్రజలు: చిత్తూరు ఎంపి రెడ్డప్ప



మీడియా సమావేశంలో ప్రసంగిస్తున్న చిత్తూరు ఎంపి రెడ్డెప్ప

**కుప్పం, అక్టోబరు 16 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజల్లో సింపతీ (సానుభూతి) రాదని తప్పు చేసిన వారు చట్టాలనుంచి తప్పించుకోవడం కుదరదని స్కిల్ కేసులో అడ్డంగా దొరికిపోయారని చిత్తూరు ఎంపి రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కుప్పం నుంచి వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు పోటీచేస్తారనే నమ్మకం తమకు లేదన్నారు. చంద్రబాబు ప్రజల డబ్బు దోచుకున్నారని అయితే చంద్రబాబు అరెస్ట్‌తో దేశం నేతలు ప్రజల్ని మభ్య పెట్టాలని చూస్తున్నారని వారివి వికృతచేష్టలు అని పేర్కొన్నారు. కోర్టు ఉత్తర్వులను ఎవరైనా పాటించాల్సిందేనన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉన్నారన్నారు. నాలుగున్నర ఏళ్లలో దేశం శ్రేణులే వైకాపాను ఇబ్బంది పెట్టాలని చూశారన్నారు. వచ్చే ఎన్నిలు పేదలు, పెత్తందార్ల మధ్య జరిగేవన్నారు. తెలుగుదేశంతో యుద్ధానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యకర్తలు, నేతలు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారంకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యకర్తలు లేనిదే పార్టీ లేదని, కార్యకర్తల సంతోషం కోసం సిఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్, ఎమ్మెల్సీ డా॥ సిపాయి సుబ్రమణ్యం, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, రెడ్డెప్ప పాల్గొన్నారు.

## అవినీతి పరుని నీతిమంతునిగా నిరూపించేందుకు విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి - సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఒక అవినీతి పరుడిని నీతివంతునిగా నిరూపించేందుకు టిడిపితో కలిసి జనసేన.సిపిఐ. సిపిఎం పక్షాలు తప్పుడు ప్రచారం చేస్తోందని వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ బహిరంగంగా,బరితెగించి రూ.370కోట్లు బయటకు పంపించి హవాల ద్వారా చంద్రబాబు తీసుకున్నారన్నారు. కోర్టులో ఈ అంశంపై ఫైట్ చేసి నిర్ధోషిగా నిరూపించుకోవాలన్నారు.మరో వైపు ప్రజా కోర్టులో తన నిర్ధోషత్వాన్ని నిరూపించుకోవాలన్నారు. త్వరలోనే ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు. విచారణకు రాకుండా తప్పించుకొని జనంలోకి వెళ్లి 73 ఏళ్ల వయస్సులో నన్ను అరెస్ట్ చేసారని దొంగ ఏడుపులు ఏడ్చి సానుభూతి పొందాలని చేసారన్నారు. నిలువు దోపిడిచేసి, అడ్డంగా రాష్ట్ర ఖజానాను దోచుకున్నారు. వీళ్ల ఏప్రయత్నాలు చేసినా, జాకీలు పెట్టి లేపినా కూడా పైకి లేవలేకపోతున్నారు. అసలైన కొడుకే ఢిల్లీలో కూర్చుంటున్నారు. టిడిపి నాయకులు ఎవరు కూడా బయటకు రాలేకపోతున్నారు. దోషిఅన్నది జనానికి తెలిసిందన్నారు. చంద్రబాబు అవినీతి విషయంలో చట్టం తన పని చూసుకుంటుందన్నారు.పొద్దున లేస్తే వాళ్లు అవినీతి పరులంటూ మాట్లాడే కొందరు విపక్ష నేతలు చంద్రబాబు అవినీతి బహిర్గతమైన ఎందుకు సమర్ది స్తున్నాయన్నారు.ఒకప్పుడు ఇవే రాజకీయ పక్షాలు చంద్రబాబు అవినీతిపై దుమ్మెత్తి వేసిన విషయం మరచిపోయయా అని ప్రశ్నించారు.కోర్టు పరిదిలోని అంశాలు వీరేందుకు ప్రభుత్వానికి ఆపాదిస్తున్నారన్నారు. చంద్రబాబును ఈపక్షాలుఎందుకు సమర్ది స్తున్నాయి,ఈ పక్షాలు చంద్రబాబు అవినీతి పరుడు కాదని నిరూపించగలవా? అని ప్రశ్నించారు.

## పంచభూతాలను సక్రమంగా వినియోగించుకోవాలి

### ఆచార్య కుటుంబశాస్త్రి



**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** పంచభూతాలైన నేల,నింగి, నీరు,అగ్ని,గాలిని సక్రమంగా వినియోగించుకోవాలని వేదాలు ఘోషిస్తున్నాయని గుజరాత్‌లోని సోమనాధ్ యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య వెంపటి కుటుంబశాస్త్రి తెలిపారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం నాదనీరాజనం వేదికపై నిర్వహిస్తున్న శ్రీనివాస వేద విద్వత్ సదస్సులో ఆయన మాట్లాడుతూ పంచభూతాలే ప్రకృతికి మూలమని, వీటిని రక్షించుకోవాలని సూచించారు. మానవజీవన వికాసానికి అవసరమైన అన్ని వియాలను మన పూర్వీకులు వేదాల ద్వారా అందించారని తెలిపారు. వేదవిజ్ఞానాన్ని భావితరాలకు అందించేందుకు టిటిడి వేదవిద్వత్ సదస్సు నిర్వహించడం ఆనందనీయమన్నారు. ముందుకుగా వేదపండితులు నాలుగు వేదాల్లోని వేదాలను పారాయణం చేశారు.

## నేటి నుంచి జన్మభూమి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 16 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం దక్షిణమధ్య రైల్వే (రద్దుచేసిన) విశాఖపట్నం- లింగంపల్లి- విశాఖపట్నంల మధ్య తిరిగే జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులతోపాటు విశాఖ పట్నం- మచిలీపట్నం-విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి నుంచి పునరుద్ధరిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12805 జన్మభూమి సూపర్ పాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 17 మంగళవారం నుంచి, లింగంపల్లి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12806 జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును ఈ నెల 18 బుధవారం పున:ప్రారంభం కానున్నాయి. అలాగే మచిలీపట్నం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 17219 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 17 మంగళవారం నుంచి, విశాఖపట్నం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17220 ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 18 బుధవారం నుంచి పునరుద్ధరించామని అన్నారు.

## ఆకట్టుకుంటున్న జ్ఞానమ్మ బొమ్మల కొలువు

### కిట కిట లాడుతున్న అమ్మవారి ఆలయాలు

### ఆలంకరణలతో ఆకట్టుకుంటున్న అమ్మవార్లు



**శ్రీకాళహస్తి, అక్టోబరు 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా సంబరాలు మిన్నుముట్టుతున్నాయి. చక్కటి అలంకరణలతో భక్తులను అకట్టుకుంటున్నాయి. ఆదివారం నుంచి దసరా సంబరాలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం నుంచి పట్టణంలోనూ చుట్టుపక్కల ఉన్న ఆలయాల్లో మహిళా భక్తుల తాకిడి అధికంగా ఉంది. అంతేకాక ఇటీవల కాలంలో మహిళలు ఓంశక్తి మాల ధరించి నిత్యపూజల్లో పునీతమౌతున్నారు.

**ఆకట్టుకుంటున్న బొమ్మల కొలువు**

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ,అనుబంధ ఆలయాల్లో దసరాఉత్సవాలు ఘనంగానిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఆలయంలోని దేవేరి జ్ఞాన ప్రసూనాంబ ఆలయానికి ఎదురుగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు.ఇందుకుగాను ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు.ఇందులో బొమ్మలను ఏర్పాటు చేశారు. రక రకాల బొమ్మలను ఏర్పాటు చేశారు. చక్కటి విద్యుత్ దీపాలంకరణ జరిపారు.అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాల్లో పూజలు వెలువెత్తుతున్నాయి. జగన్మాత ఆదిపరాశక్తి, ఏడు గంగమ్మల అమ్మవారు బుధవారం చంద్రఘంటాదేవి అలంకారంతో దర్శనం ఏర్పాటు చేసారు. ఉదయం నుంచి అమ్మవారి ఆలయాల్లో మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు నిర్వహించుకుంటున్నారు.అలంకారాల్లో ఒక ఆలయం మించి మరో ఆలయంలో అలంకారాలు నిర్వహిస్తున్నారు.

**కనకాచలంపై ప్రత్యేకాకర్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న కనకాచలంపై దుర్గమ్మ ఆలయంలో పూజలు ప్రత్యేక ఆకర్షణగా రూపొందిస్తున్నారు. మహిళా భక్తులకు సంబంధించి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఏ రోజు కా రోజు అలంకారాలు నిర్వహిస్తూ ఆకట్టుకుంటున్నారు. కాగా మహిళా భక్తులు కొండపైకి వెళ్ళటానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.మెట్లకు కూలింగ్ పెయింట్ చేయించారు. ఇక కొండపైకి వెళ్ళటానికి ఇబ్బంది పడే భక్తుల కోసం కొండ కింద కృష్ణారెడ్డి మండపంలో అమ్మవారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసారు.ఇక శ్రీకాళహస్తిలోని కొత్తపేటలోని శీతలాంబ ఆలయంలో పూజలు నిర్వహించారు. అలాగే సాంస్కృతిక వేదికను ఏర్పాటు చేసారు.

## అమరావతి అసైన్డ్ భూముల కేసు రీఓపెన్ చేసిన హైకోర్టు



**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి అసైన్డ్ ల్యాండుల కేసులో చంద్రబాబుపై నేరాభియోగం ఉన్న కేసును రీఓపెన్ చేయాలని ఏపీ హైకోర్టు నిర్ణయించింది.ఈ కేసులో ఇప్పటికే విచారణ పూర్తయింది.ఈ కేసుపై ఏపీ హైకోర్టు తీర్పును ఇచ్చేందుకు సిద్దమవుతుంది. ఈ నేపథ్యంలో అత్యంత కీలకమైన సాక్ష్యాధారాలు ఉన్నాయని సీఐడీ హైకోర్టులో పిటిషన్ వేసింది. కొత్త ఆధారాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరింది.,కొన్ని ఆడియోలు ఈ కేసుకు సంబంధించి ఉన్నాయని వివరించింది.వాటిని మంగళవారం కోర్టుకు అందజేస్తామని స్పష్టం చేసింది.కేసును తిరిగి తెరవడానికి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, కౌంటర్ దాఖలు చేయాలని చంద్రబాబు తరపు న్యాయవాదులను ఎపి హైకోర్టు కోరింది. విచారణను నవంబర్1కి వాయిదా వేసింది. అమరావతిలో రాజధాని ఏర్పాటుకు ముందుగానే వ్యూహరచన చేసి,చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు,అనుచరులు భారీ భూములు సేకరించారని అభియోగం,అసైన్డ్ భూములను నిబంధనలను అనుగుణంగా స్వాధీనం చేసుకున్నారనే అభియోగాలు ఉన్నాయి.గతంలో ఎపి హైకోర్టు ఈ కేసును మూసివేసినా,, సిఐడి ఆధారాలు అప్పగించడంతో తిరిగి విచారణకు ఆదేశించింది.

## తెలంగాణాలో మూడోసారి కెసిఆర్ అఖండవిజయం సాధిస్తారు

### - తెలంగాణ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా కెసిఆర్ మూడోసారి అఖండవిజయం సాధించి ప్రభుత్వం అధికారంలోకి రావాలని, ఆయన అడుగుజాడల్లో తాము పనిచేసేందుకు మళ్లీ అవకాశం కల్పించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెంటనడిచామని, రాష్ట్ర పునర్నిర్మాణంలో ఆయన అడుగుజాడల్లో నడుస్తున్నామనిఅన్నారు. భవిష్యత్తులోనూ వారితో కలసి పనిచేసే అవకాశం కల్పించాలని భగవంతుడ్ని ప్రార్థించినట్లు గౌడ్ తెలిపారు. తెలంగాణాలో జరగనున్న ఎన్నికలకు సంబంధించి కెసిఆర్ చేతుల మీదుగా బి.ఫారమ్ అందుకున్న తరువాత తొలిసారిగా తిరుమలకు వచ్చానన్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని సోమవారం ఉదయం దర్శించుకున్నట్లు చెప్పారు. తనకెంతో ఆనందంగా ఉందని, మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని జోస్యం చెప్పారు. ఉదయం విఐపి బ్రేక్ సమయంలో ఆలయంలోనికి చేరుకున్న ఆయన స్వామివారిని దర్శించుకుని వేదాశీర్వచనం అందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం తిరుమలలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు.



## చిన్నశేషవాహనంలో ఆధ్యాత్మిక గ్రంథాలు ఆవిష్కరణ

**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం పలువురు ఆధ్యాత్మిక వేత్తలు రచించిన మూడు గ్రందాలను ఆవిష్కరించారు.వైద్యం వేంకటేశ్వరాచార్యులు రచించిన ప్రబంధరాజ వేంకటేశ్వర విజయ విలాసం, అంబికా అనంత్ రచించిన అంబ్రోసియల్ గ్లోరీ ఆఫ్ తిరుమల, తిరుమల లీలామృతం, చివుకుల రమాకాంత్‌శర్మ రచించిన మహర్షులు లోకోపకార వ్రతం గ్రంధాలను టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, రచయితలు ఆవిష్కరించారు.

## భక్తురాలిలో భగవంతుడ్ని వీక్షించిన కానిస్టేబుల్

### -సేవాభావంతో మానవత్వం చాటుకుని..



**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగానే ఎక్కడైనా బందోబస్తు విధుల్లో ఉండే పోలీసులు వారిపని వారుచేసుకెళ్ళడం గమనిస్తుంటాం. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలలో జరుగుతున్న వెంకన్న నవరాత్రి బ్రహ్మోత్సవాల బందోబస్తుకు వచ్చిన పోలీసులు తమవంతుగా సేవచేసి మానవత్వం చాటుకుంటున్నారు. ఇందుకు నిదర్శనంగా సోమవారం ఉదయం తిరుమలలో జరిగిన చిన్నశేషవాహనంసేవ రోజు ఆలయం వద్దకు చేరుకునేందుకు ఒక వృద్ధురాలు(60)రాంభగీచా బస్టాండు వద్ద చేతిలోని లగేజీసంచిని మోయలేక మోసుకుంటూ వస్తోంది. అక్కడే విధుల్లో ఉన్న బాపట్ల జిల్లా సుండూరు పోలీసుస్టేషన్ కానిస్టేబుల్ రాజశేఖర్ ఆమెను గమనించాడు. వెంటనే బ్రహ్మోత్సవాల్లో సేవాభావం, భక్తుల్లో భగవంతుడ్ని చూస్తూ సేవచేయాలని హితవు చేసిన తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డి సూక్తులు ప్రతిధ్వనించాయి. వెంటనే తనున్న చోటునుండి ముందుకు కదిలి వృద్ధురాలి లగేజీసంచిని తీసుకుని మరో చేత్తో ఆమె చేయిపట్టుకుని జాగ్రత్తగా ఆమె చేరాల్సిన చోటుకు చేర్చాడు. దీన్ని గమనించిన పలువురు శ్రీవారి భక్తులు,శ్రీవారి సేవకులు, తోటి పోలీసులు, స్థానికులు కానిస్టేబుల్ రాజశేఖర్ ఉదారస్వభావాన్ని అభినందించారు. ఈ విషయం తెలుసుకున్న తిరుపతి జిల్లా ఎస్‌పి పరమేశ్వర రెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుమల 1టౌన్ సిఐ పి.జగన్మోహన్‌రెడ్డి కానిస్టేబుల్‌ను ఆదర్శంగా తీసుకుని మిగిలిన పోలీసులు మానవతాదృక్పధంతో శ్రీవారి భక్తులకు సేవచేయాలని కోరారు. ఇదీ దేవుడిచ్చిన అవకాశంగా భావిస్తున్నానని, స్వామివారి పిలుపుమేరకు వృద్ధురాలికి తనవంతుగా సాయం అందించానని కానిస్టేబుల్ రాజశేఖర్ తెలిపారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలు



ఐదుతలల చిన్నశేషునిపై మలయప్ప కటాక్షం


## బద్రీనారాయణుడి అలంకారంలో శేషాద్రివాసుడు

### -చిన్నశేషవాహనంపై అభయం

**తిరుమల,అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువే కలియుగంలో శ్రీవేంకటేశ్వరుడుగా భక్తులను కటాక్షిస్తున్నాడనంలో ఎలాంటి సందేహం లేదు. అందుకు తార్కాణంగా శేషాచలం కొండల్లోని తిరుమలగిరుల్లో అంగరంగవైభవంగా మొదలైన శ్రీనివాసుడి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు సోమవారం ఉదయం బద్రీనారాయణుడి అలంకారంలో శంఖుచక్రాలతో యోగముద్రలో ఐదుతలల చిన్నశేషునిపై వేంచేపుచేశారు. తిరుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించాడు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. చిన్నశేషునిపై కొలువుదీరిన స్వామివారిని దర్శిస్తే కుటుంబ శ్రేయస్సుతో బాటు కుండలీనీయోగ సిద్ధిఫలం లభిస్తుంది. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తెలంగాణామంత్రి శ్రీనివాస్ గౌడ్, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## వీణాపాణిగా వెంకన్న

### హంసవాహనంపై దేవదేవుడు



**తిరుమల, అక్టోబరు 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరునికి జరుగుతున్న నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రాత్రి చదువుల తల్లిగా శ్రీనివాసుడు అలంకారంలో వీణాపాణిగా సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. హంస అనేపదానికి అనేక అర్థాలున్నాయి. శ్రీనివాసుడు హంసవాహనంపై ఊరేగడం ఆనందదాయకం. మానససరోవరంలో హంసలు విహరిస్తాయి. పరమాత్మ యోగి పుంగవుల మనస్సరస్సులలోవిహరిస్తారు. హంస స్వరూపుడైన దేవదేవుడు వీణాపాణిగా రాత్రి 7 గంటల నుండి 9గంటల వరకు తిరువీధులలో విహరిస్తూ భక్తులనుకటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి,టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు, టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ పేష్కార్ శ్రీహరి, ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, విఎస్ఒలు గిరిధర్, బాలిరెడ్డి, ఆలయ ఏవిఎస్ఒ మనోహర్,అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

### బ్రహ్మోత్సవాల్లో తొలిసారిగా

## వెహికల్ పాస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అప్లికేషన్

### ఒకే సంస్థ, ఒకే వెబ్‌సైట్, ఒకే మొబైల్‌యాప్



**తిరుమల,అక్టోబరు 16ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఇదివరకు ఎన్నడూలేనంతగా తొలిసారిగా వెహికల్ పాస్ మేనేజ్‌మెంట్ సిస్టస్ అప్లికేషన్ రూపొందించి తిరుపతి శివారుప్రాంతాల్లో వాహనాలకు పాస్‌లు మంజూరుచేశామని టిటిడి ఐటి జిఎం సందీప్‌రెడ్డి తెలిపారు. దీనిద్వారా తిరుమలలో వాహనాల రద్దీ పెరిగినపుడు విజిలెన్స్ అధికారులు తిరుపతిలోనే పార్కింగ్ వసతి కల్పించారని అన్నారు. బ్రహ్మోత్సవాల వాహనసేవలను సోషల్ మీడియాద్వారా ప్రత్యక్షప్రసారం చేస్తున్నామన్నారు. నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం ఉదయం తిరుమలలోని రాంభగీచా విశ్రాంతి గృహంలో ఉన్న మీడియాసెంటర్‌లో టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఏపిఆర్ఒ పి.నీలిమ, టిటిడి ఐటి మేనేజర్లు నాదముని,నాగరాజరెడ్డితో కలసి ఐటి జిఎం సందీప్‌రెడ్డి పలు అంశాలను వివరించారు.టిటిడి ఐటి విభాగం ఎప్పటికప్పుడు ఆధునికత సాంకేతికతను అందిపుచ్చుకుని సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లను రూపొందించడం ద్వారా శ్రీవారి భక్తులకు దర్శనం ,ఆర్జితసేవలు, గదులు, లడ్డూప్రసాదం తదితర సేవలను వేగంగా, పారదర్శకంగా అందిస్తోందన్నారు. ఒకేసంస్థ, ఒకే వెబ్‌సైట్, ఒకే మొబైల్‌యాప్ అనే నినాదం మేరకు వెబ్‌సైట్ పేరును "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"గా మార్చామని వెల్లడించారు. తద్వారా టిటిడికి సొంతంగా ట్రేడ్‌మార్క్ ఉంటుందని, నకిలీ వెబ్‌సైట్లను నియంత్రించే అవకాశం లభిస్తుందని అన్నారు.

2021వ సంవత్సరం నుండి టిటిడి వెబ్‌ఐట్, యాప్‌క్లౌడ్‌కు మారా యని, అప్పటినుంచి వేగవంతంగా దర్శన టిక్కెట్లు, దర్శన ఆర్జిత సేవలు, గదుల బుకింగ్ జరుగుతోం దన్నారు. తిరుపతిలో సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తున్నామని, తిరుమలలో పారదర్శకంగా గదులు కేటాయింపుకు ముఖగుర్తింపు ఆధారిత సాంకేతికతను అమలుచేస్తున్నామన్నారు. ఆర్జిత సేవల ఆన్‌లైన్ లక్కీడిప్ తోబాటు తిరుమలలోని సిఆర్ఒ కార్యాలయంలో ఆఫ్‌లైన్ ఎలక్ట్రానిక్ లక్కీడిప్ అమలుచేస్తున్నామని తెలిపారు. స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో హాస్పిటల్ మేనేజ్‌మెంట్ అప్లికేషన్ ద్వారా మెరుగైన పాలన జరుగుతోందన్నారు. టిటిడి ఉద్యోగుల ఇళ్లస్థలాలకు సంబంధించి డిప్‌ను ఎలక్ట్రానిక్ పద్ధతిలో పారదర్శకంగా నిర్వహించామని ఐటి జిఎం సందీప్ తెలిపారు.

వార్త

కీర్తి, గౌరవం పొందాలంటే
తక్కువగా, చక్కగా మాట్లాడాలి.
-ట్రెంచ్

# కప్పదాట్ల కట్టడెప్పుడు?

ఎప్పుడు సంపద కలిగిన అప్పుడు బంధువులు వత్తురది యెట్లన్నన్, దెప్పలుగా చెరువు నిండిన గప్పలు పది వేలు చేరు గదరా సుమతీ..ఏనాడో అన్నారు సుమతీ శతక కారుడు. ఆనాటి కాలమాన పరిస్థితుల్లో ఈ సంప్రదాయం ఉండేమోకానీ దానిని దృష్టిలో ఉంచుకునే సుమతీశతకకారుడు వ్యాఖ్యానించి ఉండవచ్చు. కానీ నేటి రాజకీయ పరిస్థితులకు అది అద్దంపడుతున్నది.ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఏ పార్టీకి ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ ఈ కప్పదాట్లను ప్రోత్సహిస్తున్నాయి. పార్టీ సిద్ధాంతాలను అంతకుముందు తాము చేసిన వాగ్దానాలను, ప్రజలకు చెప్పిన మాటలను వదలి రాత్రికిరాత్రే పార్టీలు మార్చివేస్తున్నారు. రానురాను ఈ సంస్కృతి పెరగడం ఆందోళన కలిగించే అంశం. ప్రజాస్వామ్యం ప్రశ్నార్థకంలో పడుతుందేమోననే అనుమానాలు కూడా ప్రజాస్వామ్యప్రియులు వ్యక్తం చేస్తున్నారు. పార్టీల ఫిరాయింపులను నిరోధించడానికి ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు పెట్టుకున్నా వీటన్నింటిని మించి ఎన్నికల సమయంలో పార్టీలపరంగా పసుపు బియ్యం ప్రమాణాలు, ఒట్లు పెట్టించుకున్నా శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు చట్టంలోని లొసుగులను ఆసరాగా చేసుకొని నైతిక విలువలకు తిలోదకాలిచ్చి పార్టీ ఫిరాయింపులు యధేచ్ఛగా జరుగుతున్నాయి. ఒకనాడు ఉత్తర భారతదేశంలోనే ఆయారం గయారంలకు సంప్రదాయం ఉండేది. ఇప్పుడు దక్షిణాదిలోని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఊపందుకున్నది. గతంలో లేదని కాదు. గతంలోనూ పార్టీలు మార్చారు. కానీ ఆనాడు సిద్ధాంత పరంగా విభేదాలు వచ్చినప్పుడు పార్టీలు మారేవారు. అంతేకాదు నైతిక విలువలతోపాటు ప్రజలకు ఏం చెప్పుకోవాలి? ఎలా తమను తాము సమర్థించుకోవాలి? అనే జంకు ఉండేది. అందుకే కార్యకర్తల సమావేశాన్ని విస్తృత స్థాయిలో ఏర్పాటుచేసి తాము ఎందుకు పార్టీ మార్చాల్సి వస్తుందో వివరంగా చెప్పి ఆ తర్వాతనే పార్టీ మారేవారు. ఇప్పుడు అవేమీ లేవు. పార్టీ మార్పులు ఒకటి, రెండు సందర్భాల్లో అర్థం చేసుకోవచ్చు. వ్రతం చెడినా ఫలితం దక్కిందంటారే ఫిరాయింపుల వల్ల అధికారం నిలబెట్టుకోవడమో లేక అధికార పీఠాన్ని దక్కించుకోవడమో అయితే కొంతవరకు ఆలోచించవచ్చు. అలాని న్యాయంగా, ధర్మంగా నైతికంగా కప్పదాట్లు సరైనవని సమర్థించలేం. ఏదో అంటారు చూడండి కొన్ని సందర్భాల్లో మాట తప్పినా, బాటతప్పినా పర్వాలేదంటారు. 'వారిజాక్షులందు వైవాహికములందు ప్రాణ విత్త మాన భంగమందు జగతి గోకులాగ్ర జన్మరక్షణమందు బొంకవచ్చు నఘము పొంద దధిప' అన్నారు. ఇదేదో ఇప్పటికిప్పుడు పుట్టుకువచ్చిందికాదు. ఆనాడు వామనుడు రూపంలో వచ్చిన విష్ణుమూర్తికి ఇచ్చిన మాట నిలబెట్టుకోవద్దని బలిచక్రవర్తి రాక్షసగురువు శుక్రాచార్యుడు చేసినహితబోధ ఇది. ఆయన ప్రాణాలు కాపాడేందుకు ఈ సడలింపులు ఇచ్చారు.అలాంటి కష్ట ఆపద పరిస్థితుల్లో కూడా బలి ఆ నీతిని పాటించలేదు. ఆయన అందుకే నేటికీ చిరస్మరణీయుడు అయ్యాడు.పోని కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అలాంటి ఆపద సమయంలో గీత దాటాడంటే కొంతవరకు అర్థంచేసుకోవచ్చు.కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. టిక్కెట్ రాలేదనో, పార్టీలోని తన ప్రత్యర్థికి టిక్కెట్ ఇచ్చారనో తదితర కారణాలతో గట్టు దాటుతున్నారు. పార్టీలు కూడా అలాంటి వారికి రెడ్ కార్పెట్‌తో స్వాగతం పలుకుతున్నాయి.కొందరికైతే ఒకటికాదు రెండు స్థానాల్లో టిక్కెట్లు ఇవ్వడానికి కూడా ముందుకు వస్తున్నాయి. దాంతో రాజకీయాలు కలగాపులగంగా మారిపోయాయి. ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో, ఎప్పుడు మారుతారో అంచనాలకు అందని పరిస్థితి.నేతలు పార్టీలు మారినంత మాత్రాన ప్రజలు వారితోపాటు మారిపోతారనుకోవడం పొరపాటేమోననిపిస్తున్నది. గతంలో ఈ విషయం ఎన్నోసార్లు రుజువైంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్ర తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో చీలి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో ఆనాడు ఆ పార్టీకి ఒక్క చెన్నారెడ్డి తప్ప పెద్ద నాయకుడు ఎవరూ లేరనే చెప్పొచ్చు.కొన్ని నియో జకవర్గాల్లో వెతికివెతికి బతిమాలి భంగపడి పార్టీ టిక్కెట్లు ఇచ్చినిలబెట్టారు.ఆనాటి ముఖ్యమంత్రి వెంగళరావు తోసహా మహామహానాయకులందరూ ఒకవైపు ఉండిపోయారు. ఎవరూ ఊహించని విధంగా ఆనాడు ఇందిరా కాంగ్రెస్ అఖండ విజయం సాధించింది. నాయకులవెంట ప్రజలులేరని ఆనాడు రుజువు అయింది. మళ్లీ తెలుగు దేశం ఆవిర్భవించినప్పుడు కూడా ఒక్క నాదెండ్ల భాస్కర్‌రావు తప్ప పేరుమోసిననాయకులెవరూ ఎన్టీఆర్‌తోలేరు.అది డ్రామా కంపెనీ అని ఎన్నికలతర్వాత మూసేస్తారని వ్యాఖ్యలు కూడా చేశారు.ఎవరి అంచనాలకు అందకుండా ఊహించని రీతిలో భారీ మెజార్టీతో తెలుగుదేశం అధికారంలోకి వచ్చింది. అంతెందుకు మొన్న తెలంగాణలో టిఆర్‌ఎస్ పార్టీకి కూడా ఆదిలో పెద్దనాయకత్వంలేదు. కానీ ప్రజలు పెద్దఎత్తున మద్దతు తెలిపారు. ఈ వాస్తవాలు గుర్తించాలి. పార్టీల ఫిరాయింపులపై అన్ని పార్టీల నేతలు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. ఒకవేళ పార్టీ మార్చాల్సిన పరిస్థితేవస్తే వారు ప్రాతినిధ్యం వహి స్తున్న నియోజకవర్గానికివెళ్లి ఎందుకు పార్టీ మార్చాల్సి వచ్చిందో వివరించి పదవికి రాజీనామాచేసి తాము చేరిన కొత్తపార్టీనుంచి పోటీచేసి సంప్రదాయాన్ని అమలు చేయాలి. ఇదేదో కొత్తదికాదు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలుచేసి చూపించిన సంప్రదాయం ఇది.అన్ని పార్టీలు అమలుకు శ్రీకారం చుడితేకానీ ఈ కప్పదాట్లు ఆగవు.అవసరమైతే చట్టాన్ని సవరించి మరింత కట్టుదిట్టం చేయాలి.అప్పుడే ప్రజాస్వామ్యానికి ఒక అర్థం ఉంటుంది.

భావాలు పెరిగే కొద్దీ మాటలు తగ్గుతాయి. విజ్ఞులు కాలాన్ని హరించడానికి గాక, దానిని కాపాడడానికే మాట్లాడుతారు.



బ్రూస్ బర్టన్

నిరుపేదల కష్టాలను చూచి ద్రవించే గుండె కలవాడే మహాత్ముడు. అది లేనివాడు దురాత్ముడు.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### మహిళల స్వావలంబనకు కృషిచేయాలి

ప్రపంచవ్యాప్తంగా ఉన్నజనాభాలో 75శాతం జనాభా గ్రామీణ ప్రాంతాల్లోనే నివసిస్తున్నారు.అందులో మహిళల శాతం ఎక్కువే. రెక్కాడితేకానీ డొక్కాడని బతుకులతో ఆర్థిక స్వావలంబన కోసం మగవారితోపాటు సమానంగా పొలం పనులకు, కూలీ పనులకు వెళ్లి వారితో ధీటుగా సంపాదిస్తూ మరలా ఇంటికి వచ్చిన తర్వాత కుటుంబ బాధ్యతల్లో భర్తతోపాటు మిగితా కుటుంబ సభ్యులకు అన్ని సమకూరుస్తూ రోజుకు 18 గంటలపాటునిర్విరామంగా పనిచేస్తున్నారు.వారికి తక్షణావసరాలైన ఆహారభద్రత, జీవిత భద్రత కల్పించకపోతే ఏపథకాలు వారికి ఆర్థిక స్వావలంబనను సమకూర్చలేవు.అనేక పథకాలతో ముందుకు వస్తున్న ప్రభుత్వాలు గ్రామీణ ప్రాంత మహిళలపై దృష్టి సారించి, మట్టిలో మణిక్యంలా చదువులేకపోయినా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించి మహిళా స్వావలంబన దిశగా పనిచేయాలి. మహిళా సాధికారతతోపాటు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

### సొంత దేశంలోనే పరాయితనం

**గాజాలో** ఇజ్రాయెల్ సాగిస్తున్న మారణకాండ దానిపై హమాస్ తీవ్రవాద సంస్థ సాగించిన అమానుష దాడి కన్నా వెయ్యిరెట్లు హీనంగాఉంది. వేలాది అమాయక పౌరుల్నివధిస్తూ, ఆవాసాల్ని మౌలిక సదుపాయాల్ని నేలమట్టం చేస్తూ కొనసాగుతోంది. ఇప్పుడు ఒక్క రోజులో గాజా ఉత్తర ప్రాంతం విడిచి, దక్షిణ ప్రాంతానికి పోయిప్రాణాలు దక్కించుకోవాల్సిందిగా పది లక్షల మంది ప్రజల్ని ఆదేశించింది. 350 కిలోమీటర్ల పరిధి కూడా లేని ఆ ప్రాంతంలో సగం మంది జనాభాను సగం భూభాగం నుండి కట్టుబట్టలతో ఖాళీచేయమని తాఖీదు ఇవ్వడం అత్యంత అమానవీయం.ఇది పెద్దమానవ విషాదంగా పరిణమించగలదని ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది.పాలస్తీనాకు సొంత దేశంలోనే సార్వభౌమత్యం లేని పరాయితనం భావం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### మేనిఫెస్టోలో అసైన్డ్ ల్యాండ్

**దళితులకు** ఇచ్చిన 1978లో భూములకు నేటికీ చట్టపరమైన యాజమాన్యపరమైన హక్కులులేవు.వాటిసమస్యలను పరిష్కారిస్తామని బిఆర్‌ఎస్ పార్టీఅధ్యక్షుడు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎన్నికల మేనిఫెస్టోలో అసైన్డ్ భూముల చట్టం వారికి హక్కుల గురించి హామీఇవ్వడం దళితుల కుటుంబాలకు చాలా ప్రయోజనకరం.దళిత కుటుంబాలు అసైన్డ్‌భూములను నమ్ముకుని రాష్ట్రంలో చాలా కుటుంబాలు ఉన్నాయి. .

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆందోళనలో ఆకలి కేకలు

**గ్లోబల్** హంగర్ ఇండెక్స్ 2023నివేదిక ప్రకారం దేశంలో ఆకలి కేకలు పెరిగిపోయాయి.125దేశాల ఆకలి సూచిలో భారతదేశం 111వస్థానంలో ఉన్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఆకలి సూచి ప్రకారం మూడేళ్ల క్రితం96వ ర్యాంకులో ఉన్న భారత్ మరుసటి యేడాది అది 101కి, ఆతర్వాతి యేడాది 107కి, తాజాగా 111వ స్థానానికి పరిమితమైనది. పోషకాహార లేమి, శారీరక ఎదుగుదల లోపాలు, శిశుమరణాలు ప్రాతిపదికగా సూచిలో ర్యాంకుల నిర్ధారణ జరుగుతుంది. వంద పాయింట్లు స్కేలులో జీరో అంటే అసలు ఆకలి బాధలు లేకపోవడం. వంద అంటే అత్యంత అధ్వాన్నమైన పరిస్థితి. ఈ స్కేలులో భారత్ 28.7 స్కోరు సాధించింది. 2000 సంవత్సరంలో ఈ స్కోరు 38.4 శాతంగా ఉన్నది. 2015 నుంచి ఆకలిపై పోరాటంలో దేశంలో పురోగతి లేదని ఫలితంగా ఈ పరిస్థితి ఏర్పడిందని వివరించింది. 2017లో పోషకాహార లోపంతో బాధపడేవారి సంఖ్య 7.5శాతం ఉండగా, 2022లో 9.2 శాతానికి పెరిగింది. ఈ గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి

**తెలుగురాష్ట్రాల్లో** విద్యాసంస్థలు,పాఠశాలలు,కళాశాలలకు దసరా సెలవులు రావడంతో ప్రయాణాలు మొదలయ్యాయి. పట్నం నుంచి పల్లెలకు, నగరాలకు సొంతుళ్లకు విద్యార్థులు, సామాన్య జనం వెళ్తున్నారు. అందులో భాగంగా టిఎస్, ఎపిఎస్ ఆర్టీసీ, ప్రైవేట్ ట్రావెల్స్ సేవలను వినియోగించుకుంటున్నారు. అయితే ఆర్టీసీ కంటే ఎక్కువ మొత్తంలో ప్రయాణ ఛార్జీలను ప్రైవేట్ దారులు దండుకుంటున్నారు. దీనికి కారణం సరిపడా బస్సులు ఏర్పాటు చేయకపోవడమని భావించాలి. దీనిని ఆయా రాష్ట్ర ప్రభుత్వాలరవాణాశాఖ కట్టడిచేయాలి.వీలైనన్ని ఎక్కువ బస్సులు తిప్పాలి. ప్రైవేట్ దోపిడీకి కళ్లెం వేయాలి. సౌకర్యవంతమైన సదుపాయాలుకల్పించి ఆర్టీసీలాభాల్లో నడిచేలా కృషి చేయాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### ఓటరు చేతిలో పార్టీల భవిష్యత్

**తెలంగాణ** శాసనసభ ఎన్నికలలో కెసిఆర్ ఓటమి ఖాయమైపోయిందని ఆయన అధికారంపోవడం ఖాయమేనని మరో మూడు నెలల తర్వాత తన ఫాంహౌస్‌లో రెస్ట్ తీసుకుంటూ శేషజీవితాన్ని గడపడం కూడా ఖాయమేనని కాంగ్రెస్, బిజెపి నాయకులు అంటున్నారు.గత ఎన్నికల్లోనూ ఇలానే అన్నారు. చివరకు ఏమయింది? వారికే ఓటమి ఖాయమయింది. పార్టీల భవిష్యత్తు ఓటరు చేతిలోఉంటుంది. ఓటరే తేల్చాలి.

-ఎం.రాజు, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పెరుగుతున్న పేదరికాన్ని నిర్మూలించలేరా?

*అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు.*



రామ కిష్టయ్య సంగనభట్ల

పేదరిక నిర్మూలన పేరిట ప్రత్యేకంగా యేటా ఒక రోజును కేటాయించి జరుపుకొంటూనే ఉన్నాం. అదే అక్టోబరు 17 అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినం. ప్రపంచవ్యాప్తంగా పేదరికంలో మగ్గుతున్న వారి స్థితిగతులను అర్థం చేసుకుని పేదరిక నిర్మూలన కోసం కృషి చేసేందుకు ఐక్యరాజ్య సమితి 1990 అక్టోబర్ 17న అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవం నిర్వహించాలని అధికారికంగా ప్రకటించింది. హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేది మహాత్మాగాంధీ మాట. దారిద్య్రం ఒక సామాజిక, ఆర్థిక సమస్య.ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం లేదా దారిద్య్రం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైన పని. పేదరిక నిర్మూలన సామాజిక పురోగతి కోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య,వైద్యం, రుణ సదుపాయం మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలించాలన్నది ఒకటి. కానీ ఆ గడువు పూర్తయ్యే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరుశాతం మంది అంతర్జాతీయ దారిద్య్ర రేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు. కొందరి గుప్పిట్లోనే సంపద దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపువారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8 శాతం చిన్నారులు దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచ అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు (దాదాపు రూ.135) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారి సంఖ్య 190 కోట్ల నుంచి 73.5 కోట్లకు తగ్గింది. అంటే 1990లో మొత్తం జనాభాలో 36 శాతం మంది పేదరికంలో ఉంటే 2015నాటికి అది పదిశాతానికి తగ్గింది.2015 నాటికి అసమానతల వల్ల వృద్ధిలో వెనుకబాటు, దారిద్య్ర నిర్మూలనలో సానుకూలంగా పెరిగేటట్లు చేయడం తొలి లక్ష్యం. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యా



లతో నిమిత్తం లేకుండా 2030 నాటికి ప్రపంచంలోని ప్రతి ఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. 2012లో అంతర్జాతీయంగా 90 కోట్ల మంది రోజుకు 1.90 డాలర్ల కంటే తక్కువ కోట్లకు పడిపోయింది. ఈ గణాంకాలు ఎలాఉన్నా దుర్భర దారిద్య్రం ప్రపంచ మానవాళిని దారుణంగా వేధిస్తోంది. 'క్రికెట్ న్యూస్' నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షల మంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది.పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ఇవాళ అంతర్జాతీయ దారిద్య్ర నిర్మూలన దినోత్సవం జరుపుకొంటున్నాం. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమి కొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి వెలివేతల నుంచి బాధా సర్పదుష్టలనూ విముక్తి కలిగించి అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే నినాదంగా పేదరిక నిర్మూలన దినోత్సవం జరుపుతున్నారు. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధంకాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపు ఈ నేపథ్యంలోనే అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి కేంద్రీకరించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. 2022 కల్లా రైతుల ఆదాయాలను సమయాల్లోనే కాదు పంటలు విరగపండిన సంవత్సరాల్లోనూ రైతులకు అరకొర ధరలైనా దక్కడం లేదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇకభారతీయ శ్రామికుల్లో 92 శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం.సాంకేతిక పరిజ్ఞానంవేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతరదేశాల్లో 50 శాతానికిపైగా మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారతదేశంలో వారిసంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకే రకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలుకనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు.విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు.స్వాతంత్ర్యం వచ్చి ఏడుదశాబ్దాలు దాటి ఇన్నేళ్లయినా రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశ జనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరువాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు.అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరా ఇస్తుంది. అదే సమయంలో పేదలకు సరైన ఉపాధి కల్పించడం ఎంతోముఖ్యం. ●

# అభద్రతా భావంలో మహిళలు!

రావుశ్రీ

చంద్రయాన్‌తో చందమామపై అడుగు పెట్టినామని సంబరాలు జరుపుకుంటున్న వేళ, మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ద్వారా సంతోషంగా ఉన్నా భారత్‌లో అబలలపై అత్యాచారాలతో నైతికంగా పతనం చెందుతున్న మాట వాస్తవమే అని అందరూ గ్రహించాలి. గత దశాబ్దకాలంగా నిర్భయ,ఉన్నావ్, కథువా,దిశ, హత్రీస్ సంఘటనలు మరవకముందే నేడు మధ్యప్రదేశ్‌లో చిన్నారిపై అఘాయిత్యం చూసి అందునా తన రక్షణ కోసం అంగలార్చిన ఆ అమ్మాయి పరిస్థితి చూస్తుంటే మానవత్వమా నీవెక్కడ అనే ప్రశ్న యావత్ దేశంలో మారుమోగింది. సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి.అసలు ఈ దేశానికి ఏమైంది?అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా బాలికలు, మహిళలు, చిన్నారులపై ఇటీవల జరుగుతున్న అఘాయిత్యాలు మానభంగాలు పట్ల సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ముక్కుపచ్చలారని చిన్నారులపై, పండు ముదుసలిపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయి. ఏమిటి ఈ విపరీత ప్రవర్తనలు, మానసిక రుగ్మతలు అందరూ ఆలోచన చేయాలి. ఇటువంటి అఘాయిత్యాల నివారణకు అడ్డుకట్ట వేయాలి. ఇటీవల కాలంలో మహిళలు బాలికలు చిన్నారులు ముదుసలిపై కూడా వావివరసలు, వయస్సుతో సంబంధం లేకుండా అఘాయిత్యాలకు పాల్పడటానికి ప్రధాన కారణం మద్యం, మత్తు పదార్థాలు, సామాజిక మాధ్యమాలు, కుటుంబ, ఆరోగ్యపరిస్థితులే కారణంగా కనపడుతున్నాయి. ఇటువంటి బాధితుల్లో ఎక్కువగా సమాజంలో అట్టడుగు వర్గాలకు చెందినవారు, మైనారిటీలు గిరిజనులు ఉండుట గమనార్హం. ముఖ్యంగా పిల్లల పెంపకంలో తల్లిదండ్రులు అజమాయిషీ కరవవుతోంది. దీంతో సెల్,స్నేహితులతో సామాజిక మాధ్యమాల్లో విహరిస్తూ, అశ్లీల చిత్రాలు చూడటం, హింసా ప్రవృత్తికి లోనవడం వలన మైనర్ బాలుడు నుంచి వృద్ధుడు వరకూ ఇటీవల జరిగిన అఘాయిత్యాల్లో నిందితులుగా నమోదు అవుతున్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందు




తున్న సంతోషం కంటే ఇటువంటి అమానుష ఘటనల ద్వారా నైతికంగా అధోగతికి దిగజారుతున్న విషయం అత్యంత బాధ కలిగిస్తున్న విషయం. గాంధీజీ కలలు కన్న ఆడది అర్ధరాత్రి, ఒంటరిగా నిర్భయంగా నడవాలి అని ఆశించిన మాట ఎలా వున్నా, ప్రస్తుతం దేశంలో పగలే నడవలేని స్థితిలో ఉండుట గమనార్హం. ముఖ్యంగా ఇటీవల కరోనా కాలంలో దేశవ్యాప్తంగా మహిళలు బాలికలపై జరిగినఅఘాయిత్యాలు అంతులేనివి. ఒక్క 2020లోనే దేశంలో రోజుకి సగటున 77 రేప్‌లు జరిగాయని గణాంకాలు చెబుతున్నాయి.కొన్నిలక్షల కేసులు నమోదు చేశారు. దేశ రాజధాని ఢిల్లీయే 'రేప్ క్యాపిటల్'గా మారుతూ ఆందోళన కలిగిస్తోంది. నిర్భయ, పోక్సో వంటి చట్టాలు దిశ పోలీసుస్టేషన్, షీటీం మహిళా పోలీసులు, దిశయాప్ వంటివి ఎన్నో ఉన్నా మహిళలకు రక్షణ భద్రత కల్పించలేకపోవడం బాధాకరం. దగ్గర బంధువులు, స్నేహితులు కొన్ని సందర్భాల్లో కన్నతండ్రే ఘాతుకాలకు దిగజారడం మన సమాజం ఎంతకు దిగజారుతున్నదో అందరూ గ్రహించాలి.ముఖ్యంగా పిల్లలపెంపకంలో తల్లిదండ్రులు టీచర్లపాత్రకీలకం అనిగ్రహించాలి.నైతిక, మానవీయ విలువలు నేర్పాలి. తల్లిదండ్రులు తమపిల్లలతో కలిసి రోజూ కొంత సమయం గడపాలి.పిల్లల స్నేహాలు అలవాట్లపై దృష్టి పెట్టాలి. సెల్‌ఫోన్లు వాడకం,వారుచూసే సామాజిక మాధ్యమాలు,ప్రోగ్రాంలు, యాప్‌లపై దృష్టిపెట్టాలి. అన్ని వయస్సుల వారు మద్యం, మత్తు పదార్థాలకు దూరంగాఉండాలి. ఈస్వయ నియంత్రణ, సత్ప్రవర్తన కలిగి ఉండాలి. సామాజిక బాధ్యత కలిగి ఉండాలి. ముఖ్యంగా మహిళలు బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.ప్రభుత్వాలు,పోలీసులు మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. అవగాహన కల్పించాలి. ముఖ్యంగా నగరాల్లో పట్టణాల్లో రాత్రిపూట గస్తీపెంచాలి. పబ్స్,పబ్లిక్ ప్లేస్‌లో నిఘావ్యవస్థను బలోపేతంచేయాలి.ఈవిధంగా ప్రజలు, తల్లిదండ్రులు,ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు, మీడియాకలిసి మహిళలు, బాలికలు భద్రతకై కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి. విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. వివిధ రకాల వివక్షతలను పారద్రోలాలి. అలాగే మహిళలు బాలికలు కూడా మరింత జాగ్రత్తలు తీసుకోవాలి. కొన్ని రక్షణవిద్యలు నేర్చుకోవాలి. మోసాలకు, ఆకర్షణలకు దూరంగా ఉండాలి. వ్యామోహాల్లో, మాయమాటల్లో పడరాదు. అప్పుడు మాత్రమే దేశంలో మహిళలకు భద్రత చేకూరుతుంది. ●

# తగ్గుతున్న నోటా ఓటు ప్రభావం



మేకిరి దామోదర్

ప్రజాస్వామ్య భారతదేశ పాలకులను ఎన్నుకునే విధానంలో ప్రజలందరికీ సమాన ఓటు హక్కును డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించారు. అలా దేశ ప్రజలందరూ వారి ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాపాలన అందించుటకు పాలకులను ఎన్నుకుంటారు. ఈ విధానంలో దేశ స్వాతంత్ర్య అనంతరం ప్రజాస్వామ్య పాలనలో మొన్న 75 ఏళ్ల అమృతోత్సవాలు జరుపుకున్నాం. కానీ నేడు ఎన్నికల్లో ధన ప్రభావంపై ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగంపై అనేక ధర్మసందేహాలు వెలువడుతున్నాయి. అలాంటి వాటిలో ఎన్నికల విధానంలో ఓటు హక్కుగా నోటాను ప్రవేశపెట్టి సుమారు దశాబ్ద కాలం తర్వాత దాని ప్రభావం తగ్గుతున్నతీరుపై ప్రజాస్వామ్యంలోని పార్టీల చిత్తశుద్ధి, ఎన్నికల విధానంలో లోపాలను, న్యాయపరమైన చిక్కులను పరిష్కరించుకుని ముందడుగు వేయాల్సి ఉంది. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. నోటా లేదా 'పైన ఏదీ లేదు' అనేది పోటీ చేసే అభ్యర్థులందరికీ తిరస్కరణ ఓటును అధికారికంగా నమోదు చేయడానికి ఓటరును అనుమతించే ఎంపిక. ఓటరు నోటాను ఎంచుకుంటే ఆ ఓటరు ఏ పార్టీకి ఓటు వేయలేదని సూచిస్తుంది. 27 సెప్టెంబరు 2013న ఎన్నికలలో 'పైన ఏదీ లేదు' ఓటును నమోదు చేసుకునే హక్కును వర్తింపచేయాలని భారత సుప్రీం కోర్టు తీర్పునిచ్చింది. అదే సమయంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలలో బటన్‌ను పొందుపరచాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. మనతోపాటుగా నోటాను కొలంబియా, ఉక్రెయిన్, బ్రెజిల్, బంగ్లా దేశ్, ఫిన్లాండ్, స్పెయిన్, ఫ్రాన్స్ తదితర దేశాలు అనుమతిస్తు న్నాయి. ఓటర్లు నోటాను వినియోగించుకునేందుకు వీలుగా 'నన్ ఆఫ్ ది ఎబౌ' ఎంపిక కోసం ఇసిఐ ప్రత్యేక గుర్తును ప్రవేశపెట్టింది. ఈ గుర్తు అన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లలో చివరి ప్యానెల్‌లో కనిపిస్తుంది. 'నోటా' ఎంపిక ప్రధాన లక్ష్యం ఏమిటంటే అభ్యర్థులెవరికీ ఓటు వేయకూడదనుకునే ఓటర్లు తమ నిర్ణయం గోప్యతను ఉల్లంఘించకుండా తిరస్కరించే హక్కును వినియోగిం చుకునేలా చేయడం. పోటీలో ఉన్న అభ్యర్థులు ఓటు వేయడానికి అర్హులు కాదని భావించినట్లయితే, ఓటరు తప్పనిసరిగా తిరస్కరణ ఓటును నమోదు చేయడానికి అర్హత కలిగి ఉండాలి. గతంలో ఇవిఎమ్‌లను ప్రవేశపెట్టడానికి ముందు, బ్యాలెట్ పేపర్ల ద్వారా ఓటింగ్ జరిగినప్పుడు, ఓటర్లు ఏ అభ్యర్థి ఎదురుగా బ్యాలెట్ గుర్తును వేయనప్పుడు అభ్యర్థులందరినీ తిరస్కరించినట్టుగా భావించి ఆ ఓటును నోటాగా లెక్కించారు. అయితే ఇది బ్యాలెట్ గోప్యతను దెబ్బతీసింది.




ఎన్నికల నియమావళి ప్రకారం 1961 నియమం 49-ఒ ప్రకారం 'ఓటు వేయకూడదని నిర్ణయించుకున్న ఎలక్టర్. ఫారమ్ 17ఎలో ఓటర్ల నమోదులో తన ఎలక్టోరల్ రోల్ నంబర్ నమోదు చేసి ప్రతికూల ఓటు వేయవచ్చు. ప్రిసైడింగ్ అధికారి ఫారం 17ఎలో పేర్కొన్న ఓటరు సంతకం లేదా బొటన వేలుముద్రను పొందాలి. ఈవిఎంలను ప్రవేశపెట్టిన తర్వాత ఇక పై ఫారమ్ 49-ఒ ఫైల్ చేయాల్సిన అవసరం లేదు. ప్రిసైడింగ్ అధికారి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదు. ఈ ఆప్షన్ వచ్చాక కూడా వివిధ రాజకీయ పార్టీలవారు మచ్చలేని అభ్యర్థులను బరిలో నిలిపే విషయంలో ఎటువంటి కట్టుదిట్టమైన నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదు. గెలుపు గుర్రాల పేరుతో అన్ని విధాల బలవంతులకే అన్ని పార్టీలు కూడా టికెట్లు ఇస్తున్న తీరును చూస్తున్నాం. అలాగే ఓటర్లు అభ్యర్థులను తిరస్కరించే నోటాకు ఎక్కువ ఓట్లు వేసిన పక్షంలో ఆ ప్రాతినిధ్య నియోజకవర్గంలో ఆ తర్వాత స్థానంలో ఓట్లు పొందిన అభ్యర్థిని గెలిచినట్లేనని తెలుస్తోంది. ఇలా నోటా ఓట్లను పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఓటర్లలో నోటాకు ఓటు వేయాలనే ఆసక్తి తగ్గిపోతోంది. నోటా ఓటు ప్రవేశపెట్టిన తర్వాత సుమారు దశాబ్దకాలంలో అనేక ధర్మసందేహాలు, అనుమానాలు, పరిష్కారం లేని సమస్యలు ఉద్భవించడంతో క్రమక్రమేణా నోటా ఓటు ప్రాధాన్యత తగ్గిపోవడం దాని ప్రభావం ఓటర్లపై చూపకపోవడం కనిపిస్తుంది. ఎన్నికల సంఘం ఓటు ప్రాధాన్యతను ప్రచారం చేస్తున్న మాదిరిగానే నోటాఓటు గురించిన ప్రచారం చైతన్యం ముమ్మరంగా చేయాల్సి ఉంది. మరోవైపు దీనికి ప్రత్యామ్నాయంగా తప్పనిసరి ఓటింగ్‌ను ప్రవేశపెట్టడం ప్రతికూల ఓటును వేయించడం లాంటి వాటితో పోలింగ్ శాతం పెరుగుతుంది. ఇది వ్యక్తి స్వేచ్ఛకు విరుద్ధమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లడానికి తోడ్పడుతుంది. ఎమ్మెల్సీ ఓటు మాదిరిగా ఎన్నికలలో నిలబడిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఆధారంగా ఓటుకు విలువ కల్పిస్తే బాగుంటుందేమో! నోటా ఓటుకు ప్రాధాన్యత ఏర్పడడం గాని, ప్రాధాన్యత ఓటు ఏర్పరచడం గాని పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందేమో ఆలోచించాలి. ఇప్పటికైనా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం, న్యాయశాఖ ఈ నోటా ఓటు ప్రభావం క్రమక్రమంగా తగ్గుతున్న తీరుపై చర్చించి ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి వచ్చి న్యాయపరమైన చిక్కులేకుండా నోటాకు స్వయంప్రతిపత్తిని, ఓటు వినియోగ హక్కును పరిరక్షిస్తూ పరిష్కార మార్గాలు చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రిగ్గింగ్, దొంగ ఓట్లను కట్టుదిట్టమైన నిఘాతో నివారిస్తూ,ఓటర్లులో ఛాలెంజ్, టెండర్ ఓట్ల ప్రాధాన్యత, అవగాహన, చైతన్యం కలిగించాలి.మరోవైపు స్థానిక సంస్థలలో ఏకగ్రీవాల పేరుతో సామ,దాన, బేధ, దండోపాయాలను ఉపయోగించి ఓటు హక్కుకు విఘాతం కలిగిస్తున్న తీరు, ప్రజాస్వామ్యానికి విరుద్ధమైనది. ప్రజాస్వామ్యానికి ఆయువుపట్టు అయిన ఓటును ప్రజలందరూ స్వేచ్ఛగా వినియోగించుకొని ప్రపంచంలోనేఅతిగొప్ప ప్రజాస్వామ్య దేశంగా పేరు పొందుతున్న భారతదేశ ప్రతిష్టను ఇనుమడింప చేయడంతోపాటు,ఈ మధ్య అక్కడక్కడ వ్యక్తమవుతున్న అనేక సందేహాల పరిష్కార దిశగా ప్రభుత్వాలు, ఎన్నికల సంఘం న్యాయశాఖ రంగంలోకి దిగిపరిష్కారం చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# మార్చురీలుగా ఐస్‌క్రీం ట్రక్కులు!



## గాజాలో దయనీయ పరిస్థితులు

**గాజా, అక్టోబరు 16:** హమాస్ ఉగ్రవాదుల నెట్‌వర్క్‌ను లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ జరుపుతున్న వరుస వైమానిక దాడులతో గాజాలో అత్యంత విపత్కర పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్ దాడుల్లో వేలాది మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోతుండగా వారి మృతదేహాలను భద్రపరిచేందుకు చోటు సరిపోవడం లేదు. దీంతో ఐస్‌క్రీమ్ ట్రక్కులనే మార్చురీలుగా వినియోగిస్తున్నారు. గత 10రోజులుగా కొనసాగుతున్న ఇజ్రాయెల్ దాడులతో ఇప్పటివరకు 2,600 మందికిపైగా పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయారు. వీరి మృతదేహాలను భద్రపరిచేందుకు స్థానిక ఆస్పత్రుల్లోని మార్చురీలు నిండుకున్నాయి. అటు శ్మశాన వాటిక ల్లోనూ స్థలం సరిపోకపోవడంతో ఇలా ఐస్‌క్రీమ్ ట్రక్కులను వినియోగిస్తున్నామని డెయిర్ అల్ బలాహ్ ప్రాంతంలోని షుహదా అల్ అక్సా ఆస్పత్రి వైద్యులు డా. యస్సేర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. బయటివైపు పిల్లలు చాలా ఆనందంగా ఐస్‌క్రీమ్‌ను ఎంజాయ్ చేస్తున్న చిత్రాలున్న ఈ ట్రక్కుల్లో లోపలివైపు మాటల్లో వర్ణించలేని విషాదం దాగుంది. పదుల సంఖ్యలో మృతదేహాలను ఇందులో ఉంచాల్సి వచ్చింది. ఈ ట్రక్కులు కూడా నిండితుండటంతో కొన్ని మృతదేహాలను టెంట్ల కింద ఉంచాం' అంటూ ఆయన ఉద్వేగానికి లోనయ్యారు. గాజాలోని ఇతర ప్రాంతాల్లోనూ పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది. ఇజ్రాయెల్ దాడుల్లో దాదాపు 7,600 మందికిపైగా గాయపడ్డారు. వారికి చికిత్స చేయించేందుకు అవసరమైనన్నీ మందులు కూడా అందుబాటులో లేవు. ఆస్పత్రి పడకలు నిండుకోవడంతో చాలామంది కారిడార్లు, ఆవరణలోని చెట్ల కింద ఉంటూ చికిత్స తీసుకుంటున్నారని పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. మరోవైపు ఈ దాడుల్లో మరణించిన వారి సామూహిక ఖననాల కోసం అత్యవసర శ్మశనాలను సిద్ధం చేస్తున్నట్లు గాజా అధికారులు వెల్లడించారు.

## టెల్‌అవీవ్‌లో 'ఆపరేషన్ అజయ్' విమానానికి సాంకేతిక లోపం

**టెల్‌అవీవ్:** ఆపరేషన్ అజయ్ కింద న్యూఢిల్లీ నుంచి టెల్‌అవీవ్ వెళ్లిన స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ సాంకేతిక లోపాన్ని సరిచేసేందుకు ఈ విమానాన్ని జోర్డాన్‌కు తరలించారు. హమాస్‌తో యుద్ధం కారణంగా ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న భారతీయ పౌరులను వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ అజయ్' పేరుతో విమానాలను నడుపుతోంది. స్పైస్‌జెట్‌కు చెందిన ఎ-340 విమానం ఈ ఆపరేషన్‌లో పాల్గొంటోంది.
స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం కారణంగా జోర్డాన్‌కు విమానం తరలించడంపై విమానాయాన సంస్థ తక్షణం ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే ఎ-340 విమానం టెల్‌అవీవ్ వెళ్లినట్లు మాత్రం తెలిపింది. కాగా, ఆపరేషన్ అజయ్ పేరుతో కేంద్రం ఇంత వరకూ నాలుగు విమానాల్లో ఇజ్రాయెల్ నుంచి భారతీయులను న్యూఢిల్లీకి తీసుకువచ్చింది. 274 మంది ప్రయాణికులతో ప్రత్యేక విమానం ఆదివారం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. కల్లోలిత ప్రాంతాల్లో చిక్కుకున్న సుమారు 18000 మందిభారతీయుల్లో స్వదేశానికి రావాలని కోరుకుంటున్నవారిని వెనక్కి తీసుకువచ్చేందుకు భారత ప్రభుత్వం ఈనెల12న ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించింది.



## 'మా చేతులు ట్రిగ్గర్‌పైనే': ఇజ్రాయెల్‌కు ఇరాన్ మరో హెచ్చరిక

**బీరుట్, అక్టోబరు 16:** హమాస్ మిలిటెంట్లను లక్ష్యంగా చేసుకుని గాజాలో ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న భీకర దాడులను ఇరాన్ మరోసారి తీవ్రంగా ఖండించింది. పాలస్తీనియన్లపై దురాక్రమణను తక్షణమే ఆపకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఇజ్రాయెల్‌పై కఠిన చర్యలు చేపట్టేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి హోస్సేన్ అమిరబ్దొల్లాహియాన్ చెప్పినట్లు పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. "గాజాలో ఇజ్రాయెల్ దురాక్రమణ ఆపకపోతే, ఈ ప్రాంతంలోని అన్ని దేశాల చేతులు ట్రిగ్గర్‌పైనే ఉన్నాయి' అని హోస్సేన్ హెచ్చరించారు. ఈ సందర్భంగా హమాస్ దాడుల నాటి నుంచి ఇజ్రాయెల్‌కు మద్దతు ప్రకటిస్తున్న అమెరికాకు కూడా ఇరాన్ దుయ్యబట్టింది. "ఇలాంటి పరిస్థితులు నియంత్రిస్తామని, ఘర్షణలు మరిన్ని ప్రాంతాలకు విస్తరించకుండా చూస్తామని ఎవరూ హామీ ఇవ్వలేరు. యుద్ధాన్ని ఆపాలని, సంక్షోభాన్ని అరికట్టాలనే ఆసక్తి ఉన్నవారు, గాజాలో పౌరులపై జరుగుతున్న అనాగరిక దాడులను అడ్డుకోవాలి' అని అమెరికాను ఉద్దేశిస్తూ హోస్సేన్ పరోక్ష విమర్శలు చేశారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి వెనుక ఇరాన్ హస్తం ఉండొచ్చని తొలుత అనుమానాలు వ్యక్తమైన విషయం విదితమే. అయితే ఆ ఆరోపణలను ఇరాన్ ఖండించింది. ఈ క్రమంలోనే ఇటీవల అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలివాన్ మాట్లాడుతూ, ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇరాన్ నేరుగా జోక్యం చేసుకునే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే హోస్సేన్ తాజాగా అగ్రరాజ్యాన్ని లక్ష్యం గా చేసుకుని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా, గతవారం కూడా ఇరాన్ ఇటువంటి హెచ్చరి కలే చేసిన విషయం విదితమే. ఈ యుద్ధంలో హిజ్బుల్లా చేరితే, ఇది మధ్య ప్రాచ్యంలోని ఇతర ప్రాంతాలకు విస్తరించవచ్చని, తద్వారా ఇజ్రాయెల్ భారీఉపద్రవాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. లెబనాన్‌లోని హిజ్బుల్లా సంస్థకు ఇరాన్ అండదండలున్న విషయం విదితమే.

నిఠారీ వరుస హత్యల కేసు..

## మరణశిక్ష పడిన ఆ ఇద్దరూ నిర్దోషులే!



**ప్రయాగ్‌రాజ్, అక్టోబరు 16:** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2005-06 నిఠారీ వరుస హత్యల కేసులో ఉత్తరప్రదేశ్‌లోని అలహాబాద్ హైకోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ ఘటనకు సంబంధించిన పలు కేసుల్లో దోషులుగా తేలి మరణశిక్ష ఎదుర్కొంటున్న సురేందర్ కోలీ, మానిందర్ సింగ్ పంధేర్‌ను నిర్దోషులుగా పరిగణిస్తున్నట్లు కోర్టు తెలిపింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్ష రద్దయినట్లైంది. నోయిడాలోని నిఠారీ గ్రామంలో 2005నుంచి 2006 మధ్య ఈ వరుస హత్యలు చోటు చేసుకున్నాయి. 2006 డిసెంబరులో స్థానిక వ్యాపారవేత్త మానిందర్ సింగ్ పంధేర్ ఇంటి సమీపంలోని ఓ మురికి కాలువలో కొన్ని మానవ అవశేషాలు కనిపించాయి. ఆ శరీరభాగాలను గుర్తించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. అనంతరం దర్యాప్తు చేపట్టగా ఈ వరు స హత్యలు వెలుగులోకి వచ్చాయి. దర్యాప్తులో పంధేర్ ఇంటి వెనుక పెరట్లో అనేక మంది చిన్నారులు, యువతుల అస్థిపంజరాలు బయటపడ్డాయి. ఇవన్నీ ఆ ప్రాంతంలో యేడాదిగా కనిపించకుండా పోయిన పేద చిన్నారులు, యువతుల వేనని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. అనంతరం ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టగా, ఒళ్లు గగుర్పొడిచే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పంధేర్ ఇంట్లో పనిచేసే సురేందర్ కోలీ చిన్నారులకు స్వీట్లు, చాక్లెట్ల ఆశ చూపి ఇంటికి ఆహ్వానించేవాడని దర్యాప్తులో తేలింది. అనంతరం వారిని హత్య చేసి, మృత దేహాలపై లైంగిక దాడి చేశారని ప్రాథమికంగా నిర్ధారణ అయింది. ఆ తర్వాత శరీర భాగాలను ఇంటి వెనక భాగంలో విసిరేశారని సిబిఐ ఆరోపించింది. వీరు నరమాంసభక్షకులనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో పంధేర్, సురేందర్ కోలీపై మొత్తం 19 కేసులు నమోదు చేశారు. సరైన సాక్ష్యాధారాలు లేని కార ణంగా వీటిలో మూడింతటిని మూసివేశారు. దీనిపై విచారణ జరిపిన ట్రయల్ కోర్టు, 12 కేసుల్లో సురేందర్ కోలీని దోషిగా తేల్చి మరణశిక్ష విధించింది. పంధేర్ కొన్ని కేసుల్లో నిర్దోషిగా జయటపడగా, రెండు కేసుల్లో దోషిగా తేలడంతో అతడికి ఉరిశిక్ష విధించింది. అయితే ఈ మరణశిక్షను సవాల్ చేస్తూ వీరిద్దరూ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇటీవల విచారణ జరిపిన న్యాయస్థానం, సోమవారం తీరునప వెలువరించింది. వీరిద్దరికీ వ్యతిరేకంగా ప్రత్యక్ష సాక్షులు, సరైన ఆధారాలు లేని కారణంగా ఈ కేసుల్లో వీరిని నిర్దోషులుగా ప్రకటించింది. దీంతో ఈ కేసుల్లో వారి మరణశిక్ష రద్దయినట్లైంది. కాగా ఈ నిఠారీ హత్యలకు సంబంధించి మరో కేసులో సురేందర్ కోలీ మరణశిక్షను గతంలో అలహాబాద్ హైకోర్టుసమర్థించింది. ఇంకో కేసులో అతడి ఉరిశిక్షను జీవిత ఖైదుకు తగ్గించారు.

## బందీలను తక్షణమే విడిచిపెట్టండి: హమాస్‌ను కోరిన ఐరాస చీఫ్

**జెరూసలెం, అక్టోబరు 16:** హమాస్ ఆధీనంలోని బందీలను తక్షణమే బేషరతుగా విడిచిపెట్టాలని ఐక్యరాజ్య సమితి (ఐరాస) చీఫ్ ఆంటోనియా గుటెరస్ కోరారు. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజా వాసుల కోసం సాయాన్ని తరలించేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గుటెరస్ ఒక ప్రకటన విడుదల చేశారు."ఈ నాయకీయ పరిణామాల మధ్య నేను రెండు మానవీయత విజ్ఞప్తులు చేయాలనుకుంటున్నా. హమాస్ బేషరతుగా బందీలను విడుదల చేయాలి. అదే సమయంలో ఇజ్రాయెల్ కూడా గాజాలోని ప్రజలు, కార్మికుల కోసం ఎటువంటి ఆవరోధాలు లేకుండా మానవతా సాయం చేరేట్లు చూడాలి. ఈ రెండు చాలా ముఖ్యమైనవి. వీటిని బేరసారాల్లో ఆయుధాలుగా వాడకుండా ఉండడం సరైన పని' అని గుటెరస్ పేర్కొన్నారు. గాజాలో నీరు, విద్యుత్తు, నిత్యావసరాల నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయన్నారు. ఐక్యరాజ్యసమితికి చెందిన ఆహారం, నీరు, ఆహారేతర వస్తువులు, ఔషధాల నిల్వలు ఈజిప్ట్, జోర్డాన్, వెస్ట్‌బ్యాంక్, ఇజ్రాయెల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని కొన్ని గంటల్లోనే గాజాలోకి తరలించవచ్చని పేర్కొన్నారు. వీటిని గాజాలో నిస్వార్థంగా పనిచేస్తున్న ఐక్యరాజ్యసమితి సిబ్బందికి, ఎన్‌జివోలకు అందిస్తే, వారు గాజా మొత్తానికి అందుబాటులోకి తీసుకువస్తారన్నారు. ఇందుకోసం సరఫరాలకు ఆటంకం లేకుండా చూడడం కీలకమని గుటెరస్ తెలిపారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతోన్న యుద్ధంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఒ) ఆందోళన వ్యక్తం చేసింది. డబ్ల్యూహెచ్ఒ డైరెక్టర్ టెడ్రోస్ అథనామ్ మాట్లాడుతూ," హమాస్ దాడులు అతి క్రూరమైనవి. ప్రతి ఒక్కరూ ఈ దాడుల్ని ఖండించాల్సిందే. బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ ప్రజల్ని హమాస్ వెంటనే విడిచిపెట్టాలి' అని కోరారు. అలాగే ఇజ్రాయెల్ దాడుల వల్లఅమాయక పాలస్తీనా ప్రజలు, చిన్నారులు మూల్యం చెల్లించుకోవల్సి వస్తోందని, లక్షల మంది ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



## పాలస్తీనా వాసులకు వారెందుకు ఆశ్రయం ఇవ్వడంలేదు : నిక్కిహేలీ

**వాషింగ్టన్, అక్టోబరు16:** అరబ్ దేశాల తీరును అమెరికా రిపబ్లికన్ పార్టీ నేత హేలీ తప్పు పట్టారు. ఆ దేశాలు పాలస్తీనా శరణార్థులకు ఎందుకు ఆశ్రమయం ఇవ్వడం లేదని నిలదీశారు. ఆమెరికాలోని రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష అభ్యర్థిత్వానికి పోటీపడుతున్న నిక్కీ హేలీ గాజా శరణార్థుల విషయంలో అరబ్ దేవాల వైఖరిని తప్పు పట్టారు. గాజలో సంక్షోభంలో చిక్కుకొన్న పౌరులకు ఆశ్రయం ఇచ్చేందుకు అరబ్ దేశాలు ద్వారాలు ఎందుకు తెరవడం లేదని నిలదీశారు. మరోవైపు మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా, ప్రస్తుత అధ్యక్షుడు జోబైడెన్‌ను ఇరాన్‌తో న్యూక్లియర్ డీల్ విషంలో తప్పు పట్టారు. ఇరాన్ శక్తి పుంజుకొని హమాస్, హెజ్బుల్లా గ్రూపులను బలోపేతం చేసిందన్నారు. ఆమె సీఎస్ఎన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యలు చేశారు." అమాయక పాలస్తీనా వాసులు ఇటువంటి పరిస్థితులను కోరుకోరు. మనం వారి విషంలో జాగ్రత్తలు తీసుకోవాలి. మరోవైపు అరబ్ దేశాలు ఎక్కడున్నాయి. కతర్, లెబనాన్, జోర్డాన్, ఈజిప్ట్ ఎక్కడ? మనదేశం (ఆమెరికా) నుంచి ఈజిప్ట్‌కు ఏటా బిలియన్‌డాలర్లు ఇస్తామని మీకు తెలుసా? ఇప్పుడు వారు పాలస్తీనా వాసుల కోసం ఎందుకు గేట్లు తెరవడం లేదు అని నిక్కీ హేలీ ప్రశ్నించారు. నేరుగా చెప్పాలంటే శరణార్థుల చాటున హమాస్ బలగాలు వారి దేశాల్లో ప్రవేశిస్తాయనే భయంతోనే ఆశ్రయం ఇవ్వడం లేదని నిందించారు. అలాంటి దేశాలు ఇజ్రాయెల్‌ను మాత్రం నిందిస్తాయని అన్నారు. వాస్తవానికి ఈ దేశాలకు హమాస్‌ను ఆపే శక్తి ఉందని హేలీ అభిప్రాయ పడ్డారు. అమాయక ప్రజలను వదిలేయాలని వారు ఆ సంస్థకు చెప్పొచ్చారు. మరోవైపు జోబైడెన్ ఇరాన్‌తో డీల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని నిక్కీ హేలీ తప్పు పట్టారు. గతంలో ఒబమా కూడా ఇదే చేశారన్నారు. అదే సమయంలో ఇరాన్ మాత్రం హమాస్‌కు సాయం చేస్తోందని పేర్కొన్నారు. గాజా శరణార్థుల కోసం రఫా వద్ద ఈజిప్ట్ సరిహద్దులు తెరవకపోవడం ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దుల్ ఫతా ఎల్ సిసి ఇటీవల స్పందించారు. గాజాపట్టాలోని ప్రజలకు సాయం అందించేందుకు కృషి చేస్తాం. వారికి అవసరమైన వైద్య, మానవతాసాయం అందించేందుకు పనిచేస్తాం. కానీ వారికి సాయం చేయడంలో ఈజిప్ట్ సామర్థ్యానికి పరిమితి ఉంది. కానీ, అదేసమయంలో మనం భారీ మూల్యంచెల్లించకుండా శాంతి,భద్రతను సాధించేందుకు యత్నించాలి పేర్కొన్నారు.ప్రస్తుతం ఈజిప్ట్‌లో సూడాన్, సిరియా యెమెన్, లిబియా నుంచి వచ్చిన 90లక్షల మంది శరణార్థులు ఉన్నారు



## ఫోన్‌కాల్ రికార్డింగ్ గోప్యత హక్కు ఉల్లంఘన: చత్తీస్‌గఢ్ హైకోర్టు

### విడాకుల కేసులో ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులు కొట్టివేత

**బిలాస్‌పూర్, అక్టోబరు 16:** అవతలి వ్యక్తికి తెలియకుండా ఫోన్‌కాల్‌ను రికార్డు చేయడాన్ని రాజ్యాంగంలోని అధికరణం 21 కింద గోప్యత హక్కు ఉల్లంఘనగా పరిగణించాల్సి ఉంటుందని చత్తీస్‌గఢ్ హైకోర్టు స్పష్టం చేసింది. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న నిర్వహణ ఖర్చుల కేసుకు సంబంధించిన తన భర్త (44) పిటిషన్‌ను అనుమతిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను సవాలు చేస్తూ ఓ మహిళ (38) హైకోర్టును ఆశ్రయించారు. ఈ విచారణ సందర్భంగా భార్య అనుమతి లేకుండా భర్త ఆమె ఫోను సంభాషణలను రికార్డు చేసిన విషయం ఉన్నత న్యాయస్థానం దృష్టికి వచ్చింది. చత్తీస్‌గఢ్‌లోని మహాసముంద్ జిల్లాకు చెందిన ఈ కేసులో తన భర్త నుంచి నిర్వహణ ఖర్చులు ఇప్పించాల్సిందిగా సదరు మహిళ తొలుత ఫ్యామిలీ కోర్టుకు వెళ్లారు. ఫోనులో తాను రికార్డు చేసిన ఆమె సంభాషణల ఆధారంగా తన భార్యను మరోసారి విచారించాలని భర్త ఫ్యామిలీ కోర్టులో పిటిషను వేశారు. ఆమెకు ఇతరులతోనూ సంబంధాలు ఉన్నాయన్న విషయం ఫోను రికార్డింగ్ ద్వారా రుజువైతే, విడాకుల తర్వాత తాను మెయింటెనెన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నది అతడి ఉద్దేశం. భర్త వినతిని స్వీకరించిన కుటుంబ న్యాయస్థానం తీరును భార్య హైకోర్టులో సవాల్ చేశారు. మహిళ గోప్యత హక్కుకు భంగకరమైన ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త పిటిషన్‌కు అనుమతించడం ద్వారా ఫ్యామిలీ కోర్టు చట్టపరమైన తప్పిదం చేసిందని హైకోర్టులో బాధితురాలి న్యాయవాది వైభవ్ ఎ. గోవర్ధన్ వాదించారు. తన వాదనకు మద్దతుగా గతంలో సుప్రీంకోర్టు, మధ్యప్రదేశ్ హైకోర్టులు ఇచ్చిన కొన్ని తీర్పులను ఆయన ఉదహరించారు. వాదనల తర్వాత కుటుంబ కోర్టు ఉత్తర్వులను కొట్టివేస్తున్నట్లు చత్తీస్‌గఢ్ హైకోర్టు జడ్జి జస్టిస్ రాకేశ్ మోహన్ పాండే ప్రకటించారు. ఫోన్ రికార్డింగు ఆధారంగా భర్త దరఖాస్తును కుటుంబ న్యాయస్థానం అనుమతించడం చట్టపరమైన తప్పిదమే అని పేర్కొన్నారు.

## అఫ్గానిస్థాన్‌లో మళ్లీ భూకంపం



**కాబూల్, అక్టోబరు16:** అఫ్గానిస్తాన్‌లో మరోసారి భూకంపం సంభవించింది. ఈ నెల 7వ తేదీన శక్తివంతమైన భూకంపం చోటుచేసుకున్న హెరాట్ ప్రావిన్స్‌లోనే ఆదివారం మళ్లీ భూమి కంపంపించింది. భూకంప తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. భూకంప కేంద్రం హెరాట్ ప్రావిన్స్ రాజధాని హెరాట్ నగరానికి 34 కిలోమీటర్ల దూరంలో భూమికి 8 కిలోమీటలర్ల లోతులో ఉందని అధికారులు తెలిపారు.తాజా భూకంప తాకిడికి నలుగురు చనిపోగా మరో 150మందికి పైగా గాయపడినట్లు స్వచ్ఛంద సంస్థలు తెలిపాయి. బలోచ్ ప్రాంతానికి రబట్ సాంగి జిల్లాలోని కొన్ని గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభావిత ప్రాంతాలకు సహాయక బృందాలు చేరుకోవాల్సి ఉండగా, మృతల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు చెబుతున్నారు. ఈ నెల 7న భూకంపం సంభవించిన హెరాట్ ప్రావిన్స్‌లో గ్రామాలకు గ్రామాలే తుడిచి పెట్టుకుపోయాయి. మొత్తం 2 వేలమందికి పైగా చనిపోగా మృతుల్లో 90శాతం వరకు మహిళలు, చిన్నారులే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి పేర్కొంది.

# హమాస్ అగ్రనేత యాహ్యా సిన్‌వార్‌పైనే ఇజ్రాయెల్ గురి

## అతడిని మట్టుబెట్టేందుకు నలువైపుల నుంచి యత్నం

**జెరూసలం, అక్టోబరు16:** హమాస్ హెడ్‌పై ఇజ్రాయెల్ గురిపెట్టింది. అతడే తమకు ప్రత్యక్ష శత్రువని ప్రకటించారు. మా లక్ష్యాల జాబితాలో అతడు బృందం మొత్తం ఉందని ఐడీఎఫ్ ప్రతినిధి ప్రకటించారు. ఇంతకీ ఎవరా వ్యక్తి? గాజాలో హమాస్ అగ్రనేతపై ఐడీఎఫ్(ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్) గురి పెట్టింది. ఇజ్రాయెల్ నగరాలపై హమాస్ దాడుల్లో అతడు కీలక పాత్ర పోషించినట్లు అనుమానిస్తున్నారు. అతడు తమ దేశానికే కాదు..ప్రపంచ మొత్తానికి శత్రువు అంటూ ఐడీఎఫ్ ట్విటర్ హ్యాండిల్‌లో పోస్టు చేసింది. అతడే యాహ్యా సిన్‌వార్..! అతడు, అతడి అనుచరులు తమ లక్ష్యాల్లో ఉన్నారని ఇజ్రాయెల్ రక్షణ దళాల ప్రతినిధి వెల్లడించారు. యాహ్యా అసలు పేరు యహ్యా ఇబ్రహీం హాస్సన్ సిన్‌వార్. అతడు 1962లో గాజాలోని ఖాన్ యూనిస్‌లోని శరణార్థి శిబిరంలో పుట్టారు. అతడి పూర్వీకులు 1948 వరకు నేటి దక్షిణ ఇజ్రాయెల్‌లోని అష్కెలోన్‌లో ఉండేవారు. అప్పట్లో ఈ ప్రదేశం ఈజిప్ట్ ఆధీనంలో ఉండేది. ఆ తర్వాత సిన్‌వార్ కుటుంబం గాజాకు తరలి వెళ్లింది. అతడు గాజా విశ్వవిద్యాలయం నుంచి అరబిక్ స్టడీస్‌లో డిగ్రీ పూర్తి చేశాడు. సిన్‌వార్ రెండు దశాబ్దాల పాటు జైల్లో గడిపాడు. 1982లో విధ్వంసక చర్యలకు పాల్పడుతున్న నేరంపై తొలిసారి అరెస్టయ్యాడు.1985లో జైలు నుంచి విడుదలై. మరొకరితో కలిసి మజ్ద్ పేరిట ఓ సంస్థను ఏర్పాటు చేశాడు. అప్పుడే కొత్తగా ఏర్పడ్డ హమాస్‌లో ఇది కీలక విభాగంగా మారింది. పాలస్తీనా ఉద్యమంలో ఉంటూ ఇజ్రాయెల్‌తో సంబంధాలు పెట్టుకొన్న వారిని హత్య చేసినట్లు మజ్ద్ విభాగం అభియోగాలు ఎదుర్కొంది. ఈ క్రమంలోనే సిన్‌వార్ 1988లో అరెస్ట్ కాగా.. 1989లో ఇతడికి జీవిత ఖైదు విధించారు. ఆ తర్వాత పలుమార్లు జైలు నుంచి తప్పించుకోవడానికి యత్నించి దొరికిపోయాడు. 2008లో ఇతడి మెదడులో కణితి రావడంతో శస్త్రచికిత్స చేశారు. 2011లో ఇతడి జీవితంలో కీలక పరిణామం చోటు చేసుకొంది. 2006లో హమాస్ అపహరించిన గిలియద్ షలిట్ అనే సైనికుడి కోసం 2011లో ఇజ్రాయెల్ మొత్తం 1026 మందిని విడుదల చేసింది. విడుదలైన తర్వాత అతడు హమాస్‌లో వేగంగా అగ్రస్థానానికి చేరుకొన్నాడు. ముఖ్యంగా మిలిటరీ వింగ్‌లో కీలకపాత్ర పోషించాడు. 2015లో సిన్‌వార్‌ను అమెరికా విదేశాంగశాఖ ఉగ్రవాదిగా ప్రటించింది. హమాస్‌లోని అల్‌కస్సామ్ బ్రిగేడ్ల ఏర్పాటుకు ముందున్న సంస్థను ఇతడే ఏర్పాటు చేసినట్లు అమెరికా వెల్లడించింది. ప్రస్తుతం హమాష్ అధిపతిగా ఎన్నికయ్యాడు.హమాస్‌లో సంస్థ పొలిటక్ బ్యూరోకు ఇస్మాయిల్ హానియా అధ్యక్షుడు. అతడు స్వచ్ఛందంగా ప్రవాసంలో ఉంటున్నాడు. దీంతో గాజాపట్టీలో అప్రకటిత పాలకుడు సిన్‌ఆవరే. అతడు ఇజ్రాయెల్ రాజీని అంగీకరించడని..దాడులకే మొగ్గు చూపుతాడని పేరుంది. హమాస్‌లోని అన్ని ర్యాంకు సంస్థకు పూర్తి విదేయతతో ఉండాలని బలంగా కోరుకుంటాడు. ఈ క్రమంలో కిందిస్థాయి ఆపరేటీవ్‌లపై నిఘా పెడుతుంటాడు. ఇందులో భాగంగానే అతడు హమాస్ కమాండర్ మమమ్మద్ ఇషిత్విని హత్య చేయించాడు. అతడు నైతికంగా నేరానికి పాల్పడ్డాడని ఆరోపించాడు. ఇషిత్వి స్వలింగ సంపర్కం నెరిపై అలవాటు కారణంగా అతడిని చంపించినట్లు తెలుస్తోంది. ఈ బలహీనతతో అతడిని ఎవరైనా తమ స్వప్రయోజనాలకు వాడుకొంటారనే భయంతోనే ఈ హత్య చేయించాడు.ఇజ్రాయెల్‌పై దాడుల్లో సిన్‌వార్ కీలకపానరత పోషించనట్లు ఐడీఎఫ్ ఆరోపిస్తోంది. శనివారం ఐడీఎఫ్ ప్రతినిది లెఫ్టినెంట్ కర్నల్ రిచర్డ్ హెక్ట్ మాట్లాడుతూ " సిన్‌వార్ రాక్షసుడు. ఈదాడుల మాస్టర్ మైండ్ అతడ్ని అని వెల్లడించారు సిన్‌వార్‌ను ఇజ్రాయిల్‌ను ఏమాత్రం సహించదని చెప్పారు. సిన్‌వార్‌తో సహా అతడి బృందం మొత్తం మా లక్ష్యాల జాబితాలో ఉందన్నారు.



## 26 యేళ్లకే విషాదం: బ్యూటీ క్వీన్ , మిస్ వరల్డ్ కంటెస్టెంట్ కన్నుమూత



**ఉరుగ్వే, అక్టోబరు16:** మాజీ మిస్ వరల్డ్ కంటెస్టెంట్, అడ్వర్టైజింగ్ మోడల్ షెరికా డి ఆర్మాస్(26) కన్నుమూశారు. గత కొంతకాలంగా గర్భాశయ కేన్సర్‌తో బాధపడుతున్న అక్టోబర్ 13న తుది శ్వాస విడిచారని సోదరుడు మేక్ డి ఆర్మాస్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. షెరికా అకాల మరణం సొంత దేశం ఉరుగ్వేతోపాటు, ప్రపంచవ్యాప్తంగా దిగ్భ్రాంతి వ్యక్తమైంది. 2015లో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో ఉరేగ్వేకు ప్రాతినిధ్యం వహించారు. షేరికా, కీమోథె రఫీ,రేడియోథెరఫీ చికిత్సలతో దాదాపు రెండేళ్లపాటు ఈ మహమ్మారిపై పోరా టం చేశారు. అర్మాస్ మరణంపై స్నేహితులు తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఒక స్నేహితురాలిగా మీ అప్యాయత, మీ ఆనందం ఎప్పటికీ మర్చిపోలేనివంటూ మిస్ ఉరుగ్వే 2021లోలాడి లాస్ శాంటోస్ అర్మాస్‌కు నివాళులు అర్పిం చారు.2015 చైనాలో జరిగిన మిస్ వరల్డ్ పోటీలో మిస్ వరల్డ్ పోటీలో షెరికా డి ఆర్మాస్ 30లో టాప్ స్థానం దక్కించుకోలేకపోయినప్పటికి, ఆరుగురు 18 ఏళ్ల పోటీదారుల్లో ఒకరిగా నిలిచింది. బ్యూటీ మోడల్ అయినా, అడ్వర్టైజింగ్ మోడల్ అయినా, క్యాట్‌వాక్ మోడల్ అయినా తాను ఎప్పుడూ మోడల్‌గా ఉండాలని కోరుకుంటున్నానని అర్మాసస్ ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. అంతే కాదు తనకు ఫ్యాషన్‌కి సంబంధించిన ప్రతిదీ ఇష్టమన, అందాల పోటీలో, మిస్ యూని వర్స్‌లో పాల్గొనడం అమ్మాయికల, అనేక సవాళ్లతో నిండిన ఈ అనుభవం తనకు దక్కడంపై సంతోషం వ్యక్తం చేసింది కూడా.షెడీ అర్మా అర్మాస్ స్టూడియో పేరుతో హెయిర్, వ్యక్తగత సంరక్షణకు సంబంధించిన ఉత్పత్తుల వ్యాపారాన్ని కూడా మొదలు పెట్టింది. అంతేకాదు. కేన్సర్‌తో బాధ పడుతున్న పిల్లల చికిత్స చేసే పేరెజ్ స్క్రిమినీ ఫౌండేషన్ కోసం కొంత సమయాన్ని వెచ్చించినట్టు తెలుస్తోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం, గర్భాశయ కేన్సర్ అనేది మహిళలకు వచ్చే కేన్సర్లలో నాలుగవ అత్యంత సాధారణ క్యాన్సర్‌గా మారిపోయింది.

## మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి పొత్తు విఫలం

**భోపాల్, అక్టోబరు 16:** వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్న ఇండియా కూటమి త్వరలో మధ్యప్రదేశ్‌లో జరిగే అసెంబ్లీక ఎన్నికల్లో మాత్రం ఏకాభిప్రాయానికి రాలేకపోయింది. అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే స్థానాల విషయంలో ఇరు పార్టీల మధ్య సాగిన చర్చలు విఫలం కావడంతో పరస్పరం అభ్యర్థుల్ని పోటీకి దింపుకుంటున్నాయి. దీంతో ఈ అవకాశాన్ని వాడుకుని పైచేయి సాధించేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి భాగస్వాములైన కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీల మధ్య పొత్తుపై ఇప్పటి వరకూ ఉన్న ఆశలుకాస్తా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటనతో ఆవిరయ్యాయి. మధ్యప్రదేశ్‌లో వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో ఎస్పీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన ఏడు స్థానాల్లో నాలుగుస్థానాలకు పేర్లు ఉన్నాయి. దీంతో ఎస్పీస్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ప్రకటన ఇండియా కూటమిలో చిచ్చుకు కారణమవుతోంది. అఖిలేష్ యాదవ్ నేతృత్వం లోని ఎస్పీ తన ఇండియా కూటమి భాగస్వామికి తీవ్ర హెచ్చరికలు పంపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా మరో తొమ్మిది మంది అభ్యర్థులను ప్రకటించింది.కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన నాలుగు స్థానాల్లో చిత్రాంగి,మెహగావ్, భండర్, రాజ్‌నగర్ ఉన్నాయి.

## మణిపూర్ భగ్గుమంటున్నా ఇజ్రాయెల్ వార్‌పైనే మోడీకి ఆసక్తి:రాహుల్



**న్యూఢిల్లీ, అక్టోబరు16:** ఓ వైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీమాత్రం ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. ఓవైపు మణిపూర్ మండుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం ఇజ్రా యెల్ హమాస్ యుద్ధం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. మిజో రాం ఆసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ మణిపూర్ హింసాకాండను విస్మరించి ఇజ్రాయెల్‌లో ఏం జరుగుతుందనే దానిపై ప్రధాని, భారత ప్రభుత్వం ఆసక్తి చూపుతుండటం తనకు విస్మయం కలిగిస్తోందని అన్నారు.ఈ ఏడాది జూన్‌లో తాను మణిపూర్ సందర్శించినప్పుడు అక్కడ చూసిన విషయాలను నమ్మలేకపోయానని చెప్పారు. మణిపూర్‌ను బీజేపీ నాశనం చేసిందని,ఇప్పుడది ఓరాష్ట్రంలా కాదని, రెండురాష్ట్రాల మైతీ,కకి వర్గాల మధ్య ఘర్షణలను ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు.ఇంత జరిగినా మణిపూర్‌ను సందర్శించడం ముఖ్యమనే విషయాన్ని ప్రధాని గుర్తించలేదని అన్నారు.

## మహిళా బిల్లు తక్షణం అమలు చేయాలి: సుప్రీంలో పిటిషన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** పార్లమెంటులో ఇటీవల ఆమోదం పొందిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని కోరుతూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. వచ్చే యేడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ముందే వీటిని అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. పార్లమెంటు ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో ఇటీవల అది చట్టరూపం దాల్చిన విషయం విదితమే. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మహిళా బిల్లునే నారీ శక్తి వందన్ అధినియమ్' పేరుతో ప్రవేశపెట్టిన బిల్లుకు సెప్టెంబర్ నెలలో పార్లమెంటు ఉభయసభలు ఆమోదం తెలిపాయి. జనగణన, డీలిమిటేషన్ తర్వాత ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకురానున్నట్లు బిల్లుపై చర్చ సందర్భంగా ప్రధాని మోడీ లోక్‌సభకు తెలిపారు.



ఇలా ఈ చట్టం అమలు ఆలస్యమవుతుండడంపై కాంగ్రెస్ నేత డాక్టర్ జయఠాకూర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.చట్టంఅమలుకు ఉన్నఅడ్డంకులను చెలనవిగా ప్రకటించి తక్షణమే ఈ రిజర్వేషన్లను అమలు చేయాలని విజ్ఞప్తిచేశారు. పార్లమెంట్‌లో ఇటీవల ఆమోదించిన మహిళా రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్‌అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు.

## లిక్కర్ స్కామ్ కేసులో ఆప్ పేరును.. చేర్చేయోచనలో సిబిఐ, ఇడి

**న్యూఢిల్లీ, అక్టోబరు16:** మద్యం కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ (ఎఏపి) పేరును చేర్చడం దాదాపు ఖాయమైనట్లే కనిపిస్తోంది. నిందుతుల జాబితాలో ఆప్ పేరును చేర్చే యోచనలో ఉన్నట్లు సీబీఐ, ఈడీ దర్యాప్తుసంస్థలు సోమవారం తాజాగా సుప్రీంకు తెలిపాయి. ఈ కేసులో ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా బెయిల్ పిటిషన్లపై విచారణ సందర్భంగా ఆదనపు సొసిసిటర్ జనరల్‌ఎస్.వి.రాజు కోర్టుకు ఈ విషయాన్ని వెల్లడించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని కొన్ని సెక్షన్లు, నిబంధనల ప్రకారం.. ఆమ్ ఆద్మీ పార్టీని నిందితుల జాబితాలో చేర్చాలని దర్యాప్తు సంస్థలు యోచిస్తున్నట్లు ఏఎస్‌జీ రాజు తెలిపారు. ఈవాదనలు విన్న సుప్రీం ద్విసభ్యధర్మాసనం ఈ కేసులో ఆప్(ఎఏపి) పై వేరే అభియోగాలు ఏమైనా మోపుతారా? అని ప్రశ్నించింది. దీనిపై మంగళవారం నాటికి స్పష్టతనివ్వాలని సూచించింది. అనంతరం బెయిల్ పిటిషన్లపై తదుపరి విచారణను రేపటికి వాయిదావేసింది.




తెలుగు జాతీయ దినపత్రిక

వార్త




# అమ్మవారిని దర్శించుకున్న మంత్రి దంపతులు..

**అమలాపురం రూరల్, అక్టోబర్ 16, (ప్రభాతవార్త):**

శరన్న నవరాత్రి మహెూత్సవాల్లో భాగంగా అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయదుర్గా అమ్మవారిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి విశ్వరూప్ ఆయన సతీమణి బేబీ మీనాక్షిలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి దంపతులకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దూనబోయిన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా పాలనలో త్రాగునీటికి ఇబ్బందులు...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 16, (ప్రభాతవార్త):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుండి గ్రామాల్లోని ప్రజలు త్రాగునీటి ఇబ్బందలను ఎదుర్కొంటున్నారని జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆరోపించారు. అమలాపురం రూరల్ మండలం కామనగరువు అబ్బిరెడ్డి కాలనీలో సోమవారం 29వ రోజు సాగిన మహాసంకల్ప యాత్రలో రాజబాబు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి జనసేన పార్టీ సిద్ధాంతాలను వివరించారు. అంతేకాకుండా వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వైకాపా ప్రభుత్వంలో మంచినీటి సమస్యలతో సతమతమవుతున్నామని పలువురు స్థానికులు రాజబాబు దృష్టికి తీసుకువచ్చారు. అంతే కాకుండా డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో మురిగి నీరు ఏటు వెళ్ళక దోమలతో రోగాలు పడుతున్నామని ఆయన ముందు వాపోయారు. దాంతో స్పందించిన రాజబాబు జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందుల సత్తిబాబు, చందాల సతీష్, సలాది సూరిబాబు, నిట్టాల రాజా, గోదాశి సత్తిబాబు, నల్లా మణికంఠ, భీమవరపు ప్రవీణ్, దొమ్మేటి తాతాజీ, తాండూరి వెంకటేష్, బండారు దొరబాబు, చుట్టుగుళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.



# దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ రాష్ట్రానికి వన్నె తెచ్చిన మాధురి నేటి యువతకు ఆదర్శం

## కలెక్టర్ మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, ప్రభాత వార్త**

సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 8 వరకు దక్షిణాఫ్రికాలో జరిగిన ఐదవ ప్రపంచ కప్ టెన్నికాయిట్ ఛాంపియన్‌షిప్‌లో ఇండియాకు ప్రాతినిధ్యం వహించి "హేమా మాధురి" ఇండియా తరపున టీమ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం, వ్యక్తిగతంగా కాంస్యం డబుల్స్‌లో కాంస్యం సాధించడం గర్వకారణం అని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత అభినందించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ ను కలిసి తాను గెలిచిన పతకాలను ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, పిల్లల్లో ఉన్న ఆసక్తి ని గుర్తించి వారిని ప్రోత్సహించడం గురువుల, తల్లితండ్రుల బాధ్యత అని పేర్కొన్నారు. ఆ మేరకు జి.. హేమ మాధురి ని ప్రోత్సహించిన తల్లితండ్రులను, కోచ్ లను తప్పకుండా అభినదించాలన్నారు. ప్రతి ఒక్కరిలో ఒక్కో రంగంపై ఆసక్తి ఉంటుందని, వాటిని ప్రోత్సహించడం ద్వారా దేశం, రాష్ట్ర గర్వపడేలా వారి ప్రతిభ ని కనపరచడం సాధ్యం అవుతుందనడానికి హేమ మాధురి ఒక ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు.ఈ సందర్భంగా తనలో ప్రతిభను గుర్తించిన ప్రోత్సహించిన తల్లితండ్రులుజి. రామమోహన్ (దేవరపల్లి కాలేజీ లెక్చరర్)జి.స్వరూప, కోచ్ ముని, లక్ష్మణ్ లు కారణం అని కలెక్టర్ కు తెలియ చేశారు.



# రెండో రోజు గద్దె లో గాయత్రి దేవిగా అమ్మవారు

**గోకవరం అక్టోబర్ 16 ప్రభాత వార్త**

గోకవరంలోని శ్రీ వీరభద్ర గద్దే లో వెలసియున్న కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దసరా నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి . శరన్నవరాత్రి మహెూత్సవాలు సందర్భంగా రెండో రోజు అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రఘురాంశర్మ ,ప్రవీణ్ శర్మ ల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించి అలంకరించారు.అనంతరం ఆలయంలో పిల్లలకు భగవద్గీత పోటీలు నిర్వహించారు.పిల్లల్లో భక్తి పెంపొందించడం కోసం ఎంతో సేవా దృకృథంతో భక్తిశ్రద్ధలతో చిన్నారులకు నేర్పుతున్న గ్రామానికి చెందిన బత్తుల రమాదేవి గారిని అదేవిధంగా భగవద్గీత పోటీలలో బాగా చదివిన విద్యార్థుల్ని సనాతన ధర్మ సమితి అధ్యక్షులు తోట సాయిబాబా మొదటి ద్వితీయ తృతీయ ఉత్తమ ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఎంపిక చేశారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బత్తుల నానాజీ వీరభద్రుడు గద్దె కమిటీ అధ్యక్షులు వాపు చర్ల రవి ఇతర సంఘ సభ్యుల ఆధ్వర్యంలో తోట సాయిబాబాను, బత్తుల రమాదేవి లను గద్దె కమిటీ సభ్యులు. మహిళా సంఘ సభ్యులు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ప్రతిరోజు సాయంత్రం ఆర్యవైశ్య సంఘ మహిళల చే లలిత సహస్రనామం విష్ణు పారాయణం ఆలయంలో నిర్వహిస్తున్నారు



# జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వనిత

**చాగల్లు,అక్టోబర్16,ప్రభాత వార్త**

రాష్ట్రంలో ప్రతి వర్గానికి కుల, మత, ప్రాంత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నప్పటికీ.. వైద్య రంగంలో అనేక సంస్కరణలతో పేదలకు కూడా కార్పొరేట్ విద్యం అందిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి మనసును గెలిచిన కార్యక్రమం, ఆయనకు సంతృప్తిని ఇచ్చిన కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష అని రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వనిత తెలిపారు. సోమవారం చాగల్లు మండలం మల్లవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని హెూంమంత్రి ప్రారంభించారు.క్యాంపులో అందిస్తున్న వైద్య సేవల తీరును మంత్రి పరిశీలించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించడంతో పాటు.. వారి ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, మన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నప్పటికీ అందరికీ ఆరోగ్యం అందించాలి, వారి అయుస్సుని ఇంకా పెంచాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలిపారు.రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ వైద్యులు ఎవరూ ఇంటివద్దకు వచ్చి పేద ప్రజల ఆరోగ్యక్షేమాలు తెలుసుకుని సేవలు అందించిన దాఖలాలు లేవన్నారు. దేశంలోనే మొదటిసారిగా స్పెషలిస్టులను ఇంటివద్దకు తెచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి సచివాలయంలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు.ఉచితంగా వైద్య పరీక్షలు చేయడం, మందులు ఇవ్వడంతో పాటు అవసరమైన ప్రతి ఒక్కరికీ వైద్య సలహాలు ఇస్తున్నారని, అవసరమైతే పెద్ద పెద్ద ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారని తెలిపారు. ప్రతి సచివాలయ పరిధిలో ప్రతి ఇంటికి కూడా వాలంటీర్స్ వెళ్లి వారి ఆరోగ్య సమస్యలపై ఆరా తీయడంతో పాటు. వారసత్వం, జన్యుపరంగా వచ్చే దీర్ఘకాలిక వ్యాధులైన థైరాయిడ్, షుగర్, బీపీ వంటి సమస్యలకు వైద్యం అందించడంతో పాటు ఖరీదైన మందులు కూడా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఏ గ్రామానికి, ఏ ప్రాంతానికి వెళ్లినా జగనన్న ఆరొగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు ఎంతో ఖరీదైన మందులను కూడా అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులతో పాటు చిన్నపిల్లలకు గుండె ఆపరేషన్ వైద్య నిపుణులు, ఇతర వ్యాధులకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు..




# జగనన్నకు చెబుదాం

## – స్పందనకు 374 అర్జీల

**ఉమ్మడితూర్పు గోదావరి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం ప్రతి వారం నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యమైన పరిష్కారం అందించాలని జిల్లా కలెక్టర్ డా. కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమానికి జిల్లా కలెక్టరు డా. కృతికాశుక్లా.. డీఆర్వో కె.శ్రీధర్ రెడ్డిబీ జెడ్పీ సీఈవో ఎ.రమణా రెడ్డి, కెఎస్ఈజెడ్ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ, డీపీవో ఆర్.విక్టర్ లతో కలిసి హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి వినతులను సావధానంగా విని, సమస్యలను పరిష్కారించ వలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ కృతికా శుక్లా సూచిస్తూ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, భూములు సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం-374 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్నకు చెబుదాం- స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోపు పరిష్కారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. అర్జీదారుని సమస్యలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఫోటోలు పరిష్కార నివేదికకు జత చేయాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# త్రిమూర్తులు ఒకే పీఠంపై నెలకొన్న క్షేత్రం అన్నవరం

## స్వరూపానందేంద్ర సరస్వతి

## సత్యదేవునికి ముత్తంగి సేవ ప్రారంభించిన పీఠాధిపతి

**అన్నవరం (శంఖవరం) అక్టోబర్ 16 ప్రభాతవార్త**

త్రిమూర్తులు ఒకే పీఠంపై నెలకొన్న క్షేత్రం అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానమని, విశాఖ శారద పీఠాధిపతి స్వరూపనంద సరస్వతి పేర్కొన్నారు. అన్నవరం సత్యనారాయణ స్వామివారి కి వ్రత పురోహితుల సంఘం తయారు చేయించిన ముత్యాల అభరణాలను స్వామివారికి అలంకరించి ముత్తంగి సేవను ప్రారంభించారు . ప్రతి సోమవారం నిర్వహించే ఈ సేవను ప్రథమంగా స్వరూపానంద స్వామీ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వరూపానంద సరస్వతి మాట్లాడుతూ త్రిమూర్తులు ముగ్గురు ఒకే పీఠంపై ఉన్న క్షేత్రం అన్నవరం అని దేశంలో ఇటువంటి క్షేత్రం మరొకటి లేదని కోరిన కోరికలు తీర్చి నూతన వధువు వరులు వ్రతాలు నిర్వహించే క్షేత్రం అన్నవరం అని ఆయన పేర్కొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ముత్యాల ఆభరణాల తయారీలో నైపుణ్యాన్ని అభినందించారు.. సుమారు మూడు కిలోల బరువైన ముత్యాలు, మణులు, నవరత్నాలను ఆభరణాల కోసం వినియోగించినట్లు వ్రత పురోహితుల సంఘం మాజీ అధ్యక్షులు నాగాభట్ల రవిశర్మ పీఠాధిపతులకు వివరించారు. సేవ కోసం ప్రత్యేకంగా ముత్యాల గొడుగును కూడా తయారు చేయించామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ చైర్మన్ ఐవి రోహిత్ ట్రస్ట్ బోర్డు నెంబర్లు బద్రి నారాయణ భక్తుడు అధికారులు పురోహితులు పాల్గొన్నారు



# బ్రహ్మచారిణి అవతారంలో అమ్మవారు.

**మామిడికుదురు.అక్టోబర్16 (ప్రభాతవార్త).**

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు సోమవారం పెదపట్నంలంక కనకదుర్గమ్మ అమ్మవారు, బ్రహ్మచారిని అవ తారంలో భక్తులకు దర్శన మిచ్చారు.శతచండీ యాగ సహిత శరన్నవరాత్రుల్లో భాగంగా రెండవ రోజు పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి సన్నిధిలో ఆండాళ్ తాయార్ అమ్మ వారికి కుంకుమార్చనలు, సహస్రనామ పూజ నివేదన,మంగళా శ్యాసనం నిర్వహించారు. అదేవిధంగా మండల పరిధిలోని పలు ఆలయాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.



# రాజమండ్రిలో కాంచీపురం నారాయణి సిల్క్స్

## -పట్టు చీరల ప్రాశస్త్యాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరించేలా -అట్టహాసంగా ప్రారంభం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 16 (ప్రభాతవార్త):**

పట్టు చీరల ప్రాశస్త్యాన్ని తెలుగు రాష్ట్రాల్లో మరింతగా విస్తరించాలనే ఉద్దేశంతో రాజమండ్రిలో కాంచీపురం నారాయణ శిల్క్స్ ను ప్రారంభించామని పివీఎస్ అభినయ్, ఎస్ సురేష్,టి కేశవా గుప్తా, టి రాకేష్ భాగస్వాములు తెలిపారు. సోమవారం రాజమండ్రి కోటగుమ్మం సెంటర్లో కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతులు పూజ్య శ్రీ పరిపూర్ణానంద స్వామి చేతులు మీదుగా షోరూంను ప్రారంభించగా ప్రసిద్ధ సినీ తార కుమారి శ్రీలీల జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పివీఎస్ అభినయ్ మాట్లాడుతూ 2019లో కాంచీపురంలో నారాయణి సిల్క్సను నెలకొల్పామని దినదినాభివృద్ధి చెంది రాజమండ్రిలో ఎనిమిదవ షోరూంను ప్రారంభిస్తున్నామన్నారు. ప్రారంభ ఆఫర్లుగా ప్రతీ 15 వేల కొనుగోలు పై 20 గ్రాముల వెండి నాణాన్ని ఉచితంగా అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా ఈ షోరూంలో అందించే ప్రారంభోత్సవ ఆఫర్లు చేజార్చుకోవద్దని కస్టమర్లకు సూచించారు.



# భక్తి శ్రద్ధలతో ఉర్సు ఉత్సవం.

మామిడికుదురు. అక్టోబర్16 ప్రభాతవార్త.

మామిడికుదురు మండలం లోని కొమరాడ గ్రామంలో సయ్యద్ మొహమ్మద్ ఖాదర్ షరీఫ్ షా ఖాదరి ఉర్ఫ్ హాజీ మస్తాన్ బాబా "కంబల్ పోష్"ప్రార్ధనా స్థలం వద్ద సోమవారం హజరత్ మహబూబ్ సుబహానీ,కరీముల్లా షా ఖాదరీ వార్ల ఉర్సు ఉత్సవం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మగటపల్లి గ్రామంలోని షేక్ గౌస్ స్వగృహం వద్ద నుండి ఫకీర్ల సమ్మేళనంతో గంధం ఊరేగింపు కొమరాడ వరకు జరిగింది. సాయంత్రం నమాజు అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు జరిగాయి. ప్రార్ధనాస్థలం ట్రస్టీ ఎండివై షరీఫ్ షా ఖాదరీ ఆధ్వర్యంలో భక్తులందరికీ భోజన సదుపాయాలను ఏర్పాటు చేశారు.



## 'బాబుతో నేను' ...ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ..

అంబాజీపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త..

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడుని వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిందని, ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఎండగడుతూ గంగలకుర్రు అగ్రహారం పంచాయతీ పరిధిలోని గంగలకుర్రు మలుపు వద్ద నుండి టిడిపి శ్రేణులు ఇంటింటికి తిరుగుతూ 'బాబుతో నేను' కరపత్రాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ ఇన్చార్జి నాగాబత్తుల వెంకట సుబ్బారావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ళుగా అభివృద్ధిని అటకెక్కించి, అరాచకత్వాన్ని పెంచి పోషిస్తుందన్నారు. నిరూపణ కాని కేసులలో చంద్రబాబును ఇరికించి పైశాచికానందం పొందుతుందన్నారు. వైసీపీకి తగిన బుద్ధి చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని, చంద్రబాబు వెనుక మేమున్నామంటూ.. వైసీపీ ప్రభుత్వానికి తగిన శాస్తి జరిగే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల శాఖ ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, సాంస్కృతిక విభాగం జిల్లా అధికార ప్రతినిధి రవణం రాము, యూనిట్ ఇన్చార్జి గుబ్బల నాగ వెంకటరమణ, బూత్ కన్వీనర్ మందా నాగరాజు, మట్టపర్తి రెడ్డమ్మ, కడలి కొండ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛభారత్ ను మరిచారా?

'చెత్త' కుప్పలతో దర్శనమిస్తున్న ప్రధాన రహదారులు, కంపు కొడుతున్న వీధులు..

'చెత్త' సమస్యతో సతమతమవుతున్న మేజర్ పంచాయతీ..

'స్పందన'లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ..

అంబాజీపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త..

కొబ్బరి వాణిజ్య కేంద్రంగా దేశంలోనే ద్వితీయ స్థానంలో ఉండి,ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న అంబాజీపేటను 'చెత్త' సమస్య పట్టిపీడిస్తోంది. మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో ఒకచోట చెత్తను డంపింగ్ చేసే ప్రదేశం ఉన్నా వెయ్యలేని పరిస్థితి.. మరో చోట చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రం ఉన్నా దాన్నీ వినియోగించుకోలేని పరిస్థితి.. ఈ రెండు ప్రదేశాలలోనూ స్థానిక నివాస ప్రజలు వెలుబుచ్చిన అభ్యంతరాలను పరిష్కరించేందుకు గ్రామ, మండల, రెవెన్యూ, జిల్లా అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించక పోవడంతో పాటు గ్రామ, మండల, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మనస్ఫూర్తిగా ప్రయత్నాలు చేయకపోవడంతో 'చెత్త' సమస్య గ్రామ ప్రజలకు చికాకు తెప్పిస్తోంది. రెండు ప్రాంతాలలోని స్థానిక నివాస ప్రజలతో చర్చించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు కొంత సమయం గడువు ఇవ్వాలని, డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొంటామని ఇచ్చిన హామీలు రెండుసార్లు విఫలమయ్యాయి. దీంతో ఆ రెండు ప్రాంతాల నివాసితులు మరింత భీష్మించడంతో 'చెత్త' సమస్య రోడ్డెక్కింది. గత మూడు నెలలుగా చెత్తను డంపింగ్ చేసేందుకు వీలు లేకపోవడంతో ఎక్కడికక్కడే గుట్టలుగా పేరుకుపోతుంది. ఆ గుట్టలకు పంచాయతీ సిబ్బందితోపాటు స్థానికులు నిప్పు పెట్టడంతో దుర్గంధంతో కూడిన పొగ వెదజల్లడంతో కళ్ళ మంటలతో పాటు గొంతు నొప్పి రావడం, ప్రధాన రహదారులపై దట్టంగా పొగ కమ్ముకోవడంతో ప్రధాన రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగిన సంఘటనలూ ఉన్నాయి. దీంతో స్థానికులతో పాటు స్థానికేతరులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై అధికారులను వివరణ కోరగా చెత్తను డంపింగ్ చేసేందుకు స్థలాన్ని కొనుగోలు చేసే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆదాయ, జనాభా ప్రాతిపదికన ఉమ్మడి తూర్పు జిల్లాలో రెండవ స్థానంలో ఉన్న మాచవరం గ్రామపంచాయతీలో నెలకొన్న 'చెత్త' సమస్యను తరగతి గతిన పరిష్కరించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగే 'స్పందన'లో ఫిర్యాదు చేశారు. డిప్యూటీ తహసిల్దార్ పి.నాగ పద్మలక్ష్మి, ఎంపీడీవో కె. సత్యనారాయణలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ మాట్లాడుతూ మాచవరం గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న 'చెత్త' సమస్యను పరిష్కరించడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని, 'స్వచ్ఛభారత్' పేరుతో రోడ్లపైకి చీపుర్లుతో వచ్చే ప్రజాప్రతినిధులు ఏమయ్యారని ప్రశ్నించారు. సున్నితమైన సమస్యను పరిష్కరించేందుకు ఎన్నాళ్లు సమయం తీసుకుంటారని, దట్టమైన పొగ, దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, ఈ 'చెత్త' సమస్యను పది రోజులలోగా పరిష్కరించకుంటే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, నిరాహార దీక్షలు చేపడుతామని వెంకటరమణ హెచ్చరించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మాచవరపు శివన్నారాయణ, మహమ్మద్ ఇస్మాయిల్, ఆదుర్తి నారాయణమూర్తి, నెల్లి నాగరాజు కోట ప్రసాద్ లు ఉన్నారు.



# దాన గుణం ఔదార్యం ఉన్న వ్యక్తి సర్పంచ్ కందుల చిట్టిబాబు

-50 లక్షల విలువగల 50 సెంట్లు భూమిని

ప్రభుత్వకార్యాలయాలకు దానం చేసిన కందుల చిట్టిబాబు

-స్వర్గీయ కందుల కొండయ్య దొర, చిట్టిబాబు కుటుంబ సభ్యుల పేర్లతో ప్రభుత్వ కార్యాలయాలు నిర్మాణం

గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

దాన గుణం ఔదార్యం ఉన్న వ్యక్తి సర్పంచ్ కందుల చిట్టిబాబు అని ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు కొనియాడారు. గండేపల్లి మండలం జడ్.రాగంపేట గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు, జేసీ ఇలాక్కియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలోనే ఏ గ్రామంలోనూ ఒకే చోట సచివాలయం, ఆర్ బి కే, హెల్త్ క్లినిక్ సెంటర్లో నిర్మించలేదని, 50 లక్షలు విలువ గల, 50 సెంట్లు భూమిని దానం చేయడం స్వర్గీయ కందుల కొండయ్య దొర, కందుల చిట్టిబాబు కుటుంబాలకే చెల్లిందన్నారు. రాజకీయం ఎన్ని సంవత్సరాలు చేసాం అనేది కాదని గ్రామానికి ఏం సేవ చేసామనేది ముఖ్యమని గ్రామస్తులు జీవితాంతం చెప్పుకునే విధంగా స్థలాలు దానం చేయడం గొప్ప విషయమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఇలాక్కియా మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు లక్షల రూపాయలు విలువ చేసే సొంత స్థలాన్ని దానం చేసిన కందుల చిట్టిబాబును ఆదర్శంగా ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని, ఈ గ్రామానికి ఏ పనులు కావలసిన చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలియజేశారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఆరోగ్య సురక్షలో పాల్గొని ప్రత్యేక వైద్యులు చే వైద్యం చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వైకాపా నాయకుడు కందుల చిట్టిబాబు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానన్నారు. మూడు దఫాలు గ్రామంలో ఏకగ్రీవంగా సర్పంచ్ గాను, రిజర్వేషన్ అభ్యర్ధులను నిలబెట్టి మూడు దఫాలుగా ఉప సర్పంచ్ గా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్ళానన్నారు. గ్రామంలో కండి కాలవ బ్రిడ్జి, తాళ్లూరు పుంత రోడ్డు, జాతీయ రహదారికి వెళ్లే రోడ్డు వెయ్యాలని ఎమ్మెల్యేను జేసీని చిట్టిబాబు కోరారు. ఈ కార్యక్రమంలో కందుల చిట్టిబాబు దానం చేసి స్వర్గీయ కందుల కొండయ్య దొర, కందుల చిట్టిబాబు, కందుల వీర్రాజు పేర్లమీదుగా 50 సెంట్లు స్థలంలో నిర్మించిన సచివాలయం, ఆర్ బి కే, హెల్త్ క్లినిక్ సెంటర్లను ఎమ్మెల్యే జేసీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొరబాబు, జడ్పిటిసి పరిమి వెంకటలక్ష్మి మంగతాయారు బాబు, వైస్ ఎంపీపీ కుంచే రాజా, వైకాపా నాయకులు కందుల గోవింద చౌదరి, కంటే సురేంద్ర, బుజ్జి, యువ నాయకులు కందుల విజయ్, కందుల వినయ్, గ్రామ సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.





## శ్రీ భావనారాయణ స్వామి ఆలయం లో స్వాములకు భవానీలకు బిక్ష ఏర్పాట్లు పూర్తి

కాకినాడ రూరల్, అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

సర్పవరం క్షేత్రంలో స్వయంభూగా వెలసిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి ఆలయం ప్రాంగణంలో పుల్ల జగన్నయకులు గురుస్వామి ఆశీస్సులతో సోమవారం నుండి మాలధారన చేసిన స్వాములకు, భవానీలకు అన్నదానం కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రతిరోజు మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేసినారు. 12 సంవత్సరాల నుండి అన్నదాన కమిటీ, గ్రామస్తులు, దాతల సహకారంతో కార్తీక మాసం చివర వరకు అన్నప్రసాదాన్ని వితరణ చేయడం జరుగుతుందని అన్నదాన కమిటీ సభ్యులు తెలిపారు. సోమవారం పుల్ల చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, వైసిపి నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలో సుమారు 500 మంది స్వాములకు, భవానీలకు బిక్ష ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు, అన్నదాన కమిటీ సభ్యులు రెడ్డి శ్రీను, మానేపల్లి సత్తిబాబు, వేదుల్ల రామారావు, కొప్పిశెట్టి బావనారయణ, రాజు, మామిడాల ప్రభాకర్ రావు, పుల్ల సురేంద్ర , చొడప నీడి శివ,పుల్ల చక్రధర్,సత్తిబాబు,పుల్ల భావనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధి సంక్షేమ ప్రదాత జగనే మరోసారి సీఎం

-మాజీ మంత్రి తోట నరసింహం

కాకినాడ అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లోనే అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా వినూత్న సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకుంటున్న అభివృద్ధి సంక్షేమ ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి సీఎం కాబోతున్నారని మాజీ మంత్రి తోట నరసింహం ఆయన తనయుడు శ్రీరామ్ జి అన్నారు. జగ్గంపేట మండలం మామిడాడలో శరకణం అచ్చిరాజు(పెద్ద) ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టిన విధంగా వినూత్న ప్రభుత్వ పథకాలు సంక్షేమ పథకాలతో జగన్ ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఎవరు ఎన్ని చెప్పినా మరోసారి జగన్ సీఎం కావడం తధ్యమని ఆయన ధీమావ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో తోట శ్రీరామ్ జి ఉభయగోదావరి జిల్లాల ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గుల్లా ఏడుకొండలు, గఫూర్, రామకుర్తి మూర్తి, పరిమి వెంకటేశ్వరరావు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గండేపల్లిలో బాబుతో నేను.. జ్యోతుల నెహ్రూ

గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

అక్రమ అరెస్టు చేసి జైల్లో చంద్రబాబు నాయుడిని హింసిస్తున్నారని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. గండేపల్లి గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. చంద్రబాబు పై అన్యాయంగా ఏవిధంగా అక్రమ కేసులు పెట్టారో వాటిని పొందుపరిచి కరపత్రాలను రూపొందించారు. చంద్రబాబు నాయుడు భవిష్యత్తు గ్యారెంటీ ఇస్తూ మేనిఫెస్టో రూపొందించిన కరపత్రాన్ని జత చేసి ఇంటింటికి బాబుతోనేను కరపత్రాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గ్రామాలలో కనీస వసతులు కూడా జగన్ ప్రభుత్వం కల్పించలేకపోయిందని, ప్రజల ఇక్కట్లను పట్టించుకోవడం లేదని అన్నారు. కనీస వసతులు లేక గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేకపోయాయని తెలిపారు. జగన్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల కక్ష సాధింపులపై పెట్టే శ్రద్ధ అభివృద్ధి మీద లేదని ఎద్దేవా చేశారు. గ్రామంలోని చంద్రబాబు నాయుడు విడుదలకై దసరాను పురష్కరించుకుని గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని చంద్రబాబునాయుడు కోసం జ్యోతుల నెహ్రూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, బొల్లంరెడ్డి రామకృష్ణ, యలమాటి కాశి, వెంపాటి రాజు, యర్రంశెట్టి బాబ్జి, ఇప్పెర్ల బాబి, ఇప్పెర్ల సురేష్, గారపాటి గంగాధర్, బోండా శీను బాబు, పైలా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సౌరజ్ గనోరే ....

రంపచోడవరం. అక్టోబర్ 16 : ప్రబాతవార్త-

ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు. వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే.రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్. రంపచోడవరం ఐ టీ డి ఎ.ఏపీఓ జనరల్ సి హె శ్రీనివాసరావు ఇరువురు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఈవారం సుమారు 30 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెపారు. రంపచోడవరం మండలంలోని భూపతిపాలెం ప్రాజెక్టు మెయిన్ కెనాల్ పూడికతీతలు తీయించాలని అదేవిధంగా ప్రాజెక్టు కెనాల్ రంప గ్రామంలోని నీరు బయటికి పోవుచున్నదని మరమ్మతులు చేపట్టాలని అదేవిధంగా ముసురుమిల్లి ప్రాజెక్టు లీకేజీలకు మరయమ్మత్తులు చేయాలని అదేవిధంగా భూపతిపాలెం ప్రాజెక్ట్. ముసుమిల్లి ఈ రెండు ప్రాజెక్టుల ద్వారా రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు ఏర్పాటు చేయాలని రంపచోడవరం మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి బంధం శ్రీదేవి. ఎంపీటీసీ కుంజం వంశీ. సర్పంచులు కుంజం వెంకటలక్ష్మి. కారం కుమారి. కంగాల శ్రీనివాస్ దొర. బంధం పోతున్న దొర. రైతులు దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామంలోని గిరిజన రైతులకు సంబంధించిన సుమారు 300 ఎకరాలకు సాగునీరు అందించే ఎత్తిపోతల పథకం 1980 సంవత్సరంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రస్తుతము ఈ ఎత్తిపోతల పథకం పనిచేయడం లేదని వెంటనే మరమ్మత్తులు చేసి సాగునీరు ఏర్పాటు చేయాలని అదేవిధంగా కొత్త కరెంటు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయాలని బంధం పోతున్న దొర. గంగాల శ్రీనివాసరావు దొర. కంగల సూర్యారావు రైతులు దరఖాస్తు సమర్పించారు. వైరామవరం మండలం చావిటి దిబ్బల గ్రామంలో గ్రామ కంఠంనకు సంబంధించిన రోడ్డు పక్కన ఉన్న సుమారు 1/2 ఎకరం భూమిని గిరిజనేత్రుడు ఆక్రమించుకొని ఈ స్థలములో ఆరు కొట్టు గదులు కట్టుతున్నారని దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ బచ్చల చిన్న అమ్ములు. ముళ్ళ సూరిబాబు. పండా సతీష్ బాబు దరఖాస్తు సమర్పించారు. రాజవొమ్మగి మండలం ఉల్లాకులపాడు గ్రామంలో ఎక్కువమంది విద్యార్థులు స్కూల్లో ఉన్నారని ఈ స్కూల్లో ఒక టీచర్ కలర్ అని ఇంకొక టీచర్ని నియమించాలని పండాల బొజ్జి రెడ్డి. మంగ వీరబాబు. కాకూరి లక్ష్మణ్ రెడ్డి. దరఖాస్తు సమర్పించారు. పందిరి మామిడి చెవిటి దిబ్బల గ్రామాల మధ్యలో గల ఇమ్మిడివరం వాడపల్లి మధ్యలో మూడు కిలోమీటర్ల రోడ్డు రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే మూడు కిలోమీటర్ల సంబంధించిన రోడ్డు పూర్తిచేయాలని కింటూ కూరి సూరిబాబు. కింటూకూరి రాంబాబు దరఖాస్తు సమర్పించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్. డి.ఎస్ శాస్త్రి. డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్. ఎపిడీ వెలుగు ఎ. శ్రీనివాసరావు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి. డేవిడ్ రాజ్.ఎండి. యూసఫ్. సుబ్బయ్య. జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు సీనియర్ మేనేజర్ ముర్ల నాగ వెంకట రాజారెడ్డి . డాక్టర్ ఇందిరా . డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి. శ్రీహరి.డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయి సతీష్. శ్రీరామచంద్రమూర్తి . పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్. రాజేంద్ర బాబు. శ్రీనివాసరావు . పోస్టుమార్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్. వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు సిహెచ్ కెవి చౌదరి. సావిత్రి డి ఎల్ డి వో. కే కోటేశ్వరరావు. న్యాయవాది ఏవి సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.



## పెద్దాపురం సి.ఐ గా రవికుమార్ బాధ్యతలు

పెద్దాపురం/గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా రవికుమార్ నియమితులయ్యారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా పెద్దాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించినా అబ్దుల్ నబీ ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో విజయవాడ సిసిఎస్ లో విధులు నిర్వహిస్తున్న రవికుమార్ ను పెద్దాపురం బదిలీ పై రాగ సోమవారం బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భముగా స్టేషన్ సిబ్బంది సి.ఐ రవికుమార్ కు అభినందనలు తెలిపారు



# గాయత్రీ దేవిగా దర్శనమిచ్చిన వాసవీమాత..

అంబాజీపేట,అక్టోబర్ 16, ప్రభాతవార్త..



దేవి శరన్నవరాత్రుల మహోత్సవంలో భాగంగా అంబాజీపేట బస్ స్టేషన్ సమీపంలో ఉన్న శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవీ మాత 'గాయత్రీ దేవి'గా భక్తులకు సోమవారం దర్శనమిచ్చారు. దేవి నవరాత్రుల పురస్కరించుకొని మండలంలోని పలు గ్రామాల్లో నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానిక పశువుల మార్కెట్ ఆవరణలో ఉన్న శ్రీ విజయ కనకదుర్గ అమ్మవారి ప్రత్యేక పూజలు, కుంకుమార్చణలు నిర్వహించారు. పెద్దవీధి శివారు శ్రీ వీణా శ్యామలాంబ, శ్రీ విజయ బేతాళ స్వామి వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా పొనుగుపాటి

రావులపాలెం, అక్టోబర్ 16 ( ప్రభాతవార్త) :



బీజేపీ ఎస్సీ మోర్చా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షుడిగా కొత్తపేట మండలం పలివెల శివారు పూజారి పాలెంకు చెందిన పొనుగుపాటి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు నుంచి నియామక పత్రం అందుకున్నట్లు సోమవారం శ్రీనివాస్ తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పలు పదవుల్లో పనిచేసిన ఆయన బీజేపీ పట్ల ఆకర్షితులై పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశ అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీ సిద్ధాంతాలు నచ్చి 2019లో బీజేపీలో చేరానని, క్రమశిక్షణతో పార్టీలో మెలిగే తనకు అతి తక్కువ సమయంలోనే ఎంతో నమ్మకంతో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబుకు తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఏపీ బీజేపీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు సోము వీర్రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యోజీ వేమా, జిల్లా ఇన్చార్జి పొట్లూరి రాంమోహనరావుకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న దళిత నాయకుడు పొనుగుపాటి శ్రీనివాస్ నియామకం హర్షణీయం అని కొత్తపేట నియోజకవర్గ బీజేపీ నాయకులు అన్నారు. రాష్ట్ర నాయకుడు తమలంపూడి రామకృష్ణారెడ్డి, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి అయినవిల్లి సత్తిబాబు గౌడ్, గోనెమడతల కనకరాజు, సలాది రామకృష్ణ, పాలూరి సత్యానందం, గంధ్రోతు వీరగోవిందరావు, మేడిశెట్టి వెంకట్రావు, కొవ్వూరి సీతారామిరెడ్డి, సంపతి కనకేశ్వరరావు, నల్లా శ్రీరాంప్రసాద్, మద్దింశెట్టి శ్రీనివాసరావు, గంధం వీరభద్రం, నందం శ్రీలక్ష్మి, తలారి లలిత, ద్వారంపూడి సీతారత్నం, శిష్టా సూర్య కుటుంబరావు, కుడిపూడి దావీదు, గూడవల్లి రాంబాబు తదితరులు హర్షం చేసారు.

# బాల్య వివాహాలు నిర్మూలించాలి ఎంపీడీవో శివరామకృష్ణయ్య

శంఖవరం అక్టోబర్ 16 ప్రభాతవార్త

బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ఎంపీడీవో శివరామకృష్ణయ్య పేర్కొన్నారు మండలంలోని మండపం గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారినీ పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించిన ప్రోత్సహించిన చట్టరీత్యా నేరమని వివాహాలు జరిపిస్తే జరిగే అనార్థాలను గురించి వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేయకూడదని పేర్కొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ 18 ఏళ్లు లోపు వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలపై ఉందని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించడం ద్వారా వాటిన అరికట్టవచ్చని ఆయన పేర్కొన్నారు. నిత్యం ప్రజల్లో బాల్య వివాహాల గురించి సమావేశాలు నిర్వహించాలని ఆయన కోరారు. అనంతరం బాల్యవాహాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యం సెక్టార్ సూపర్వైజర్ రజిని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



# మెరుగైన వైద్య సేవల కోసమే ఆరోగ్య సురక్ష సర్పంచ్ మాణిక్యం

శంకవరం అక్టోబర్ 16 ప్రభాతవార్త

ప్రజలకు చేరువుగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతోనే ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిందని మండపం గ్రామ సర్పంచ్ మాణిక్యం పేర్కొన్నారు.. మండలంలోని మండపం గ్రామంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంను ప్రారంభించారు వివిధ వైద్య పరీక్షలకు ఎంపికైన రోగులకు కమిషనర్ కిట్లు పంపిణీ చేశారు. డాక్టర్ రాజీవ్ మాట్లాడుతూ వైద్య శిబిరానికి వచ్చే ప్రజలకు బిపి, చక్కెర వ్యాధి, కంటి వైద్యం తో పాటు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి నిర్ధారణా పరీక్షలు నిర్వహించి మందులు అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సర్పంచ్ మాణిక్యంమాట్లాడుతూ ప్రజల వద్దకే వెళ్లి... ఆరోగ్య సమస్యలు తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలనే వినూత్న కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రజలకు ఎంతో ప్రయోజనాన్ని చేకూరుస్తుందని, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివరామకృష్ణయ్య ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని పద్మావతి సూపర్వైజర్ రజిని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు




# నారాయణస్వామి భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు తగదు

## మాజీ మేయర్ సుంకర పావని

కాకినాడ అక్టోబర్ 16 (ప్రభాతవార్త):



డిప్యూటీ సీఎం నారాయణస్వామి భువనేశ్వరి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను మాజీ మేయర్ కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని తిరుమల కుమార్ తీవ్రంగా ఖండించారు.భువనేశ్వరమ్మ కాలిగోటికి సరిపోని జగన్ రెడ్డి పాలెగాళ్లు భువనేశ్వరమ్మ గురించి మాట్లాడితే నాలుక కోస్తాం అని సుంకర పావని హైచ్చరించారు. వైసీపీ అధికారంలోకి రావటానికి తల్లీనీ, చెల్లిని పాదయాత్ర చేయించి పార్టీ నుండి బైటకు తోసిన మీ చరిత్ర అందరికి తెలుసునని పావని అన్నారు. తల్లి నీ హత్యచేయటానికి కుట్రపన్ని రెండు సార్లు కార్ ఆక్సిడెంట్ చేయించిన మీ నేరచరిత్ర అందరికి తెలుసనీ.ఆస్తులు దోచుకోవడానికి,రాజకీయాలకి అడ్డుగా ఉన్నారని సొంత చిన్నాన్న నీ హత్యచేయించిన రాక్షసుడు మీ నాయకుడని అటువంటి నేరచరిత్ర గలిగిన నాయకుడికి నువ్వు తొత్తువని, ఇకనైన ఇటువంటి వాగుడు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని సుంకర పావని హైచ్చరించారు.

# ఆదిత్య అగ్రికల్చర్ ఇంజనీరింగ్ విభాగంలో శిక్షణ

గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త):

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల కు చెందిన అగ్రికల్చర్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సాఫ్ట్ వేర్ లు అనగా ఆర్క్ -జి.ఐ.ఎస్, సర్ఫర్, ఆర్క్ -స్వాట్, సర్ దేవ్ లను వినియోగించి వ్యవసాయం తక్కువ వ్యయంతో లాభసాటిగా చేసుకోవచ్చు అనే విషయాలపై తగు సూచనలు సలహాలు అందించేందుకు శిక్షణ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ వర్క్ షాప్ లో డాక్టర్ వై.ఎస్.ఆర్.హార్టికల్చర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఇంజనీరింగ్ విభాగం లో డా. ఎన్.వి.గౌతమ్ దీక్షితులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం సీనియర్ రీసెర్చ్ ఫెలో, నాగ హరి సాయిరాం రిసోర్స్ పర్సన్ గా పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విజ్ఞానదాయకంగా సాగిన రెండు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ బి.కృష్ణకాంత్ మాట్లాడుతూ ఇటువంటి వర్క్ షాప్ లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కలగడమే కాకుండా వారి అనుమానాలను నివృత్తి చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అని అభిప్రాయపడ్డారు.రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న డా. ఎన్.వి.గౌతమ్ దీక్షితులు,నాగ హరి సాయి రామ్ లను ఆదిత్య తరపున జ్ఞాపికను ఇచ్చి దుశ్శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. గౌతమ్ సింగ్ వ్యవహరించారు.




# గవర్నర్ చేతుల మీదుగా అవార్డ్ తీసుకున్న గోకవరం చెందిన ప్రొఫెసర్ మామిడన్న శ్రీధర్

గోకవరం అక్టోబర్ 16 ప్రభాత వార్త

కొత్త పుస్తకాలు రాయాలనే సంకల్పం.. సంస్కృతి, సాంప్రదాయాల పై అధ్యయనం... ప్రజలకు ఉపయోగపడే రచనలు ఉండాలని తపన..కొన్ని సంవత్సరాల్లో 28 పుస్తకాలు రాసి, సమాజ సేవా అవార్డుకు, హ్యూమన్ రైట్స్ అవార్డులకు ఎంపిక అయ్యారు.. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా తీసుకున్నారు... గోకవరం మండలానికి చెందిన మామిడన్న శ్రీధర్ ప్రొఫెసర్.. ఇతర దేశాల్లో సైతం వివిధ రకాల కార్యక్రమాల్లో పాల్గొన్నారువిద్య సాహిత్యంలో ఆయన చేసిన సామాజిక సేవకు గుర్తింపుగా, నేషనల్ లెవెల్ అవార్డు ని, పశ్చిమ బెంగాల్ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అందుకున్నారు, శ్రీధర్ చేసిన సామాజిక కృషికి ముఖ్యంగా మేఘాలయలో పాశ్చాత్య సాహిత్యం ప్రభావం పై చేసిన సేవ కి అవార్డు ఇచ్చారు. డా. బి.ఆర్. అంబేద్కర్ వారసత్వ సాహిత్య సామజిక సేవ చేసేవారికి మాత్రమే శ్రీధర్ సాధించిన విజయాలు జ్ఞానం యొక్క పరివర్తన శక్తిని సామాజిక సంక్షేమానికి అంకితం చేశాయి. ప్రొఫెసర్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. తాను గత 7 సంవత్సరాలుగా మేఘాలయ ఇతర ఈశన్య రాష్ట్రము లో విద్య అక్షరాస్యత పై పరిశోధనలు చేసానని, ఎన్నో పరిశోధన పత్రాలు, దేశం విదేశాలలో రీసెర్చ్ జర్నల్స్ పబ్లిష్ చేశామని, ఆ విధంగా సమాజానికి మంచి మార్గాన్ని అందిస్తున్నానని, డాక్టర్ బి.ఆర్ అంబేత్కర్ యొక్క లేగసీ ని, ప్రజలలోకి తీసుకొని వెళ్లడం వలన, నేషనల్ లెవెల్ లో ఈ రాష్ట్రం నుండి తనకు మాత్రమే ఈ అవార్డు వచ్చిందన్నారు. మేఘాలయ అక్షరాస్యత, జీవవైవిధ్యం, పద్యాలు మరియు సంస్కృతిని, సమాజం ఇంకా అర్థం చేసుకోవడం కొరకు ఈ పరిశోధన పత్రాలు ని పుస్తకం రూపం లో త్వరలో అందుబాటులోకి తీసుకు వస్తుందని ఆయన తెలిపారు. మరిన్ని నేషనల్ లెవెల్ అవార్డ్స్ ప్రాసెస్ లో ఉన్నాయని చెప్పారు. సమాజ సేవ కి గుర్తింపు అవసరమని ఈ అవార్డు రావడం వల్ల ఏడు సంవత్సరాల ఖుషి గుర్తింపు వచ్చిందని ప్రొఫెసర్ శ్రీధర్ అన్నారు



# తిరిబడిగా విధులకు ఉద్యోగులు..!! గంటలకొద్దీ వేచిచూస్తున్న ప్రజానికం

యానం అక్టోబర్ 16, ప్రభాతవార్త:

యానం నియోజకవర్గం యానాం లో పలు ప్రభుత్వశాఖల్లో ఉద్యోగులు తీరిబడిగా సమయపాలన పాటించకుండా విధులుకు హాజరవుతుండటంతో వివిధ పనులమీద వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి రోజు ఉదయం 9.45 అయినప్పటికి ఎవరూ విధులకు రావడం లేదని ఆఫీసుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయని సోమవారం పలువురు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఆర్ఎఒకు సైతం ఈ సమస్యపై పిర్యాదు చేస్తామని అంటున్నప్పటికి ఉద్యోగులు ఎవరూ భయపడని పరిస్థితినెలకొందన్నారు. విధులకు ఆలస్యంగా రావడం ' వెంటనే ఏదో పనిమీద బయటకు వెళిపోవడంకు తోడు మూవ్మెంట్ రిజిష్టర్ లో సైతం తాము ఎక్కడికి వెళుతున్నదీ నమోదుచేయడం లేదన్నారు. తమ సొంతపనుల పై బయటకు వెళ్లిపోయి గంటలకొద్దీ ఉండి తరువాత వస్తున్నారని అప్పటివరకు ప్రజాపనులపై వచ్చే స్థానికులు వేచిచూడాల్సివస్తుందన్నారు. కొంతమంది కాకినాడలో నివాసం ఉంటున్నారని సమయానికి రారని, కోపరేటివ్ శాఖలో విధులు నిర్వహిస్తున్న రజాక్ ప్రతిరోజు ఆలస్యంగా వస్తున్నారని దీంతో ఆయనకోసం వచ్చే స్థానికులు ఎదురుచూడాల్సివస్తుందన్నారు. దీనిపై రజాక్ను వివరణ కోరగా మేము ఎవరికీ సమాధానం చెప్పాల్సిన పనిలేదని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. మాపై అధికారులుకు పిర్యాదు చేసినప్పటికి నాలుగు సెక్షన్లు ఉన్నాయని వాటిలో ఏదో ఒక సెక్షన్ చూడడానికి బయటకు వెళానని చెబుతానని లెక్కలేనివిధంగా సమాధానమిచ్చారు.



# నిత్య అన్నదాన వ్యవస్థ లో - భక్తుల అవస్టలు ...

## అయినవిల్లి దేవస్థానం నిర్లక్ష్యం పై కామన ప్రభాకర్ రావు ఫిర్యాదు ...

అమలాపురం టౌన్, అక్టోబర్ 16 ప్రభాతవార్త.



డాక్టర్ భిఆర్ అభేడ్కర్ కోనసీమ జిల్లా అయినవల్లి లో వేంచేసియున్న ప్రముఖ పుణ్య క్షేత్రం లో శ్రీ వర సిద్ధి విఘ్నేశ్వరుని దర్శనం చేసుకోవడానికిప్రతి నిత్యం వందలాది రాష్ట్రం నలుమూలల నుండి వస్తారు. అలా వచ్చే భక్తులకు నిత్య అన్నదానం వసతిని దేవస్టానం ఏర్పాటు చేసింది. ఇది రాను రాను పలు విమర్శలకు దారి తీస్తోంది. సోమవారం అయినవిల్లి విఘ్నేశ్వర స్వామిని దర్శనం చేసుకోవడానికి వచ్చిన ఈ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కామన ప్రభాకర్ రావు కుటుంబ సమేతంగా దర్శనం అయిన తర్వాత నిత్య అన్నదానం చేసే హల్ వెళ్లి భోజనాలు చేశారు. ఆ నిత్య అన్నదానం లో బియ్యంతో పాటు ఉపయోగించేవన్ని నాసి రకం వంట పదార్ధాలు వాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం కొబ్బరి పచ్చడి కూడా రుచి లేదని భక్తులు తినలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ స్వామి నిత్య అన్నదానం పధకానికి భక్తులు విరివిగా విరాళాలు ఇస్తున్నారని, దేవస్తానం అధికారులు, ట్రస్టీ సభ్యులు వారు సరియైన భోజనం ఏర్పాటు చేయడం లో విఫలం కావడంతో, దేవస్టానానికి చెడ్డ పేరు వస్తోందంటే బాధాకరమైన విషయమని ప్రభాకర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. నిత్య అన్నదానం పధకంలో లోపాలు సరిచేయాలని, ఈ విషయం పై దేవస్టానం చైర్మన్ కు, అధికారులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

# మాత శిశు సంక్షేమానికి పభుత్వం విశేషకృషి. యంపిపి వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబర్ 16, ప్రభాతవార్త.

మాత శిశు సంక్షేమానికి ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని అల్లూరి జిల్లా, రాజవొమ్మంగి మండలం, యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి అల్లూరి సీతారామరాజు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి అధ్యక్షతన జరిగింది. జడ్పిటిసి వడుగుల జ్యోతి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజవొమ్మంగి ఐ.సి.డి.ఎస్ సిడిపిఓ ఎల్ దేవమణి ఆధ్వర్యంలో సూపర్వైజర్ పి అరుణలత అధ్యక్షతన శ్రీమంతాల కార్యక్రమం జరిగింది. గర్భవతులకు మహిళా ప్రజాప్రతినిధులు బొట్టుపెట్టి, అక్షింతలు వేసి, నూతన వస్త్రాలు, గాజులు, పండ్లు అందించి అక్షింతలను వేసి ఆశీర్వదించారు. యంపిపి గోము వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో గర్భవతులు, బాలింతలు పోషకాహారానికి అంగన్ వాడి కేంద్రాలకు రాకుండా నేరుగా ఇంటి వద్దకే ఇవ్వడం జరుగుతుందన్నారు. రక్తహీనత నివారణకు 12 రకాల పోషక విలువల కలిగిన పదార్థాలను ఇస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ప్రసవానికి ముందే చేరటంతో సకాలంలో వైద్య సేవలను పొందవచ్చునని అన్నారు. ప్రసవానంతరం తల్లి బిడ్డ ఎక్స్ప్రెస్ వాహనంలో ఇంటి వద్దకే చేర్చడం జరుగుతుందని యంపిపి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎల్ దేవమణి ఎంపీడీవో ఎల్ యాదగిరేశ్వరరావు, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జడ్పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచ్ గొల్లపూడి రమణి, వైస్ ఎంపీపీ సప్ప సత్య చంద్ర రాణి, ఎంపీటీసీ కనిగిరి గంగదుర్గ, చీడిపల్లి శాంతకుమారి, సుందరమ్మ, నూకరత్నం, రమణి, ఎల్. వీరలక్ష్మి పాల్గొన్నారు.



# అమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ గా పెయ్యల.

అమలాపురం,అక్టోబరు16,ప్రభాతవార్త.

రాష్ట్రంలో ఎన్నికలకు ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేస్తామని పార్టీ జోనల్ ఇన్ ఛార్జ్ తోకల వరద రాజు పేర్కొన్నారు.రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అన్ని గ్రామాల్లో పర్యటించి పార్టీ బలోపేత%శీ% చేసేందుకు పార్టీ ఆదేశాలు ప్రకారం ప్రణాలికను సిద్దం చేస్తున్నట్లు ఆయనన్నారు.సోమవారం అమలాపురంలో జిల్లా కన్వీనర్ నల్లి శ్రీనివాస్ అధ్యక్షతన పార్టీ జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అధితిగా వరదరాజు హాజర య్యారు.ఈసమావేశంలో అమలాపురం నియోజకవర్గ ఇంచార్జిగా కుసుమ కన్నీడిని నియమించారు.అలాగే నియోజకవర్గ కన్వీనర్ గా పెయ్యల పవన్ సూర్య ను నియమించడం జరిగింది. ఈసమావేశానికి మెర్ల శాస్త్రులు,గూడపాటి విజయకుమార్,పినిపే. రంగారావు,ఈతకోట కాళేశ్వర రావు లు పాల్గొన్నారు.



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ప్రజలు బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

## ● బడంగ్‌పేట 'జనగర్జన' సభలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

హైదరాబాద్ (సరూర్‌నగర్), అక్టోబరు 16, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లను నమ్మి మోసపోవద్దని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పిలుపునిచ్చారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాయని ఆయన అన్నారు. హైదరాబాద్ నగర శివార్లలోని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లోని సిరిపురం యాదయ్య స్మారక మైదానంలో బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు నియోజకవర్గ బిజెపి జన గర్జన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు రెండూ తెలంగాణను దగా చేస్తున్నాయని అన్నారు.



మహేశ్వరం జనగర్జన సభలో ప్రసంగిస్తున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, చిత్రంలో కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, ప్రకాశ్ జావ్డేకర్ తదితరులు

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఖ్యాతి ఏ ఒక్క పార్టీది కాదనీ అది ముమ్మాటికి తెలంగాణ యువతకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి కెసిఆర్ సిఎం అయిన తర్వాత అవినీతి ఢిల్లీ వరకు పాకిందని ఆయన పరోక్షంగా కవితను ఉద్దేశించి అన్నారు. దేశంలోనే వెనుకబడిన రాష్ట్రాల్లో ఒకటిగా తెలంగాణ కావడానికి కెసిఆరే కారణమని రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు.

అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలను కెసిఆర్ నెరవేర్చకుండా మళ్లీ అధికారం కోసం ప్రజలను మభ్యపెడుతున్నారనీ తెలంగాణలోని వనరులను దోచుకుంటూ ప్రైవేటు లిమిటెడ్ చేసిన కెసిఆర్, ఆయన కుటుంబ పెత్తనాన్ని నిలువరించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకానుంది అంటే అది బిజెపిదేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బిజెపి కీలక పాత్ర వహించిందని ఆయన గుర్తు చేశారు. 1984లో బిజెపి రెండు పార్లమెంట్ స్థానాలు సాధిస్తే అందులో ఒకటి గుజరాత్‌లో మరొకటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్ అని ఆయన గుర్తు చేశారు. ఆ రోజు బిజెపి గెలుపుకు నాంది పలికిన గుజరాత్ సిఎంగా మోడీ పాలనలో మోడల్ స్టేట్‌గా తయారైందనీ తెలంగాణ మాత్రం నేటికీ వెనుకబడిన రాష్ట్రంగా ఉందని ఆయన అన్నారు.

కాంగ్రెస్‌కు, బిఆర్‌ఎస్‌కు అవకాశం ఇచ్చిన ప్రజలు ఈ సారి జరిగే ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన స్పష్టం చేశారు.

వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిజెపిని గెలిపించాలని రాజ్‌నాథ్‌సింగ్ కోరారు. మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి, జాతీయ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర బిజెపి ఇంఛార్జి ప్రకాశ్ జవడేకర్, పార్టీ నాయకులు చంద్రశేఖర్, అరుణ్‌కుమార్, దేవేందర్‌రెడ్డి, కొలన్ శంకర్‌రెడ్డి, పాపయ్యగౌడ్, జంగయ్య యాదవ్, కొప్పు బాష, సామ సంజీవరెడ్డి, గుర్రం మల్లారెడ్డి, చెరుకుపల్లి వెంకట్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల శ్రేణులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు

## ప్రవళిక ఆత్మహత్యపై కవిత మౌనం తగదు

### తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త: కాంగ్రెస్ గ్యారెంటీలతో కెసిఆర్‌కు వణుకు వచ్చింది. మా గ్యారెంటీ స్కీంలకు డబ్బులు ఎలా అని ప్రశ్నించిన కెటిఆర్ ఇపుడు మీ బడ్జెట్ గురించి ఎందుకు చెప్పడంలేదు.ప్రవళిక లాంటి వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మాకు బాధేస్తుంది. సూసైడ్‌లో ఎక్కడ కూడా ప్రేమవ్యవహారంలేదు. కెటిఆర్ విర్రవీగి మాట్లాడుతున్నారన్నారు.కెటిఆర్ సంస్కార హీనుడు. గ్యారెంటీలకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తాయి అని ప్రశ్నించాడు కెటిఆర్ మీబడ్జెట్ లెక్కలు చెప్పండి .ప్రవళిక ఆత్మహత్యపై కవిత ఎందుకు మాట్లాడటంలేదు. ప్రవళిక విషయంలో కవిత మౌనం తగదు. ఒక ఆడబిడ్డపై అబాండాలు వేస్తున్నారని మధుయాష్కి మండి పడ్డారు. కెసిఆర్ 2014,18లో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు పరచలేదు ఇపుడు కొత్తగా మోసం చేయడమే అని ఎకసెక్కాలు ఆడారు. తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపిలుగా అత్యంత కీలకమైన పాత్ర ఆచరించాం. మాకు రాజకీయ భవిష్యత్‌పై ఆలోచనలేదు. రాష్ట్రం ఏర్పడితే చాలు అనుకున్నాం. యువత ఆత్మహత్యలు బాధిస్తున్నాయి. టికెట్టు విషయంలో మాకు ఏలాంటి ఆందోళన లేదు.కొన్నిసార్లు టికెట్టు ఆశించినా రాకపోవచ్చు పార్టీ గెలుపుకోసం పనిచేయాలి ఫస్ట్‌లిస్ట్ సెకండ్ లిస్ట్ అనేది ఉండదు ఏలీస్టులో వచ్చినా అభ్యర్థి అని మధుయాష్కి అన్నారు.



శ్రీధర్‌బాబుకు వినతిపత్రం ఇస్తున్న బాల్‌రాజ్‌గౌడ్, వెంకన్నగౌడ్, విజయ్ కుమార్‌గౌడ్ తదితరులు

# వైన్స్, బార్లలో గౌడ్‌లకు 50 శాతం ఇవ్వాలి

## కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ చైర్మన్‌కు కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ వినతి

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: వైన్సు, బార్లలో గౌడ్స్‌కు 50 శాతం కల్పించే విధంగా మానిఫెస్టోలో పెట్టాలని కాంగ్రెస్ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ డి.శ్రీధర్‌బాబును తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ విన్నవించింది. ఈమేరకు చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టె విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కల్లుగీత వృత్తి కనుమరుగవుతున్న నేపథ్యంలో ఆయా కులాల్లోని యువత నిరుద్యోగంతో ఇబ్బందులకు గువుతు న్నారన్నారు. కల్లుగీత వృత్తిదారులకు కల్లుగీత సొసైటీలకు 50శాతం వైన్సు లు...బార్లు కేటాయించి సబ్సిడీతో కూడిన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ప్రస్తుతం తెలంగాణలో17లిక్కర్ కంపెనీలు ఆంధ్రవాళ్ల చేతిలో ఉన్నాయని తక్షణమే వారి అగ్రిమెంట్లను రద్దు చేసి గౌడ్స్‌కు ఇవ్వాలన్నారు. అంతేకాకుండా యాభైఏళ్లు పైబడిన వృత్తిదారులకు రూ.5వేల పెన్షన్, కల్లుగీత కార్పొరేషన్‌కు బడ్జెట్ , ప్రమాదం మరణించినా, తీవ్ర గాయాలపాలైనా గీత వృత్తిదారులకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, ప్రమా దాల నివారణకు సేఫ్టీ పరికరాలు, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నపేరు, సూర్యపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని వీటిని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.

# మత్స్య అభివృద్ధికి రూ.1,000 కోట్ల రుణం

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: తెలంగాణలో రెండో దశ కింద సమీకృత మత్స్య అభివృద్ధి పథకం అమలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ సిద్ధమవుతోంది. ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర మత్స్యకార సమాఖ్య (టీఎస్ఎఫ్ఎఫ్)కు 1,000 కోట్ల రూపాయల మేర రుణాన్ని మంజూరు చేసేందుకు జాతీయ సహకార అభివృద్ధి సంస్థ (ఎన్‌సీడీసీ) సంసిద్ధత వ్యక్తం చేసింది. దీనికి సంబంధించి మత్స్యకార సమాఖ్య అధికారులు ఇటీవల ఢిల్లీలో జాతీయ సహకార అభివృద్ధి సంస్థ అధికారులతో చర్చలు జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ కింద దాదాపు 1.18 లక్షల మంది మత్స్యకారులు నేరుగా లబ్ది కూరినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో రెండో దశ పథకం అమలు కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటికి ఆమోదం తెలపాలని ఎన్‌సీడీసీ అధికారులను రాష్ట్ర అధికారులు కోరారు. దీనికి స్పందించిన ఎన్‌సిడిసి అధికారులు రెండో విడత పథకం అమలు నిమిత్తం 1,000 కోట్ల రూపాయల రుణాన్ని విడుద చేసేందుకు హామీ ఇచ్చింది. అయితే వీటికి సంబంధించిన పూర్తి ప్రతిపాదనలు సమర్పించాలని ఎన్‌సీడీసీ అధికారులు చూసించారు. కాగా తెలంగాణలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం మొదటి దశ అమలు చేసేందుకు ఎన్‌సీడీసీ ఇప్పటికే 600 కోట్ల రూపాయల మేర రుణాన్ని విడుదల చేసింది.

# దసరాకు ద.మ.రైల్వే ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త : దసరా పండుగకు సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ద.మ.రైల్వే ప్రకటించింది. ఇందులో భాగంగా నర్సాపూర్ వికారాబాద్ మధ్య రెండు, సికింద్రాబాద్ తిరుపతి మధ్య 2, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్, గోరఖ్‌పూర్ వారాంతపు ప్రత్యేక రైళ్లు 12 సర్వీసులను నడుపనున్నట్లు పేర్కొంది. నర్సాపూర్ వికారాబాద్ ట్రైన్ పాలకొల్లు, భీమవరం జం., భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్ బేగంపేట, లింగంపల్లి స్టేషన్లలో హాల్టింగ్ ఉంటుంది. అలాగే, సికింద్రాబాద్, తిరుపతి రైలు కాచీగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల, రాయచూర్, మంత్రాలయం రోడ్, ఆదోని, గుంతకల్, గూటీ, తాడిపత్రి, ఎర్రగండ్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది.అలాగే, గోరఖ్‌పూర్, మహబూబ్‌నగర్ వారంతాపు ప్రత్యేక రైలు ఖలీలాబాద్, బస్తి, గోండ, ఆశిష్‌బాగ్, కాన్పూర్ సెంట్రల్, ఒరాయ్, భోపాల్, ఇటార్సీ, నాగపూర్, బల్లార్షా, సిర్పూర్ కాగజ్‌నగర్, బెల్లంపల్లి, రామగుండం, కాజీపేట, మల్కాజ్‌గిరి, షాద్‌నగర్, జడ్చర్ల స్టేషన్లలో రెండు వైపులా ప్రయాణించే సమయంలో ఆగుతుందని ఈ సందర్భంగా ద.మ.రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి రాకేశ్ వెల్లడించారు.

### నేటి నుంచి జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ప్రారంభం

విశాఖపట్నం, లింగంపల్లి జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌ను మళ్లీ ప్రారంభించాలని రైల్వే శాఖ నిర్ణయించింది. మంగళవారం నుంచి తిరిగి ప్రారంభం కానున్న ఈ రైలు ఎప్పటి మాదిరి గానే ఉదయం 6.15కు విశాఖలో బయల్దేరి సాయంత్రం 6.45కి సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి అక్కడి నుంచి 6.55కి బయలుదేరి లింగంపల్లికి రాత్రి 7.40కి చేరుకుంటుంది. అదే విధంగా తిరుగు ప్రయాణంలో లింగంపల్లి విశాఖపట్టణం జన్మభూమి ఎక్స్‌ప్రెస్ బుధవారం ప్రారంభించబడుతుంది. లింగంపల్లిలో ఉదయం 6.15కు బయలుదేరి అదే రోజు రాత్రి 7.40కి విశాఖపట్టణం చేరుకుంటుందని రైల్వే అధికారులు వివరించారు.

# మైనింగ్ సవాళ్లను మంచి అవకాశాలుగా మరల్చుకోండి

## ఇంజినీర్లకు ఎన్‌ఎండిసి సిఎండి అమిత్‌ముఖర్జీ

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త: దేశంలో నేడు మైనింగ్ రంగం ఎదుర్కొంటన్న సవాళ్లను మంచి అవకాశాలుగా మలచుకోవాలని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండిసి) సిఎండి అమిత్‌ముఖర్జీ సూచించారు. తద్వారా దేశ జీడీపీ వృద్ధి రేటు ఎదిగేలా సహకరించాలన్నారు. మైనింగ్ రంగాన్ని మరింతగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందని చెప్పారు. హైదరాబాద్‌లోని ఎన్ఎండిసి సమావేశ మందిరంలో సోమవారం మైనింగ్ ఇంజనీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంఇఎఐ) హైదరాబాద్ చాప్టర్ మహాజన సభ సమావేశం జరిగింది. ఇందులో పాల్గొన్న అమిత్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గుర్తించబడిన మైనింగ్ నిల్వలు 22 శాతం ఉండగా, వీటిలో సమగ్ర అన్వేషణ జరిగినవి కేవలం 6 శాతం మాత్రమే అని చెప్పారు. వీటిలో ప్రస్తుతం 2 శాతం మైనింగ్ మాత్రమే జరుగుతోందన్నారు. దేశం అభివృద్ధి దిశగా ముందుకు దూసుకెళుతున్న ప్రస్తుత తరుణంలో దీన్ని రెట్టిం చేస్తే జీడీపీకి మైనింగ్ రంగం నుండి 4 శాతం వృద్ధి చేకూరుతుందని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మైనింగ్ పరిశ్రమను అధ్యయనం చేసిన ఫెజర్ ఇన్స్టిట్యూట్ అత్యుత్తమ 100 పరిశ్రమల జాబితాను రూపొందించగా, వాటిలో భారత్‌కు స్థానం లేకపోవడం ఆలోచించాల్సిన విషయమని తెలిపారు. నేటి పరిస్థితుల్లో పర్యావరణ హితంగా మైనింగ్ జరపాల్సిన అవసరముందన్నారు. ఇంకా ఈ సమావేశంలో అసోసియేషన్ జాతీయస్థాయి మాజీ అధ్యక్షులో ఎండి ఫష యుద్దీన్, విడి రాజగోపాల్, ఎంఇఎ సెక్రటరీ జనరల్ నరసయ్య, హైద రాబాద్ చాప్టర్ మాజీ అధ్యక్షులు సుశీల్‌కుమార్, ఎన్ఎండిసి డైరక్టర్ విన య్‌కుమార్, విశ్వనాథ్‌సురేష్, దిలీప్‌కుమార్‌మహంతి తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ చాప్టర్ కొత్త అధ్యక్షుడిగా వినియ్‌కుమార్

మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ నూతన అధ్యక్షునిగా ఎన్ఎండిసి డైరక్టర్ వినయ్‌కుమార్ ఎంపికయ్యారు. జనరల్‌బాడీ సమావేశం అనంతరం హైదరాబాద్ చాప్టర్‌కు ఎన్నికలు జరిగాయి. ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఎమ్మెస్ వెంకట్రామయ్య, కార్యదర్శిగా ఎల్ కృష్ణ, జాయింట్ సెక్రటరీగా వి బాలకోటిరెడ్డి, కోశాధికారిగా డాక్టర్ ఎస్‌కకే సింహం ఎంపియ్యారని ప్రస్తుత కమిటీ సెక్రటరీ బి మహేష్ తెలిపారు. వీరితో పాటు మరో 9 మంది కౌన్సిల్ సభ్యులను కూడా ఎన్నుకున్నారు.

# కురవ విజయ్ కుమార్, కలీమ్‌బాబా కాంగ్రెస్ నుంచి సస్పెన్షన్

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్వాల టికెట్ ఆశించిన కురవ విజయ్‌కుమార్‌ను, బహదూర్ పుర నియోజకవర్గం టికెట్టు ఆశించిన కలీమ్‌బాబాలను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకొన్నది. క్రమశిక్షణ కమిటీచైర్మన్ చిన్నారెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో సమా వేశమైన కమిటి టికెట్ల కేటాయింపులో ఒక్కరి బాధ్యత ఉండదు. టికెట్లు విషయంలో పిసిసి అధ్యక్షులను ఒక్కడినే బాధ్యులుగా చేయడం తగదు అని చిన్నారెడ్డి నేతృత్వంలోని క్రమశిక్షణ కమిటి అభిప్రాయ పడ్డది. ఇది కేవలం వ్యక్తిగత కక్షతో రేవంత్‌రెడ్డిపై ఆరోపణలుగా కమిటి భావించింది.పార్టీటికెట్లు ఏఐసిసి నిబంధనల మేరకు జరుగుతుంది.సెంట్రల్ ఎన్నికల కమిటీ నిర్ణయా ధికారం ప్రకారంజరుగుతుంది. కురవ విజయ్ టికెట్టు రాలేదన్న ఆక్రో శంతో దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం ఫ్లెక్సీలు చింపివేయడం సీరియస్‌గా తీసుకు న్నామని తెలిపారు.గాంధీభవన్‌లో ఎలాంటి నిరసనలుచేపట్టకూడదని అన్నారు.

# తక్షణం చక్కెర నిల్వల సమాచారం ఇవ్వాలి

## చట్టబద్ధ సంస్థలకు కేంద్రం ఆదేశాలు

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: దేశ వ్యాప్తంగా ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో చెరుకు సాగు విస్తీర్ణం తగ్గింది. దీంతో రానున్న రోజుల్లో చక్కెర ధరలు పెరిగే అవకాశం ఉందని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలో ఎప్పటికప్పుడు చక్కెర నిల్వలను పర్యవేక్షిస్తూ ధరలను కట్టడి చేసే దిశగా చర్యలు చేట్టింది. ఇందుకుగాను చక్కెర వ్యాపారంలోని చట్టబద్ధ సంస్థలన్నీ ఈ నెల 17వ తేదీ నాటికి తమ వద్ద ఉన్న నిల్వల గురించిన సమాచారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈ మేరకు కేంద్ర ఆహార మంత్రిత్వ శాఖ అధికారులు వీటికి సంబంధించిన ఉత్తర్వులను జారీ చేశారు. రిటైల్ వ్యాపారులతో పాటు, అతి పెద్ద రిటైలర్లు, టోకు, ప్రాసెసిగ్ వ్యాపారులు కూడా తమ దగ్గర నున్న చక్కెర నిల్వల వివరాలను ప్రతీ వారం వెబ్ సైట్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. కొన్ని సంస్థలు పెద్ద మొత్తంలో వివరాలు ఇవ్వని చక్కెర నిల్వలు ఉన్నట్లు డైరక్టరేట్ ఆఫ్ షుగర్ అండ్ వెజిటేబుల్ ఆయిల్ గుర్తించిందని తెలిపారు. కాబట్టి నిల్వల వివరాలను ఆయా సంస్తలు వెంటనే వెబ్‌సైట్‌లో తేల్చిచెప్పింది. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది.

# జెబిఎస్ నుంచి విజయవాడకు దసరా స్పెషల్ సర్వీసులు

## 18 నుంచి ప్రయాణికులకు అందుబాటులోకి..

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త: దసరా పండుగకు సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం జూబ్లీ బస్‌స్టేషన్ (జేబీఎస్) నుంచి విజయ వాడకు స్పెషల్ బస్సు సర్వీసులను నడపాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయించింది. బీహెచ్‌ఈఎల్, మియాపూర్ నుంచి బయలుదేరే 24 సర్వీసులను ఎంజీబీఎస్ నుంచి కాకుండా జేబీఎస్ మీదుగా నడుపనుంది. ఆ సర్వీసులు కేపీహెచ్‌బీ కాలనీ, బాలానగర్, బోయిన్‌పల్లి, జేబీఎస్ సంగీత్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్ మీదుగా నడుపనుంది. ఈనెల 18 నుంచి ఈ 24 సర్వీసులు ఆ మార్గంలో రాకపోకలు సాగిస్తాయి. జేబీఎస్ మీదుగా వెళ్లే ఈ బస్సుల టికెట్ ధరల్లో ఏమాత్రం మార్పు లేదు. ఎంజీబీఎస్ నుంచి నడిచే సర్వీసుల మాదిరిగానే చార్జీలుంటాయి. ఈ సర్వీసుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం టీఎస్ఆర్టీసీఆన్‌లైన్.ఇన్‌ను సంప్రదిం చాలి. ప్రస్తుతం బీహెచ్ ఈఎల్, మియాపూర్ నుంచి వచ్చే బస్సులు ఎంజీబీఎస్ మీదుగా విజయ వాడకు వెళుతున్నాయి. దీంతో జేబీఎస్, సికింద్రాబాద్ పరిసర ప్రాంతాల ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావాల్సి వచ్చేది. ఈ విషయాన్ని కొందరు ప్రయాణికులు టీఎస్ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వారి విజ్ఞప్తి మేరకు టీఎస్ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, జేబీఎస్, తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్ ప్రాంతాల ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమైన ఈ బస్సులను వినియోగించుకోవాలని టీఎస్ఆర్టీసీ కోరింది.

# శాసనసభ్యుడివా.. ఉత్సవ విగ్రహానివా!?

## ● సమస్యలను సిఎంకు వివరించని ఎమ్మెల్యేకు మళ్లీ పోటీచేసే అర్హత లేదు

## ● కరీంగనర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్‌గౌడ్

హుస్నాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త: హుస్నాబాద్ శాసనసభ్యుడు వొడితల సతీష్‌కుమార్ మీరు శాసనసభ్యులా లేక ఉత్సవ విగ్రహమా అని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ శాసనసభ్యుడికి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పొరుగున ఉన్న ఎమ్మెల్యేలకు ఉన్నంత సోయి కూడా లేదన్నారు. ముఖ్యమంత్రి ఈ ప్రాంతానికి వస్తే ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఒక్కమాట మాట్లాడకుండా ఉత్సవ విగ్రహంలా నిలుచున్న సతీష్‌కుమార్‌కు వచ్చే ఎన్నికల్లో పోటీచేసే అర్హతే లేదన్నారు. తనపై మాకు వ్యక్తిగతంగా ఏమి తగాదాలు, ద్వేషం లేదని, ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ ప్రాంతానికి వస్తే ఆయన పక్కనే ఉన్నప్పటికీ ఇక్కడ సమస్యలు వివరించకుండా, అసలు ఇక్కడ సమస్యలే లేవనేలా వ్యవహరిస్తూ ఆహా కేసీఆర్...ఒహో కేసీఆర్ అన్నారు తప్పితే అయ్యో ఈ ప్రాంత ప్రజలకు ఏదైనా మంచి చేయాలనే ఆలోచన రాలేదా అని ప్రశ్నించారు. మీరు ఏదో చేస్తారని ఈ ప్రాంత ప్రజలు రెండుసార్లు తమరిని శాసనసభ్యుడుగా గెలిపిస్తే ప్రజల ఆకాంక్ష తమరికి గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ఓట్లేసి గెలిపించిన ప్రజల డిమాండ్లను అడగలేని మీకు మళ్లీ ఎమ్మెల్యే పదవి అవసరమా.. మీరే చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పినట్లు గంగిరెద్దులా తల ఊపేందుకేనా మీరు మరోమారు ఎమ్మె ల్యేగా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంతానికి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

ముఖ్యమంత్రి ఏదో చేస్తారని మభ్యపెట్టి, ప్రజలను ఇబ్బంది పెట్టి సభకు తరలించారని, మీ స్వార్థం కోసం ప్రజల ఆత్మగౌరవంతో ఆడుకుంటారా అని పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు.

# నల్లగొండ వ్యవసాయ అధికారులపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

## అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ డిమాండ్

హైదరాబాద్, అక్టోబరు 16,ప్రభాతవార్త: ఎరువుల కొరత విషయంలో అన్యాయంగా వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేయడం పట్ల తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్‌లో అసోసియేషన్ రాష్ట్ర స్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అసోసియేషన్ చైర్మన్ బొమ్మిరెడ్డి కృపారెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో అకారణంగా సస్పెండ్ చేసిన వ్యవసాయ అధికారులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా వారిని సొంత జిల్లాలకు పంపించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు వానాకాలం సీజన్‌కు ముందే ఎరువుల ప్రణాళికను జిల్లా అధికారులకు సమర్పించినప్పటికీ వీటి సరఫరాలో జరిగిన జాప్యానికి బాధ్యులను చేయడం సరికాదని చెప్పారు. అలాగే వారికి ఎలాంటి వివరణ ఇచ్చే అవకాశం ఇవ్వకుండా ఏడుగురిని సస్పెండ్ చేయడం బాధాకరమని వ్యాఖ్యానించారు. కొంత మందిని ఇతర జిల్లాలకు బదిలీ చేయడం సరికాదన్నారు. ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో ప్రమోషన్లు జరుగుతున్నాయని తెలిపారు. అయితే వ్యవసాయ శాఖ లో మాత్రం ప్రమోషన్లను కల్పించకపోవడం శోచనీయమన్నారు. అర్హులకు వెంటనే పదోన్నతులు కల్పించాలని తమ అసోసియేషన్ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నేతలు శ్రీనివాస్‌గౌడ్, విజయనిర్మల, సంతోషి, మానస, రమ్యశ్రీ, గిరిప్రసాద్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో విద్యుత్ రంగానిదే కీలక పాత్ర

## ఐఎఎస్‌ల ఈర్ష్యతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం

## నిధులు సమకూరిస్తే మరింత ప్రగతి సాధిస్తాం: ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త: రాష్ట్ర అభిర్భావం తర్వాత విద్యుత్ రంగంలోని అన్ని విభాగాల్లో దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్ స్థాయిలో ఉందని తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండీ దేవులపల్లి ప్రభాకర్ రావు అన్నారు. సోమవారం మింట్‌కాంపౌండ్‌లో విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ నిర్మించిన (తెలంగాణ విద్యుత్ ప్రభ భవన్)ను ప్రారంభించిన సందర్భంగా అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి సిఎండీ మాట్లాడారు. తెలంగాణ విద్యుత్ పితామహుడు సిఎం కెసిఆరేనని తెలంగాణ విద్యుత్ రంగం సాధిస్తున్న ప్రగతిని చూసి కొంతమంది ఐఎఎస్ అధికారులకు ఈర్ష్యగా ఉందని ..విద్యుత్ సంస్థల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఆదేశాలు జారీ చేస్తున్నా ..నిధులను విడుదల చేయకుండా కొంతమంది ఐఎఎస్ అధికారులు అడ్డుకుంటున్నారని ఘాటుగా ఆరోపించారు. అసూయన అనేది పెద్దశత్రువుగా మారిందని ప్రధానంగా ఆర్థికశాఖ ఉన్నతాధికారులు జాప్యంతో ఇదంతా జరుగుతుందన్నారు. తమకు నిధులు సమకూరిస్తే మరింత ప్రగతిపథంలో విద్యుత్‌రంగాన్ని తీసుకెళ్తామన్న ఆయన ఈవిషయాన్ని ఫైనాన్స్ వింగ్ వారు ఆలోచించాలన్నారు. ఇది ఎవరిపైనా ఫిర్యాదు ,విమర్శ కాదని ఉన్నతాధికారులు సృష్టిస్తున్న ఆర్థిక సమస్యల వల్ల తాము పడుతున్న ఇబ్బందులతో విన్నపమేనన్నారు. ప్రస్తుతం దేశంలో కరెంట్ పరిస్థితి అధ్వానంగా ఉందని షెడ్యూల్ ప్రకారమైనా, సరఫరాలోనైనా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కానీ తాము తెలంగాణలో కోతలు లేని విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ తక్కువ సమయంలోనే మంచి భవనం నిర్మించుకున్నారని అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అంజయ్యను అభినందించారు. ఎస్‌పిడిసిఎల్ సిఎండీ రఘుమారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు హక్కుల కోసం పోరాడుతూనే సంస్థ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సంస్థ బాగుంటేనే సభ్యులు బాగుటారని ఉద్యోగులకు ఎప్పటికప్పుడు అప్‌డెట్ కావాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎన్‌పిడిసిఎల్ సిఎండీ గోపాల్‌రావు, ట్రాన్స్‌కో జెండీ శ్రీనివాస్‌రావు, డైరెక్టర్లు, శ్రీఇవాస్‌రెడ్డి,శ్రీనివాస్, టిఈఈ అధ్యక్షులు శివాజీ, టిఎస్‌పిఈఏ అధ్యక్షులు రత్నాకర్‌రావు, బిసి ఉద్యోగుల సంఘం కుమారస్వామి, వెంకన్నగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అకౌంట్స్ ఆఫీసర్ల భవన ప్రారంభోత్సవంలో సిఎండిలు ప్రభాకర్‌రావు, రఘుమారెడ్డి తదితరులు

# దుర్గమ్మ దర్శనానికి అధిక సంఖ్యలో భక్తులు : ఇఒ

## మొదటి రోజు ఆదాయం రు.41లక్షలు

## సంతృప్తికరంగా దర్శనం కలిగేలా ఏర్పాట్లు

## చిన్నపాటి లోపాలను సమీక్షించి చర్యలు తీసుకున్నామన్న చైర్మన్

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఈ ఏడాది బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి దసరా ఉత్సవాల్లో రెండవరోజు పెద్దఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన ఇఒ కెఎస్ రామారావు వెల్లడించారు. సోమవారం సాయంత్రం ఆయన ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుతో కలిసి మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో మొదటి రోజున దుర్గమ్మను 95వేల మంది భక్తులు దర్శించుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆర్జిత సేవలు, లడ్డూ ప్రసాదాల విక్రయాలు తదితరాల ద్వారా రు.41లక్షల 60వేల 675ల ఆదాయం లభించిందన్నారు. అలాగే సోమవారం శ్రీ గాయత్రి మాతగా భక్తులను అనుగ్రహిస్తున్న దుర్గమ్మను దర్శించుకోటానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్నారన్నారు. సోమవారం సాయంత్రం 5గంటల వరకు రు.500లు, రు.1400 టికెట్లద్వారా రు.7లక్షలు, రు.300 టికెట్లు, రు.950 టికెట్ల ద్వారా రు.2,85,00, అలాగే వంద రూపాయల టికెట్లు ద్వారా రు.2లక్షలఆదాయం,పరోక్ష



మీడియా పాయింట్లో మాట్లాడుతున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ, చైర్మన్ లు

ప్రత్యేకకుంకుమార్చన ద్వారా రు.33వేలు, వెరసి రు.20,20, 223ల ఆదాయం లభించిందన్నారు.

**అధిక సంఖ్యలో వచ్చే భక్తులకు ఏర్పాట్లు: చైర్మన్ కర్నాటి రాంబాబు:** ఈ ఏడాది దసరాఉత్సవాలకు అధికసంఖ్యలో భక్తులకు వచ్చే అవకాశముందని ముందుగా తాము ఊహించి ఆ మేరకు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశామన్నారు. ఈ రెండు రోజుల్లో జరిగిన ఏర్పాట్లు సమీక్షించుకుని ఎక్కడన్నా లోపాలుంటే వాటిని సరిద్దేలా అధికారులకు,సిబ్బందికి ఆదేశాలిచ్చామన్నారు. అలాగే తొలి రోజు ఆదివారం కావడంతో దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చిన భక్తులందరికి సంతృప్తికరంగా దర్శన ఏర్పాట్లు చేశామన్నారు.

# సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనమే లక్ష్యం : కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

## ప్రొటోకాల్ ప్రకారమే విఐపి దర్శనాలు

## సిఫార్సులకు తావులేదని వెల్లడి



దుర్గమ్మ ఆలయంలో ఏర్పాట్లను సమీక్షించి అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** దసరా ఉత్సవాల్లో బెజవాడ దుర్గమ్మను దర్శించుకోడానికి వచ్చే సామాన్య భక్తులకు పెద్దపీట వేసి వారికి సంతృప్తికరంగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నట్లు ఎన్టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు వెల్లడించారు. సోమవారం ఆయన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్తానంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను నగర సిపి క్రాంతిరాణా టాటా ఇతర ఉన్నతాధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఈయన ఆలయ ప్రాంగణమంతా కలియ తిరిగి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు అందే సౌకర్యాలను స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాన్య భక్తజనానికి సులభకరంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నామని, దీనికోసం ప్రోటోకాల్ ప్రకారమే విఐపి దర్శనాలకు అనుమతిస్తున్నామన్నారు. సిఫార్సులకు ఎటువంటి అవకాశం కల్పించడం లేదని వెల్లడించారు. భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణి చేసే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఈ పరిశీలనలో కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ డా పి సంపత్ కుమార్, సబ్కలెక్టర్ అధితి సింగ్, నగర సిపి క్రాంతిరాణా టాటా, డిసిపి విశాల్గున్ని, ఆలయ ఇఒ, చైర్మన్లు పాల్గొన్నారు.

# కమనీయం స్వామి అమ్మవార్ల నగర విహారం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** భక్తజనం జేజేలందుకుంటూ శ్రీ గంగాభవాని సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు నగర వీధుల్లో సోమవారం అభయ ప్రధానం చేస్తూ విహరించారు. అడుగడుగునా భక్తులు జై దుర్గ, జైజై దుర్గా, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లకు జయహో అంటూ మంగళ నీరాజనాలు పట్టారు. నగర విహారం అనంతరం శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకీలో తిరిగి ఆలయంలోకి తొడ్కొని వెళ్ళి వేదమంత్రాల నడుమ హారతులు, నివే దనలను అర్చక స్వాములు పూర్తిచేశారు. కార్యక్రమంలో ఇఒ రామారావు పాల్గొన్నారు.



భక్తుల నీరాజనాల మధ్య నగర విహారం చేస్తున్న శ్రీ గంగాభవాని సమేత దుర్గామల్లేశ్వర స్వామివార్లు

# ఢిల్లీలో నారా లోకేష్ను, టిడిపి ఎంపిలను కలిసిన జ్యోతుల నవీన్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,కాకినాడ, అక్టోబర్ 16, ప్రభాతవార్త:** తన తండ్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన తెలియజేస్తూ చంద్రబాబుకు మద్దతును కూడగట్టేందుకు ఢిల్లీలో పర్యటిస్తున్న జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కలిసి ఆయనతో పాటు టిడిపి ఎంపిలు గల్లా జయదేవ్, కనకమెడల రవీంద్రకుమార్ వైసిపి తిరుగుబాటు ఎంపికనుమూరి రఘురామ కృష్ణంరాజులను కలిసి వైసిపి ప్రభుత్వం చేస్తున్న దురాగతాలపై పోరాటం సాధించేందు లోకేష్ ఢిల్లీలో టిడిపి ఎంపీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు దేశ రాజకీయాల్లో చక్రం తిప్పిన వ్యక్తి అని ఆయన కోసం లోకేష్ ఢిల్లీలో పోరాటం సాగిస్తున్నారని ఆయనకు మద్దతుగా ఢిల్లీ చేరుకోవడం జరిగిందన్నారు. జ్యోతుల నవీన్తో పాటు మాజీ లోక్ సభ స్పీకర్ జిఎంసి బాలయోగి తనయుడు హరీష్ బాలయోగి, కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ ఉన్నారు.

# భక్తులకు సకల సదుపాయాలు: ఆలయానికి దూరం కైలాస్ సదన్

## అందమైన పార్కు ఆహ్లాదకర వాతావరణం

## రవాణా సదుపాయం కల్పిస్తాం:

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 16 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దేవాదాయశాఖ చక్కటి అతిధి గృహాలను నిర్మించింది. ఆలయానికి సుమారు కిలో మీటర్ దూరంలోని భరద్వాజ తీర్థం సమీపంలో చక్కటి వసతి గృహాలను నిర్మించింది, ఇక్కడ తిరుమలలో కూడా లేని విధంగా కాటేజీల తరహాలో 104 గదులను నిర్మించారు. ఇక్కడ చుట్టు కొండలు మధ్యలో కోనేరు పక్కనే అతిధి గృహాలు నిర్మించారు. అయితే ఈ అతిధి గహాలకు సంబంధించి కర్నాటక,తమిళనాడు భక్తులకు సమాచారం లేదు. వచ్చిన భక్తులు శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనాభవనం వద్దకు వెళ్ళి విచారిస్తే తప్ప తెలియదు.గతంలో సిఆర్ఓ కార్యాలయం పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపంలో ఉండేది. అప్పుడు ఇటు తమిళనాడు అటు కర్నాటక, తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే భక్తులకు సమగ్ర సమాచారం ఉండేది. అంతేకాక ఇక్కడ పేద భక్తులు సెదతీరే వారు. ఏ కారణాల చేతనో దానిని మూసివేసారు. ప్రస్తుతం ఇక్కడ సిఆర్ఓ కార్యాలయం ఏర్పాటు చేసి భక్తులకు సేవలందిస్తే రోజూ కైలాస సదన్లోని 104 గదులు ఫుల్ అవుతాయి. దేవస్థానం లక్ష్యం నెరవేరుతుంది, భక్తులకు ఇక్కడ చక్కటి వసతులున్నట్లు సంకేతాలు పోతాయి.కానీ ఎందుకో ఆ ప్రారంబోత్సవం చేయలేదు. కొత్త ప్రభుత్వం వచ్చి మూడు సంవత్సరాలైనా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు.ఈ భవనాలను రూ.9.7కోట్ల అంచనాలతో నిర్మించారు. ఇందులో ఫర్నిచర్ కోసం రూ.1.2కోట్లు కేటాయించారు. ప్రహరిగోడ నిర్మాణానికి రూ.70 వేలు మంజూరు చేసారు. ఎసిలకు రూ.60వేలు కేటాయించారు. గతంలో ఇక్కడకు వెళ్ళాలంటే సరైన మార్గం ఉండేది కాదు. అయితే గత రెండేళ్లలో చక్కటి సిమెంటు రోడ్డును రూ.3కోట్లతో నిర్మించారు.ఈ ప్రాంతం ఎంతో ఆహ్లాదకరంగా మారింది. ఇక్కడే టిటిడిచే రూ.5కోట్లతో నిర్మించిన డార్మెంటరీలున్నాయి. కైలాస సదన్ లో దిగిన భక్తులకు భక్తి భావంతో మనోల్లాసం కల్గిస్తుంది.

**భక్తుల సదుపాయం కోసం . . .:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సదుపాయం కోసం తిప్పలు పడుతున్నట్లు నిత్యం విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వారాతంలో రద్దీ పెరుగుతుంది. దాంతో ప్రైవేటు లాడ్జిలు నిలువు దోపిడికి పాల్పడుతున్నారు.దాంతో ఈ సమస్యను గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి ఆలస్యం చేయకుండా ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావటంలో విజయం సాధించారు.ఏడాదిగా ఇక్కడ గదులు అద్దెకు ఇస్తున్నారు. ప్రతి రోజూ 30నుంచి 40 గదులు ఫుల్ అవుతున్నట్లు దేవస్థానం రికార్డులు చెబుతున్నాయి. అంతేకాక శని ఆదివారాల్లో పూర్తిగానిండుతున్నట్లు రికార్డులున్నాయి. సత్రాలు ప్రారం భించారు.కానీ అక్కడ సదుపాయాలు మెరుగుపరచాల్సి ఉంది.

**రవాణాసదుపాయం కల్పిస్తాం:ఇఓ**




శ్రీకాళహస్తీశ్వరాయం నిర్మించిన 125గదుల సత్రాల కైలాససదన్ , ఇన్సెట్లో ఇఓ సాగర్బాబు

దిశగా సాగటం లేదు. **కైలాససదన్ కథా కమామీషు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వస్తున్న భక్తుల సౌకర్యార్థం గత ప్రభుత్వం 2017లో ఇక్కడ వంద గదుల సత్రాలను నిర్మించుటకు తీర్మానించారు. అప్పటి దేవాదాయశాఖ మంత్రి మాణిక్యాల రావు చే భరద్వాజ తీర్థంలో ఆహ్లాద కర వాతావరణంలో సత్రాల నిర్మాణానికి నిర్ణయించారు. అయితే భవనాలకు శంకుస్థాపన చేయటానికి వచ్చిన సమయంలో 125 గదులుగా మార్చారు. అంచనాలను రూ.12కోట్లకు పెంచారు. ఈ భవనాల నిర్మాణం పూర్తి అయి రెండు సంవత్సరాలు దాటింది. అయినా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులకు కైలాస్సదన్లో గదులు కేటాయిస్తున్నారు.కానీ అక్కడకు వెళ్ళటానికి ఆటోల వాళ్లు మనిషికి కనీసం రూ.50 డిమాండ్ చేస్తున్నారు. చక్కటి సిమెంటు రోడ్లును నిర్మించారు. విద్యుత్ లైట్లశోభను కల్పించారు.కానీ ఆలయానికి దూరం కావటంతో భక్తులు పడుతున్న తిప్పలను సోమవారం ప్రభాతవార్త ఇఓ కె వి సాగర్బాబు దృష్టికి తీసుకురాగా ఆయన వెంటనే ఎఇఓ సతీష్మాలిక్కు ఇక్కడ గదులు బుక్ చేసిన వారికి సత్రాల వద్దకు చేర్చటానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.అలాగే కృష్ణారెడ్డి మండపం వద్ద మరో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటుకు సంబందించి పరిశీలిస్తామని వివరణ ఇచ్చారు.

# సాగర్ జలాలు అందక ఎండిపోతున్న పంటలు

## 25 వేల ఎకరాల్లో ఎండిపోతున్న పైర్లు

## టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త :** ఎన్ఎస్పి కాల్వలకు సాగునీరు అందించి ఎండిపోతున్న పంటలను ఆదుకోవాలని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని పెనుగంచిప్రోలు మండలం ముండ్లపాడు గ్రామంలో సోమవారం పర్యటించిన రాజగోపాల్ సాగునీరులేక ఎండిపోతున్న మిరప తోటలను పరిశీలించి రైతుల గోడు ఆలకించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేకపోవటం వలన, సాగర్ జలాలు అందకపోవటం వల్ల పంటలు ఎండిపోయి రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. తెలంగాణా వరకు వచ్చిన సాగర్ జలాలను ఆంధ్రాలోని జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలకు అందించేలా ప్రభుత్వం శ్రద్ధ వహించాలన్నారు. ఎకరా మిర్చి సాగుకు దాదాపు లక్ష రూపాయలు వ్యయం అవుతుందని, సరైన తరుణంలో సాగునీరు రాక రైతులు నష్టపోతున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. సాగర్ జలాలను తమ వాటాను తెలంగాణా నుండి తీసుకురాలేని పరిస్థితుల్లో స్థానిక ఎంఎల్ఏ ఉన్నారని విమర్శించారు. నియోజకవర్గ పరిధిలోని పోలంపల్లి ఆనకట్ట మరమ్మతులను రెండు నెలలైనా పూర్తిచెయ్యలేక పోయారని విమర్శించారు. సాగర్ జలాలను నమ్ముకుని నియోజకవర్గ పరిధిలో దాదాపు 25 వేల ఎకరాల్లో మిర్చి తోటలను సాగుచేశారని, రైతులు నేడు దిక్కుతోచని పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతునన్నారు. తక్షణమే సాగునీరు అందించి పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఈకార్యక్రమంలో పెనుగంచిప్రోలు మండల టిడిపి అధ్యక్షులు చింతల సీతారామయ్య, నూతలపాటి కృష్ణ, గజ్జి కృష్ణమూర్తి, నల్లపునేని కొండ, నల్లపనేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



సాగునీరు లేక ఎండిపోతున్న మిరప తోటను రైతులతో కలిసి పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**బాబుతో నేను సైతం:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ను నిరసిస్తూ సోమవారం ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో బాబుతో నేను సైతం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేయటమే చంద్రబాబు చేసిన నేరామా, వ్యక్తిగత జీవితాన్ని కూడా వదులుకుని రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న చంద్రబాబు అంత పాపం చేశారా అంటూ ప్రభుత్వాన్ని తూలనాడారు. అభివృద్ధి చేసిన మనిషి జైలులో ఉంటే నేరస్తులంతా రోడ్లపై స్వేచ్ఛగా సంచరిస్తున్నారని ఆరోపించారు. రాబోవు కాలంలో వైఎస్ఆర్సిపికి ప్రజలు సమాధి కట్టడం తథ్యమన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, నాయకులు రావూరి విశ్వనాధం, కారుపాటి డేవిడ్, ముత్తినేని అశోక్, రావూరి శ్రీనివాసరావు, మల్లెబోయిన జ్వాల, దోగుపర్తి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు. కాగా అన్నక్యాంటీన్లో 469వ రోజు సోమవారం నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు.

# చంద్రబాబుది అవినీతి పాలన.. జగన్‌ది సంక్షేమ పాలన

## అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, అక్టోబర్ 16 ప్రభాతవార్త బ్యూరో:** చంద్రబాబునాయుడు పాలన అవినీతి మయం అయితే.. ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్రెడ్డి పాలన అభివృద్ధి, సంక్షేమ పాలన అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు అవినీతి చేశాడు కాబట్టే ఆధారాలతో జైలుకు వెళ్లాడని, చట్టం దృష్టిలో అందరూ సమానులేనని చట్టానికి చంద్రబాబునాయుడు ఏమన్నా అతీతుడా అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. నగరంలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్యసురక్ష క్యాంపుల్లో ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజలతో వైద్యం అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యసేవలు ప్రజలకు అందేలా చూడాలని అక్కడ్ను సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 76 ఏళ్ల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం పని చేస్తూ మనసున్న నేతగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సంక్షేమ విప్లవాన్ని అందిస్తున్నారని, కొనియాడారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజల గుమ్మం వద్దకే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజల మన్ననలు చూరగొంటున్నారన్నారు. అందుకు భిన్నంగా గత ఐదేళ్ల పాలనలో ప్రతి స్కీంలోనూ స్కాంలకు పాల్పడిన వారు చేసిన అవినీతి ఆధారాలతో సహ బయటపడుతున్నాయని పేర్కొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో చంద్రబాబు ప్రమేయం స్పష్టం కావడం వల్లే కోర్టు ఆయనకు రిమాండ్ విధించిందన్నారు. తన అవినీతిని కప్పి పుచ్చుకుని చంద్రబాబు అరెస్టుపై రాజకీయ లబ్ది పొందేందుకే టీడీపీ విశ్వప్రయత్నాలు చేస్తున్నారని, విమర్శించారు. 14 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేసి తన పాలనలో ఏ ఒక్క ప్రజా సంక్షేమ పథకన్ని ప్రజలకు అందించకపోగా స్కాంలకు ఆద్యుడిగా చంద్రబాబునాయుడు నిలిచారని, విమర్శించారు. టీడీపీ నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా కొవ్వొత్తులు వెలిగించినా, కంచాలు మోగించినా, చేతులకు సంకెళ్లువేసుకున్నా ప్రజలు ఎవరూ నమ్మేపరిస్థితి లేదని ఎమ్మెల్యే అనంత స్పష్టంచేశారు. కార్యక్రమంలో నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్రెడ్డి, వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, కార్పొరేటర్లు నాగవినిత, సాకేచంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



సురక్ష కేంద్రంలో వైద్యసేవలపై డాక్టర్తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

# కూచిపూడిని విశ్వ విఖ్యాతం చేసిన మహనీయులను మరువలేం: మంత్రి రోజా

## గురువు వెంపటి చిన సత్యం జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి

## చిన సత్యం పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా చర్యలు



వెంపటి చిన సత్యం చిత్రపటానికి నివాళిని అర్పిస్తున్న మంత్రులు రోజా,జోగి రమేష్

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** కూచిపూడి నృత్యాన్ని విశ్వవిఖ్యాతం చేసిన మహనీయులను మరువలేమని రాష్ట్ర పర్యాటక,సాంస్కృతిక యువజన అభ్యుదయ శాఖ మంత్రి,జిల్లా ఇన్ఛార్జ్ ఆర్కె రోజా కొనియాడారు.పద్మభూషణ్ డాక్టర్ వెంపటి చినసత్యం కూచిపూడి నాట్య సాంప్రదాయ పరిరక్షణకి, పునరుద్ధరణకి,ప్రాచు ర్యానికి ఎంతో కృషి చేశారన్నారు.ఆయన పేరు చిరస్థాయిగా నిలిచే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ంగా కార్యక్రమం చేపడుతుందన్నారు, కృష్ణాజిల్లా,మొవ్వ మండలం,కూచిపూడి గ్రామంలోని శ్రీ సిద్దేంద్ర యోఎగి కళాక్షేత్రంలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ జిల్లా యంత్రాంగం, సేవ్ కూచిపూడి ఆర్టిస్ట్,కూచిపూడి అకాడమి చెన్నై,పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం,జయహో భారతీయం సంయుక్త అధ్వర్యంలో పద్మభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ముఖ్యంగా అక్షర,ఇమాంసి,అన్షికలు టెంపుల్ నృత్యం,కూచిపూడి ఆర్ట్ అకాడమీ అధ్వర్యంలో డాక్టర్ వెంపటి చినసత్యం మనవరాలు కామేశ్వర బృందం చెన్నై వారి అధ్వర్యంలో మహిషాసుర మర్ధిని నృత్యం ఎంతో అద్భుతంగా కమనీయంగా ప్రదర్శించారు. అలాగే నాలుగవ ప్రపంచ కూడిపూడి దినోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వెయ్యి మంది విద్యార్థులు డాక్టర్ వెంపటి చిన సత్యం రూపొందించిన బ్రహ్మాంజలి మహా బృంద నృత్యం ఆహుతులను మంత్రముగ్ధుల్ని చేసింది. తొలుత ఇంఛార్జి మంత్రి వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీ సిద్దేంద్ర యోగి కళాక్షేత్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వెంపటి చిన సత్యం జీవిత విశేషాలను తెలిపి చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రక్షాళనం చేసి డాక్టర్ వెంపటి చిన సత్యం వేడుకలను ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతిక సమితి సిఈవో ఆర్.మల్లిఖార్జునరావు రూపొందించిన డాక్టర్ వెంపటి చిన సత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ మన సంస్కృతి కళలను సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం కూచిపూడి నాట్యాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయులన్నారు. ఈ వేడుకలతో కూచిపూడి ప్రాంతమంతా అంగరంగ వైభవంతో పండుగ వాతావరణం నెలకొందన్నారు. డాక్టర్ వెంపటి చినసత్యం కూడిపూడి గ్రామంలో పుట్టి ఆ గ్రామానికి పరిమితం కాకుండా కూచిపూడి నృత్యాన్ని ప్రపంచంలో మారుమోగేలా కృషి చేశారన్నారు.అనంతరం రాష్ట్ర సృజనాత్మకత సాంస్కృతి క సమితి సిఈఓ ఆర్ మల్లిఖార్జునరావు రూపొందించిన డాక్టర్ వెంపటి చినసత్యం చిత్రపటాన్ని మంత్రులు ఆవిష్కరించి పూమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రానికి వెళ్ళినా ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా ఏ కార్యక్రమంలో నైనా మొదట తెలుగు నేలను తెలుగు ఖ్యాతిని ప్రతిబింబించే విధంగా కూచిపూడి నృత్యంతో ప్రారంభిస్తామన్నారు. డాక్టర్ వెంపటి చిన సత్యం మఱనించి 13 సంవత్సరాలయినప్పటికి వారి శిష్యులు ప్రదర్శించే హావభావాలు,నృత్యంలో సజీవమై కనిపిస్తుందన్నారు. సనిమా పరిశ్రమలో కూడ వైజయంతి మాల,హేమమాలిని, జయలలిత,ప్రభ,చంద్రకళ,మంజుభార్గవి వంటి ఎందరో నటీమణులు వారి వద్ద శిష్యరికం చేశారన్నారు.జిల్లా కలెక్టర్ పి.రాజుబాబు మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి ఏదో ఒక కళారూపం ముఖ్యంగా చెప్పుకుంటున్నామని,ఆ ప్రకారం రాష్ట్రానికి కూచిపూడి నృత్యం, ఒరిస్సాకు ఒడిస్సి, ఉత్తర ప్రదేశ్కు కథకళి, కేరళకు మోహిని అట్టం వంటి కళారూపాలు ఎంతగానో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. పామర్రు శాసనసభ్యులు ఖైలే అనిల్ మాట్లాడుతూ తాను ప్రానిథ్యం వహించే నియోజక వర్గం పరిధిలో మహానుభావులు డాక్టర్ వెంపటి చిన సత్యం జన్మించిన కూచిపూడి గ్రామం ఉండటం వారి ద్వారా కూచిపూడి నృత్యం పంపంచానికి పరిచయం కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.రాష్ట్రంలో రెండు కళాశాలలున్నాయని తెలుగు విశ్వ విద్యాలయ ప్రాంగణాన్ని కూచిపూడిలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రముఖ నర్తకి కేంద్రం సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజు భార్గవికి డాక్టర్ వెంపటి చినసత్యం జయంతి పురస్కారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తరపున రెండు లక్షల రూపాయల నగదు బహుమతిని మంత్రులు అతిథులు అందచేసి ఘనంగా సత్కరించారు. చినసత్యం జీవిత విశేషాలను తెలియచేసే పుస్తకాన్ని ఈ సందర్భంగా మంత్రులు,అతిథులు ఆవిష్కరించారు. శ్రీ సిద్ధేంధ్ర యోగి కళాక్షేత్రం కూచిపూడి ప్రధానాచార్యులు,కేంద్ర సంగీత నృత్య అక ఆడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రిసి సిద్ధేంద్ర యోగి పురస్కారం నాట్యాచార్యులు మాధవ పెద్ది మూర్తికి వెంపటి చినసత్యం జీవిత సాఫల్యం పురస్కారం,వేదాంతం రాధేశ్యాంకు డాక్టర్ పద్మశ్రీ శోభానాయముడు జీవిత సాఫల్య పురస్కారం, పార్వతి రామచంద్రన్ కుమారి లంక అన్నపూర్ణ జీవిత సాఫల్య పురస్కారం,పటాన్ మొహిద్దీన్ ఖాన్కు వెంపటి వెంకట్ సేవా పురస్కారాలను మంత్రులు అతిథులు అందచేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సంగీత నాటక అకాడమీ సభ్యులు డాక్టర్ ఎస్పీ భారతి,రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి చైర్పర్సన్ వంగపండు ఉష,అధికార భాషా సంఘ సభ్యులు డాక్టర్ డి.మస్తానమ్మ, రాష్ట్ర సృజనాత్మక సంస్కృతి సమితి ముఖ్య కార్య నిర్వహణ అధికారి ఆర్ మల్లిఖార్జునరావు,డిఆర్ఓ పి.వెంకటరమణ, ఉయ్యూరు ఆర్డిఓ విజయ్ కుమార్,డిర్డిఎడి ద్వామా పిడీలు పిఎస్ఆర్ ప్రసాద్,సూర్యనారాయణ,విద్యుత్ అధికారి భాస్కరరావు, తహసీల్దార్ ఆంజనేయ ప్రసాద్,వివిధ ప్రాంతాలనుండి వచ్చిన పలువురుకళాకారులు పాల్గొన్నారు.

# తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన

**హైదరాబాద్, అక్టోబరు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో గత కొన్ని రోజులుగా భిన్న వాతావరణం నెలకొంది. పగటి పూట ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. మరోపక్క ఎక్కపోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం దాదాపు పూర్తికావచ్చిన నేపథ్యంలో వర్షాలు ముఖం చాటేశాయి. ఈ క్రమంలో వాతావరణ శాఖ కీలక సమాచారం అందించింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు అక్కడక్కడా తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రం వైపు తూర్పు, ఈశాన్య దిశ నుండి గాలులు వీస్తున్నాయని, వీటి ప్రభావంతో వర్షాలు కురిసేవీలుందని తెలిపింది. అయితే భారీ వర్షాలు మాత్రం కురిసే అవకాశాలు లేవని, అక్కడక్కడ జల్లులు పడతాయని పేర్కొంది. కాగా ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా రాగా, జూన్ నెలలో ఆశించిన సాయిలో వర్షాలు కురియ లేదు. జూలై చివరి వారంలో వానలు దంచికొట్టాయి. అగస్టులో పెద్దగా కురవకపోయినా, సెప్టెంబరు నెలలో అడపాదడపా వర్షపాతం రికార్డయింది.

# ఆ గూడేనికే వెలుతురు నువ్వమ్మా !



ఇరవై ఏళ్ల వరకూ మా ఇంట్లో బల్బు చేళ్లాదు అంటుంది భాగ్యశ్రీ. మహారాష్ట్రలో నక్సల్ ప్రభావిత గడ్చిరోలి జిల్లాల్లఓని తమ గూడేనికి చాలా కాలంల పాటు సర్పంచ్‌గా ఎవరూ నిల్చునే ధైర్యం చేయలేదు. సమస్యలు తీర్చేవారూ లేదరు. చివరకు నేనే సర్పంచ్ అఉదామని నిశ్చయించుకున్నా అంది భాగ్యశ్రీ. 24 ఏళ్ల ఈ గిరిజన నాయకురాలు తన వారి కోసం పని చేస్తున్న తీరు ప్రతి అణగారిని సమూహానికి చూపుతున్న మార్గం చాలానే ఉంది.

మహారాష్ట్రలో ముంబై, పూణె వంటి నగరాలది ఒక ప్రపంచమైతే గడ్చిరోలి వంటి నక్సల్ ప్రభావిత గిరిజన ప్రాంతాలది మరో ప్రపంచ. మహారాష్ట్రకు ఊపిరితిత్తి అని పిలిచే ఈ ప్రాంతమంతా దట్టమైన అడవి, గిరిజన ఆవాసాలతో ఉంటుంది. అయితే నక్సలైట్ల ప్రభావం వల్ల గిరిజనులనే నిర్లక్ష్యం వల్ల దారుణమైన వెనుకబాటుతనం ఇక్కడ ఉంటుంది.

మా గూడెంలో నాకు ఇరవై ఏళ్లు వచ్చే వరకూ కరెంటు లేదు. మా ఇంట్లో బల్బు వెలగడం చూళ్లేదు అంటుంది 24 ఏళ్ల భాగ్యశ్రీ లక్ష్మి. గడ్చిబోలి అడవుల్లో అత్యధిక సంఖ్యలో ఉండే మడియా తెగకు చెందిన ఈ చదువుకున్న అమ్మాయి తన సొంతగూడెం 'కొటి' పంచాయితీ కింద ఉన్న 9 గ్రామలకు సర్పంచ్. ఈ ప్రాంత గిరిజనుల జీవితాలకు ఒక ఆశాదీపం.

**సర్పంచ్ లేని ఊరు....** భాగ్యశ్రీ లక్ష్మి పుట్టి పెరిగిన 'కొటి' గూడేనికి 2003 నుంచి సర్పంచ్ లేదు. ఎందుకంటే నక్సల్ ప్రభావం వల్ల ఏ సమస్యో అని ఎవరూ నిలబడలేదు. దాంతో ఆ ప్రాంతమంతా అనేక సమస్యలు పేరుకుపోయాయి. బాల్య వివాహాలు, చదువు మానేయడం, నక్సల్ అనే అనుమానంతో అమాయక గిరిజన యువకులను ఏళ్ల తరబడి జైళ్లల్లో పడేయడం.. ఇదీ అక్కడ జరుగుతున్నది. డాక్టర్లు పొరపాటున కూడా రారు. అదేమంటే రోడ్లు లేవటారు. రోడ్లు వేయమని అధికారుల దగ్గరకు వెళితే వారు మరేవో సమస్యలు చెప్పారు. ఇవన్నీ చూసి చూసి విని విని నేనే సర్పంచ్‌గా మారి ఏదో ఒకటి చేద్దామని బయలుదేరాను అంటుంది భాగ్యశ్రీ లక్ష్మి.

**నేనొచ్చాను..** భాగ్యశ్రీ లక్ష్మి తల్లి అంగన్‌వాడి టీచర్. తండ్రి ప్రభుత్వ టీచర్, అందుకే భాగ్యశ్రీని చదివించారు. చంద్రాపూర్‌లో బిఎ, ఫిజికల్ ఎడ్యుకేషన్ చదివివాను. మంచి బాలీబాల్ ప్లేయర్‌ని నేను. టీచింగ్ రంగంలోకి వెళదామనుకున్నాను. కాని నా చదువు నాకు మాత్రమే ఉపయోగపడితే ఎలా?

నా వారికి ఏదైనా చేయాలని సర్పంచ్ అయ్యాను. ఏకగ్రీవంగా నన్ను ఎన్నుకున్నారు అంది భాగ్యశ్రీ. అయితే ఆమెకు పదవి రావడాన్ని ఊహించని కొంతమంది మగవారు భాగ్యశ్రీ పదవీ స్వీకారం రోజు ఆమెతో దురుసుగా వ్యవహరించారు. మైక్ తీసుకొని మాట్లాడబోతే మాట్లాడనివ్వలేదు. అసభ్యంగా ప్రవర్తించారు. నేను ఇంటికొచ్చి చాలా ఏడ్చాను. అయితే మా అమ్మ నువ్వు ఇక మీదట మామూలు భాగ్యశ్రీగా ఉండకు. ఒక నాయకురాలు ఎలా ఉంటుందో అలా ఉండు అని ధైర్యం చెప్పింది. ఆ క్షణమే నేను గట్టాగా నిలబడాలనుకున్నాను అంటుంది భాగ్యశ్రీ.

**బైక్ మీద తిరుగుతూ...** ప్రతి ఉదయం టీ తాగి బైక్ మీద తిరుగుతూ తన అజమాయిషీలో ఉన్న గ్రామాల సమస్యలు పరిష్కరిస్తోంది భాగ్యశ్రీ. ఆమె సర్పంచ్ అయ్యాక గూడేల్లోని తల్లిదండ్రులతో పోట్లాడి మొదటగా చేసిన పని బాల్య వివాహాలు మాన్పించడం.. బాలికలను హాస్టల్లకు పంపి చదివించడం..స్కూళ్లలో తిరిగి చేరేలా చేయడం, టాయిలెట్లు నిర్మించడం.. ని కింద తొమ్మిది గ్రామాల్లో ఆరింటికి కరెంటు తెప్పించనాఉ అని తెలిపిందామె. అధికారులు ఏది అడిగినా నక్సల్స్ సమస్యను సాకుగా చూపుతారు. ప్రజల సమస్యలను నిజంగా పరిష్కరిస్తే నక్సల్స్ అడ్డుపడరు అంది. ❑



## కలాకంద్

**కావలసినవి :** పాలు-రెండు లీటర్లు, నిమ్మరసం-రెండు టీస్పూన్లు, పంచదార-తగినంత, యాలకులపొడి-ఒక టీస్పూన్, సీతాఫలం గుజ్జు-అర కప్పు, నెయ్యి-పావు కప్పు, పిస్తా-అరకప్పు, బాదం-నాలుగైదు పలుకులు.

**తయారీ విధానం :** రెండు పాత్రల్లో లీటరు చొప్పున పాలు తీసుకుని మరిగించాలి. ఒక పాత్రలో పాలు సగానికి తగ్గే వరకు మరిగించుకుని పక్కన పెట్టుకోవాలి. ఒక పాత్రలో మరుగుతున్న పాలల్లో నిమ్మరసం వేయాలి. దాంతో పాలు విరిగిపోతాయి. ఇప్పుడు స్టవ్‌పై నుంచి దింపి కాటన్ క్లాత్ సహాయంతో వడబోసి పనీర్‌వేరు చేసుకోవాలి. ఈ పనీర్‌ను సగానికి మరిగించి పెట్టుకున్న పాలల్లో కలుపుకోవాలి. మళ్లీ స్టవ్‌పై పెట్టి మరిగించాలి. పంచదార వేసి మరో రెండు నిమిషాలు ఉడికించాలి. యాలకుల పొడి వేయాలి. సీతాఫలం గుజ్జు వేసి కలపాలి. ఒక ప్లేట్‌కు నెయ్యిరాసి మిశ్రమాన్ని సమంగా పోయాలి. పిస్తా, బాదం పలుకులతో గార్నిష్ చేసుకోవాలి. చల్లారిన తరువాత ముక్కలుగా కట్‌చేసి సర్వ్ చేసుకోవాలి. ❑

నేటి అలంకరణ

## అన్నపూర్ణాదేవిగా దుర్గమ్మ



"ఉర్వీ సర్వజయేశ్వరీ జయకరీ మాతాకృపాసాగరీ
నారీనీల సమానకుంతల ధరీ నిత్యాన్నదానేశ్వరీ
సాక్షాన్ మోక్షకరీ సదాశుభకరీ కాశీపురాధీశ్వరీ
బిక్షాందేహి కృపావలంబనకరీ మాతాన్నపూర్ణేశ్వరీ"

దసరా ఉత్సవాలలో 3వ రోజున అమ్మవారిని శ్రీ అన్నపూర్ణాదేవిగా అలంకరిస్తారు. సకల ప్రాణకోటికి జీవనాధారం అన్నం అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు. ఈ రూపంలో అమ్మ రసపాత్రను ధరించి దర్శనమిస్తుంది. ఆదిబిక్షువైన ఈశ్వరుడికి కూడా భిక్షపెట్టిన దేవత అన్నపూర్ణాదేవి. ఆ తల్లిని ధ్యానిస్తే మేథాశక్తి, వృద్ధి చెందుతుంది. మధుర భాషణం, సమయస్ఫూర్తి, వాక్‌సిద్ధి, శుద్ధి, భక్తి శ్రద్ధలు, ఐశ్వర్య సంపదలతో పాటు జ్ఞాన సంపదలు కలుగుతాయి. సకల సంపదలు అనుగ్రహించి మానవుణ్ణి సంపూర్ణుడిగా ఈ దేవి అనుగ్రహిస్తుంది.

**అలంకారం:** అమ్మవారిని గంధపు వర్ణంతో కూడిన పట్టుచీరతో అలంకరిస్తారు.

**మంత్రం:** "హ్రీం శ్రీం క్లీం ఓం నమో భగవత్యన్నపూర్ణేశి మమాభిలషిత మహిదేవ్యన్నం స్వాహా" అనే మంత్రాన్ని 108 సార్లు జపించాలి.

**నైవేద్యం:** అమ్మవారికి దద్ధోజనం, కట్టెపొంగలి నివేదించి తెల్లని పుష్పాలతో అన్నపూర్ణ అష్టోత్తరం, స్తోత్రాలు పారాయణ చేస్తు అమ్మవారిని పూజించాలి.

-భట్టిప్రోలు నటరాజకుమార్, ప్రభాతవార్త, విజయవాడ

## నానబియ్యం బతుకమ్మ



బతుకమ్మ సంబురాల్లో నాలుగవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి, గౌరమ్మను వాటిపై పెడతారు.

**ఈ రోజు నైవేద్యం :** నానబియ్యంలో బెల్లం, పాలు కలుపుతారు

## పూజ గది సిద్ధమా?

పండుగ వేళల్లో పూజగది, సామగ్రి ముందే శుభ్రం చేసుకొని ఉంటే మరుసటి రోజు ప్రశాంతంగా పూజ చేసుకోవచ్చు. అందుక సాయపడే చిట్కాలివీ.



- ఫొటో, వెండి, రాగి, ఇత్తడి వస్తువులు, ప్రతిమలూ పూజా మందిరంలో సాధారణంగా కనిపిస్తుంటాయి. ఇత్తడి వస్తువులను నిమ్మచెక్కతో రుద్ది చూడండి మరీ మొండివైతే నిమ్మరసంలో బేకింగ్ సోడా క లిపి వాటికి పట్టించి పదినిమిషాలాగి కడిగి, పొడి వస్త్రంతో తుడిస్తే మెరుస్తాయి.
- నిమ్మచెక్క మీద ఉప్పు చల్లి రాగి వస్తువులను రుద్ది, కడిగితే తెలిగ్గా శుభ్రమవుతాయి. ఉప్పు, వెనిగర్ సమాన మోతాదుల్లో తీసుకొని బ్రష్‌తో రుద్దినా సరే. మొండి మరకలైతే ఒక పాత్రలో వస్తువులు మునిగేలా నీరు పోసి దానిలో మూడేసి టేబుల్ స్పూన్ల చొప్పున వెనిగర్, ఉప్పు వేసి మరిగిస్తే చాలు.
- వెండి వాటికి సాధారణ తెల్లటి టూత్‌పేస్ట్ పట్టించి కొద్దిసేపు వదిలేసి, ఆపై కడిగేయొచ్చు. గాజు పాత్రలో నీళ్లు, అల్యూమిని యం ఫాయిల్, బేకింగ్‌సోడా వేసి మరుగుతున్న నీటిలో ఈ వస్తువుల్ని వేసినా కొత్త వాటిలా మారతాయి.
- పూజా మందిరా లన్నింటికీ దాదాపుగా చెక్కతో చేసిన తలుపులే ఉంటాయి. వాటికున్న చిన్న రంధ్రాల్లో దుమ్ము చేరిందా? ఆలివ్ నూనెకు నిమ్మరసం కలిపి స్ప్రే బాటిల్‌లో పోయండి. దాన్ని స్ప్రే చేసి వస్త్రంతో తుడిస్తే శుభ్రపడటమే కాదు.. మెరుస్తుంది కూడా.
- ఫొటోఫ్రేమ్‌లకు మసి,జిడ్డు రెండు సమస్యలుంటాయి. వీటిని గ్లాస్ స్ప్రేని చల్లి వస్త్రంతోనో,వెట్‌వైప్‌తోనో తుడిస్తే సరిపోతుంది. మందిరం చెక్కదైతే కప్పు నీటిలోపావు కప్పు వెనిగర్, టేబుల్ స్పూను చొప్పున ఉప్పు, బేకింగ్ సోడా కలిపి తుడిస్తే మసి, నూనె మరకలుపోతాయి. మార్బుల్ వాటికి వేడినీటిలో డిటర్జెంట్ కలిపి తుడిస్తే సరి. ❑

## ఎక్కువగా నిలుచోవడం మంచిది కాదు..

**అదే పని గా కూర్చోవడం శరీరానికి మంచిది కాదని మనం చాలాసార్లు వింటూఉంటాం.**

ఎక్కువ సమయం నిలుచోవడం మంచిది కాదని కూడా అంటున్నారు నిపుణులు. ప్రపంచంలోని సగం మందికి పైగా తమ పనిదినాలలో ఎక్కువ సేపు నిలుచునే పనిచేస్తున్నారని ఒక అంచనా. ఒకప్పుడు మహిళలు ఏదైనా వండాలంటే కింద కూర్చుని పొయ్యి మీద చేసేవారు. ఇప్పుడు కూరగాయలు తరగడం, చపాతీలు చేయడం, కూరలు వండటం అన్నీ నిలుచునే చేస్తున్నారు. దీనికి గ్యాస్ పొయ్యి, సిలిండర్ కంటే తక్కువ ఎత్తులో ఉంచకూడదనే రక్షణ చర్యలు, మాడ్యులర్ కిచెన్‌ల ఏర్పాటు వంటివెన్నో తోడవుతు న్నాయి. వంటింట్లోనే మహిళలు కనీసం గంటర్నర సమయం కేటాయిస్తారు. ఉద్యోగినులు బస్సులు, రైళ్లలో నిలుచునే ప్రయాణించాలి.



దినచర్యలో భాగంగా కనీసం అయిదారు గంటలు గంటలైనా నిలుచోవాల్సిన పరిస్థితి. ఇలా ఎక్కువ సేపు నిలుచుని పనిచేయడం వల్ల మహిళల్లో డిహైడ్రేషన్, వెరికోజ్‌వెయిన్స్, కాళ్లవాపులు, నడుమునొప్పి.. లాంటివి ఎదురవుతాయి. వెన్ను, పాదాలు, మడమల నొప్పులు బాధిస్తాయి. అరగంటకన్నా ఎక్కువ సేపు నిలబడితే శరీర భారమంతా కాళ్లపై పడుతుంది. ముఖ్యంగా లావుగా ఉన్నవారికి కాళ్లవాపులు త్వరగా వస్తాయి. నిలబడి పనిచేయాల్సి వచ్చినపుడు ప్రతి అరగంటకోసారి భంగిమ మార్చుకోవడం మంచిది. నిటారుగా నిల్చోవాలి. నిలబడి పనిచేసేటప్పుడు రెండు కాళ్లను భుజాలకు సమాంతరంగా ఉంచాలి. మోకాళ్ల నొప్పులు రావు. రోజులో ఎక్కువ సేపు కదలకుండా కూర్చోవడమూ మంచిదికాదు. అదేపనిగా కూర్చుంటే పలు శారీరక, మానసిక అనారోగ్యాలు ఎదువుతాయంటున్నారు వైద్యులు. ఉద్యోగినులు కనీసం ఏడు గంటలు కూర్చున్న చోట కదలకుండా పనిచేస్తారు. గృహిణులు టివిలకు అతుక్కుపోతారు. దీనివల్ల బరువు పెరగడం ఒకటే సమస్య అనుకుం టారు కానీ దాంతో అనేక అనారోగ్య సమస్యలు ఉన్నాయి. గుండె సంబంధ వ్యాధులు, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదమూ లేకపోలేదు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ నిల్వలు పెరిగి రక్తపోటు అధికం కావచ్చు. ఎక్కువ గంటలు అదేపనిగా కూర్చుంటే భారమంతా వెన్నుపై పడుతుంది. మధు మేహం బారిన పడవచ్చు. మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఆఫీసులో ఎక్కువ గంటలు పనిచేసేవారు వెన్ను నిటారుగా ఉంచి కూర్చోవాలి. పాదాలు నేలకు తగిలేలా చూసుకోవాలి. ప్రతి గంట కోసారైనా లేచి కాసుపు నడవడం తప్పనిసరి. సోఫాల్లో కూర్చుని గంటలు గంటలు ఫోన్లు, టివిలు చూసే అలవాటు మాను కోవాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. రోజూ కనీసం ఒక గంటైనా వ్యాయామం చేయాలి. ❑

## ఈ సమస్యలకు జామ

**అన్ని కాలాల్లోనూ చవకగా దొరికే పోషకాల పండు జామ. నెలసరి సమస్యలకు, గర్భిణులకు జామ చేసే మేలెంతో.. మరిన్ని ప్రయోజనాలు తెలుసుకుందామా !**

- ఈ పండు, ఆకుల్లో... విటమిన్ సి, లైకోపీన్, యాంటీ ఆక్సిడెంట్లు విరివిగా లభిస్తాయి. ఇవి క్యాన్సర్ కణాల వృద్ధిని అడ్డుకుంటాయి. వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండేవారు రోజూ ఓ పండు తింటే ఎంతో మేలు.
- జామకు ఇన్సులిన్ రెసిస్టెన్స్ గుణం ఉంది. రక్తంలో చక్కెర స్థాయుల్నీ సమన్వయం చేసే శక్తి ఎక్కువ. అందుకే వీలైతే వీటి ఆకుల్నీ తినండి.
- నెలసరి సమయంలో చాలా మంది మహిళలు డిస్మెనోరి యాతో బాధ పడుతుంటారు. వీరు జామ ఆకులు, పండ్లను తరచూ తింటుంటే.. సమస్య దూరమవుతుంది. వీటిలోని మెగ్నీ షియం ఇతర పోషకాలను శరీరం సరిగా స్వీకరించేలా సాయ పడు తుంది. పీచు జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తుంది. సోడియం, పోటాషియం నిల్వలు.. రక్తపోటుని అదుపులో ఉంచుతాయి.
- జామ ఉండే విటమిన్ 'ఎ' కంటి చూపుని మెరుగుపరుస్తుంది. క్యాటరాక్ట్ సమస్య రాకుండా అదుపు చేస్తుంది. ఇందులో గర్భిణులకు మేలుచేసే ఫోలిక్ యాసిడ్ కూడా ఎక్కువే. ❑

## చెలి చిట్కా

ఫ్రిజ్‌లో పెట్టిన పనీర్ గట్టి పడితే.. వేడినీటిలో ఐదు నిమిషాలు ఉంచి తీస్తే సరి. .



## చర్మానికి రక్షణ కవచం..




**చర్మంపై మచ్చలు ఉంటే .. టీ ట్రీ ఆయిల్ ట్రై చేస్తే సరి అంటున్నారు నిపుణులు. ఎందుకో తెలుసుకుందాం..**

**టీ ట్రీ ఆయిల్** అనే పదాన్ని మనం టీవి యాడ్స్‌లో ఎక్కువగా వింటూ ఉంటాం. ఈ పేరు కాస్త భిన్నగా ఉంటుంది. నిజానికి దీనికీ.. టీ (తేయాకు)కీ సంబంధం లేదు. ఈ ఆయిల్‌ని మెలాల్యుకా అని కూడా అంటారు. ఎందుకంటే.. ఈ తైలాన్ని ఆస్ట్రేలి యాలోని మెలాల్యుకా అల్టెర్నోఫోలియా మొక్క నుంచి తీస్తారు. ఈ తైలాన్ని షాంపూలు, స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, షేవింగ్ లోషన్లు, వెట్ వైప్స్, సోప్స్, క్రీమ్స్, యాంటీఫంగల్ లోషన్లలో వాడతారు. అందుకే ఈ ఆయిల్‌కి ప్రపంచవ్యాప్తంగా విపరీతమైన డిమాండ్ ఉంది. టీ ట్రీ ఆయిల్ చలవ చేస్తుంది. ఇంట్లో వేడిని తగ్గిస్తుంది. గాయాల్ని మాన్పుతుంది. యాంటీ సెప్టిక్‌లా పనిచేస్తుంది. చర్మంపై మచ్చలు పోగొడుతుంది. ఔచంద్రుకు చెక్ పెడుతుంది. గోళ్లకు వచ్చే రకరకాల అనారోగ్యాలు పోగొడుతుంది. ఈ టీ ట్రీ ఆయిల్ అనేది అన్ని రకాల చర్మాలకూ పనిచేస్తుందని నిపుణులు తెలిపారు. కాకపోతే.. వాడే ముందు ఓ సారి కొద్దిగా చర్మంపై రాసుకొని టెస్ట్ చేసుకుంటే మంచిదే అంటు న్నారు. టీ ట్రీ ఆయిల్ మంచిది కదా అని మరీ ఎక్కువగా స్కిన్‌పై రాసుకుంటే.. లేనిపోని దురదలు తెస్తుంది. అందుకే దీన్ని వాడేటప్పుడు.. డాక్టర్ల సూచనల్ని పాటంచాలి. దీనికి ఉన్న అమోఘమైన గుణాల కారణంగా.. డాకటర్ల సలహాలు తీసుకొని మరీదీన్ని వాడేవాళ్లప్రపంచమంతా ఉన్నారు. ❑

## వ్యర్థాలతో అందానికి అనర్థం..

**కొంత మహిళలకు మొటిమలు మొదలయ్యాయి. చర్మమంతా పొడారింది. ఆకలి తగ్గింది. ఇవన్నీ జీవక్రియల వేగం తగ్గిందని చెప్పే సంకేతాలు అంటున్నారు నిపుణులు. ఈ సమస్య హార్మోన్ల అసమతుల్యతకూ కారణమవుతుందని, అనర్థాలుగా మారే శరీరంలోని ఈ వ్యర్థాలను ఎప్పటికప్పుడు బయటకు పంపితేనే అందం, ఆరోగ్యమని చెబుతున్నారు.**



తరచూ అతిగా తినడం, వేపుళ్లకు ప్రాముఖ్యత నివ్వడంతోపాటు నీటిని తక్కువగా తీసుకోవడంవల్ల శరీరంలో వ్యర్థాలు పేరుకుపోతాయి. ఎక్కువసార్లు కాఫీ, టీ తాగడం, పగటిపూట నిద్రపోవడం, అతి చల్లని, ఉడికించని ఆహారాన్ని తీసుకోవడం వంటివి ఈ సమస్యను దరిచేస్తాయి. ఆహారాన్ని బాగా నమిలి తినకపోతే జీర్ణవ్యవస్థ సామర్థ్యం తగ్గుతుంది. దీంతో వ్యర్థాలు బయట కు వెళ్లకుండా శరీరంలో పేరుకు పోతాయి. ఇవి చర్మాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అధికబరువుకు కారణమవుతాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ముందుగా ప్రాసెస్ట్ ఫుడ్, నూనెపదార్థాలకు దూరంగా ఉండాలి. రోజుకి ఏడెనిమిది గ్లాసుల గోరువెచ్చని నీటిని తాగడం అలవరుచుకోవాలి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగుపరచడమే కాకుండా, చర్మాన్ని తేమగా మారుస్తుంది.

**వంటలో...** మసాలా దినుసులను నువ్వులనూనెలో దోరగా వేయించిన తర్వాతే వంటల్లో వినియోగించాలి. కూరగాయలు, పప్పుదినుసులు లేదా ఆకుకూరలు బాగా ఉడికిన తర్వాతే మిగతా వంట దినుసులు వేయడం మంచిది. పసుపు, ధనియాలపొడి, అల్లం వంటివి వంటల్లో విరివిగా వాడటంవల్ల జీవక్రియల వేగం పెరుగుతుంది. ఉదయం, సాయంత్రం తాజా పండ్లకు ప్రాధాన్యతనివ్వాలి. అలాగే అతిచల్లని నీరు జీర్ణాశయంలో ఆమ్లాల ఉత్పత్తిని బలహీనం చేసి జీర్ణశక్తిని తగ్గిస్తుంది. అలాకాకుండా గోరువెచ్చని నీటికి, అప్పటికప్పుడు వండిన వేడి పదార్థాలకు ప్రాధాన్యతనిస్తే శరీరంలో వ్యర్థాలు పేరుకోకుండా ఉంటాయి. ప్రతిరోజు అరగంటసేపు చేసే నడక, వ్యాయామంతో శరీరంలోని వ్యర్థాలు చెమట రూపంలో పోతాయి. కంటినిండా నిద్ర జీవక్రియలను సక్రమంగా జరిగేలా చేస్తుంది. ఆహారవిధానాలతోపాటు జీవనశైలిలో ఈ తరహా మార్పులు చేసుకుంటే నిండైన ఆరోగ్యం సొంతమవుతుంది. ❑

## ఓట్స్ రోజూ తింటే..

**బరువు తగ్గాలనుకునేవారికి సూచించే వాటిలో ఓట్స్ ఒకటి. వీటిని రోజూతినడం వల్ల బరువు అదుపులో ఉండటమే కాదు. ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయని తెలుసా?**

- వీటిలో ఫైబర్, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ.ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలని పించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గించడమే కాదు. రక్తంలో చక్కెర స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రక్త పోటునూ దరిచేరనివ్వదు.
- పిల్లలు పుట్టాక సహజంగానే మన ఎముకల్లో క్యాల్షియం తగ్గపోతుంది. దీనిలోని మినరల్స్ ఎముకల ఆరోగ్యానికి సాయపడతాయి. మెనోపాజ్ తర్వాత చాలామంది మహిళ్లో ఎదురయ్యే ఆస్టియోపోరోసిస్‌నూ అడ్డుకుంటుంది.
- అందరూ తిన్నాక తినడం, ఆలస్యంగా పడుకోవడ మనకలవాటే! దీనికితోడు మరుసటిరోజు చేయాల్సిన పనులతో బుర్రంతా నింపేసుకుంటాం. దీంతో గాఢనిద్ర త్వరగా దరిచేరదు. ఉదయానికి నీరసం. అందుకే ఉదయాన్నే ఓట్స్ తీసుకోండి. సత్తువనిస్తుంది. సాయంకాలం స్నాక్స్‌గా తీసుకుంటే. దీనిలోని అమైనోయాసిడ్‌లు, ఇతర న్యూట్రియంట్లు మెలటోనిన్‌ను విడుదలయ్యేఆలా చేస్తాయి. ఇది గాఢనిద్రను అందిస్తుంది. దీనిఓని మినరల్స్ విటమిన్ బి6 ఒత్తిడిని దూరంచేసి, సెరటోనిన్‌ను ప్రేరేపిస్తాయి. దీంతో మనసుకి తేలిక పడ్డ భావన కలుగుతుంది.
- నెలసరి సమయంలో ఉండే కడుపుబ్బరం మలబద్ధకం లాంటి సమస్యలనూ తగ్గిస్తుంది. మెనోపాజ్‌లో నీరసం, భావోద్వేగాల్లో మార్పులు మొదలైన ఎన్నో సమస్యలకూ చెక్ పెడుతుందట. దీన్ని బిస్కెట్, మీల్, వేఫర్.. ఇలా ఏ రూపంలోనైనా తీసుకోవచ్చు. తోడుగా పండ్లు, మల్టీగ్రెయిన్స్, తేనె, పాలు వంటివి జోడించు కుంటే ఆదనపు ప్రయోజనాల్నీ పొందొచ్చు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.